Vol. VIII
No 4

21st July, 1977
(Thursday)
30 Ashadh, 1899 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 355 |
| Short Notice Questions and Answers. | .. 375 |
| Written Answers to Questions (Starred). | .. 376 |
| Written Answers to Questions (Unstarred) | .. 381 |
| Matters under Rule 329 : | |
| (1) Death of a boy due to careless treatment of doctors in Osmania Gerneral Hospital on 12-7-77 | ... 391 |
| (2) Alleged use of violence against Naxalite prisoners in Central Prison, Rajahmundry | ... 393 |
| Calling attention to Matters of Urgent Public Importance : | |
| (1) Appointment of staff in the Maternity Hospital at Amadalavalasa | .. 397 |
| (2) Strike by workers at Srisailam Hydel Project | .. 397 |
| (3) Irregularities in the management of Meera Co-operative Housing Society Limited, Basheerbagh, Hyderabad | .. 399 |
| Papers laid on the Table: | |
| Notifications amending the rules under A.P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959 | .. 400 |
| Presentation of the Reports of the Committee on Public Accounts | .. 401 |
| Ruling by the Chair : | |
| re : Privilege Motion given notice of by Sri N. Venkataratnam and others (not allowed) | .. 402 |
| Annual Financial Statement (Budget) for 1977-78 : Demands for Grants : | |
| Tribal Welfare, Social Welfare, Women and Child Welfare | .. 405 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
[illegible]

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Twentysixth Day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 21st July 1977.

The House met at Half-Past Eight of the Clock

[Mr Speaker in the Chair]

### (ORAL ANSWERS TO QUESTIONS)

#### Opportunity for non-Recognised Unions to Participate in the Discussions on Labour Problems

346—

*9766 Q -Sarvasri D Sankariah (Kondapi)) and M NagiReddy:- Will the Minister for Labour be pleased to state

(a) whether the Labour Department are going to introduce a new practice, providing opportunity for non-recognised unions also to participate in the deliberations for the settlement of labour problems, along with the recognised majority unions ,

(b) if so, the details of the same and

(c) when it will come into force ?

The Minister for Labour (Sri T Anjaiah) —The matter is under consideration of the State Evaluation and Implementation Committee and the Central Government

#### Settlement of Labour Issues

347—

*9995 Q.–Sri B Rama Sarma (Deverakonda) — Will the Minister for Labour be pleased to state

(a) whether it is a fact that the Government have taken a policy decision to settle labour issues by discussing with the labour unions elected through secret ballot, and the managements of the Concerned Industries,

---

*An asterisk before the name indicates confirmation by the member.

(b) whether it is also a fact that a representative of the Labour Department issued a Press Statement that a proposal to hold discussions with minority unions also is under consideration, which is contrary to the policy of the Government ; and

(c) whether it is fair on the part of the representative of the Labour Department to issue a press Statement when the policy decisions have to be taken at Cabinet level ?

Sri T Anjaiah —

(a) In order to settle inter-union and intra-union rivalries, the Government Laws taken a policy decision to amend the Trade Unions Act, 1926 providing for secret ballot elections, following the uanimous agreement of Central Organisations of trade Unions in our State The Central Government have not yet given their concurrence for the amendment of Trade Union Act However, the Government have been following this method as it is upheld by the A.P High Court as most democratic method

(b) Problems are being created whenever there is narrow majority between recognised and un-recognised Unions Recently I visited Kerala State and in that State all Unions are called for discussions whenever disputes of general nature are raised. This has also been discussed in the State Evaluation and Implementation Committee Meeting held on 31-5-1977 A final decision has not been taken. However the Central Government's comprehensive Legislation on industrial relations is awaited.

(c) Does not arise.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (గురజాల) :—అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం యొక్క ఆలోచనలో కాని, మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచనలో కాని మైనారిటీ యూనియన్సును కూడా డిస్కషన్సులో పార్టిసిపేట్ చేయడానికి ఏమి చేయాలను కొంటున్నారు ?

శ్రీ టి. అంజయ్య :—ఒక ఆలోచన ఉంది. ఎక్కడైతే 40 మైనారిటీ యూనియన్సు ఉంటే వారిని కూడా పార్టిసిపేషన్ చేయాలని ఉంది. But majority Union is the only authority for signing the agreement.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరస-పేట) :—ఫాక్టరీలలో ఉన్నటువంటి విభిన్న యూనియన్సు వాళ్లందరినీ మేజారిటీ, మైనారిటీ—గుర్తించబడింది, గుర్తించలేనిది అనే విచక్షణ లేకుండా— అందరిని కలుపుకొని పోయే విధంగా ఉన్నప్పుడు మాత్రం ఆయా పరిశ్రమలలో ప్రశాంతత ఏర్పడడానికి, చేసుకున్న అగ్రిమెంట్సు అమలు కావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి మంత్రిగారు మైనారిటీ యూనియన్సును గుర్తించబడిన యూనియన్సును కలుపుకొని చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి. అంజయ్య — మెజారిటీ యూనియన్సునే డిక్లేర్ చేస్తున్నాము డిపార్టుమెంటులలో మెజారిటీ యూనియన్సు వారు స్ట్రయికు చేస్తే ఇమ్మీడియట్‌గా అది బంద్ అవుతుంది. అందుచేతనే ఏదైనా ఒక కాంప్రహెన్సివ్ లెజిస్లేషను తీసుకొనివచ్చి రెండు యూనియన్సునూ కలుపుకొని పోవాలని ఉంది మెజారిటీ యూనియన్‌కు అగ్రిమెంటు చేసే అధికారం ఉంది పార్టిసిపేషనులో కూడా మైనారిటీ యూనియన్‌కు అవకాశం ఇవ్వాలనే ఆలోచన ఉంది

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— ఈ ట్రేడ్ యూనియన్స్ లేబరుయొక్క గ్రీవెన్సెస్‌ను డిస్కస్ చేసి కలెక్టివ్ బార్గెయినింగుకు రావడానికి కదా అటువంటి సందర్భంలో మన లేబరు డిపార్టుమెంటు ఆ యూనియన్సును రిజిస్ట్రేషను చేయడంలో అలస్యం చేసి నానా రకాలైన ఇబ్బందులను పెడుతున్నది. కాబట్టి ఇది సవరిస్తారా? ఈనాడు లేబరు ఆరిస్టోక్రసీ క్రింద బయలుదేరుతున్నది. మేనేజిమెంట్సు ట్రేడ్ యూనియన్సును ఆర్గనైజు చేసి చందాలు వాళ్లే వసూలు చేసి అసలు ట్రేడ్ యూనియన్ యాక్టివిటీని నాశనం చేయడానికి పూనుకొంటున్నది. ఇందులో ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ టి అంజయ్య .- ప్రస్తుతం ఎక్కడైతే సీక్రెట్ బ్యాలెట్ ఉందో అక్కడ యూనియన్సును రిజిస్ట్రేషను చేయకూడదని నిర్ణయించారు యూనియన్ మెంబర్సుకు రైట్సు వచ్చేప్పుడు మళ్లీ యూనియన్‌ను రిజిస్ట్రేషన్ చేసే విధానం మంచిది కాదని ఆ నిర్ణయనికి వచ్చారు కొన్ని యూనియన్సుకు మేనేజిమెంటువారి ఎంకరేజిమెంటు కూడా ఉంది. అది వాస్తవం. ఏదైనా యూనియన్‌కు పొలిటికలు బలం ఉంటే వారికి రైట్సు వస్తాయి. కేవలం రైట్సు అనేవి లీడర్‌షిప్ మీద ఆధారపడి ఉంటుంది. డిప్యూటీ కమీషనర్సు ఉన్నచోట రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పాను. There is no need to come to Central office

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) .— యూనియన్సును రికగ్నైజు చేయడానికి సీక్రెట్ బ్యాలెట్‌ను ప్రిన్సిపుల్‌గా ఆమోదించిన తరువాత ఫ్యాక్టరీలలో ఉన్నటువంటి 2, 3 యూనియన్సును ఒప్పుకోకుండా సీక్రెట్ బ్యాలెటు ఇంట్రడ్యూస్ చేయాలని అంటున్నారు. వారు ఒప్పుకున్నా ఒప్పుకోక పోయినా ఆఫీసు బేరర్‌ను సెలక్టు చేయడంలో, రికగ్నిషను ఇవ్వడానికి సీక్రెట్ బ్యాలెట్‌ను పెట్టే యాక్టును ఆమోదిస్తున్నారా లేదా?

శ్రీ టి అంజయ్య :— ఐ ఎగ్రీ విత్ ది ప్రపోజల్. ఎక్కడెక్కడ డిస్ప్యూట్సు ఉంటాయో అక్కడ సీక్రెట్ బ్యాలెట్ పెట్టమని ఆ లీడర్సు కోరారు. వారికి ఫ్రీడం ఉండదని—లేకపోతే లేబరు డిపార్టుమెంటువారు బలవంతంగా ఎలక్షన్సు పెట్టిస్తారని. ఉయి షుడ్ నాట్ ఇంటర్‌ఫియర్ అని ఉంది. సెంట్రల్ యాక్టు ఒకటి వస్తున్నది. ఆ బిలు చూసిన తరువాత మనం నిర్ణయం తీసుకోవచ్చు. స్టిల్ వుయ్ హ్యావ్ టు వెయిట్

శ్రీ ఎమ్ నాగిరెడ్డి :— ఒక యూనియన్‌లో ఆఫీసు బేరర్సును ఎనుకునే సందర్భంలో కాని రెండు యూనియన్సు మధ్య ఏది మెజారిటీ యూనియన్ అని తెలుసుకొని రికగ్నిషను ఇచ్చేందుకు కాని సీక్రెట్ బ్యాలెట్ పెట్టాలని అంటున్నారు.

సీక్రెట్ బ్యాలెట్ రికగ్నిషనుకు పెట్టడంవల్ల కొన్ని చోట్ల ఇబ్బందులు వస్తున్నాయి. అందుకని మన స్టేటులో ఒక అంగీకారానికి వచ్చారు — స్టేట్ యూనియన్నవారు. సెంట్రలు గవర్నమెంటు యాక్టు ఎప్పుడో వస్తుందని చూసే బదులు మన స్టేట్ వరకు జరపడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ టి. అంజయ్య — అభ్యంతరం ఏమీ లేదు. దె ఆర్ డూయింగ్ ది సేమ్

Mr. Speaker ,—The Panchayati Raj Minister is not well So Q. No. 348 is postponed to Monday.

## Scheme for an all-out Assault on Illiteracy in the Urban Areas

349—

*8892 Q.— Sri M. Nagi Reddy — Will the Minister for Education and Cultural Affairs be pleased to state.

(a) whether there are any proposals with the Government for an all-out assault on illiteracy in selected urban areas of our State with the help of University under-graduates

(b) if so, the details of the said scheme , and

(c) the Urban areas in which the scheme would be introduced?

The Minister for Education (Sri M.V Krishna Rao)

(a) No, Sir

(b) & (c) Do not arise.

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) — అధ్యక్షా, ఈ ప్రశ్న ఏ భాగంలో ఆల్ అవుట్ ఎల్ట్ అని ఇంగ్లీషులో ఉంది. అంటే గాయపరచడం అన్నారు. నిర్మూలించుటకు అనే పదానికి దాడి చేయడం అని అర్థం వస్తుంది ఇక్కడ దాడి చేయుటకు అని తెలుగులో అన్నారు ఆల్ అవుట్ ఎసాల్టు అని ఇంగ్లీషులో అన్నారు ఇప్పుడు మేము దేనిమీద సప్లమెంటరీను వేయాలి?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) — నిరక్షరాశ్యతా నిర్మూలనపై ఎలాంటి దాడి జరపడం లేదన్నమాట అక్షరాశ్యతపైన దాడి చేస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు : — ఎసీ ప్రపోజలు అంటే నో సర్ అన్నాను.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— ఇల్లిటరసి రిమూవల్ అనేది మన ప్లానులో లేదని అంటారా? మన ఇంటా వంటా పట్టదంటారా?

శ్రీఎమ్. వి కృష్ణారావు :— ఒకసారి ప్రశ్న చూడండి. అర్బన్ ఏరియాస్‌లో ఎటువంటి ప్రతిపాదన ఉంది అంటే లేదు అన్నాను. అండర్ గ్రాడ్యుయేట్సు వారంతట వారు చేస్తున్నారు కాని ఏదైనా స్కీము ఉందా అంటే లేదు అన్నాను.

శ్రీ సి. వి కె. రావు (కాకినాడ) .— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు. మన [illegible] ఎంపిక చేయబడిన పట్టణ ప్రాంతాలలో, యూనివర్శిటి అండర్ గ్రాడ్యు

యేట్ల సహాయంతో నిరక్షరాస్యతపై సర్వ సాధన శక్తులతో దాడి చేయుటకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలున్నవా అంటే మంత్రిగారు లేదు అన్నారు. అంటే అది ఏదో ఒక్క యూనివర్శిటీ అండర్ గ్రాడ్యుయేట్సు ద్వారానే చేయాలని అన్నట్లుగా నిరక్షరాశ్యతా నిర్మూలనకు ఎటువంటి స్కీమ్సు ఉన్నాయో చెప్పాలి కదా ?

(జవాబు లేదు)

Sri E Ayyapu Reddy — Sir Obviously this question was put when Sanjay Gandhi's 4 point Fourmula was in vogue i.e, Each one Teach one' ఈచ్ వన్ టీచ్ అని అది ఒక ఫారమ్యూలా క్రింద తెచ్చి పెట్టారు. అండర్ గ్రాడ్యుయేట్సు హెల్పు లేనిది నిరక్షరాస్యత పైన అటాక్ చేయడానికి లేదనా? ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఆ తాట్ గురించి, దానిని గురించి ఆలోచన చేయలేదు అంటారా ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :— నిరక్షరాశ్యత నిర్మూలనకు అనేక స్కీములు ఉన్నాయి, అనేక కార్యక్రమాలు ఉన్నాయి. కాని యిక్కడ అడిగిన ప్రశ్నకు లేదు అన్నాము.

శ్రీ సి. వి కె రావు :— ఆ స్కీములు ఏమిటో చెప్పండి ?

8-40 a.m.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఫార్మర్సు ఫంక్షనల్ లిట్రసీ ప్రోజక్టు అని సెంట్రల్ గవర్నమెంటు స్కీము ఉంది. అది ఆంధ్ర మహిళా సభవారి ద్వారా జరుగుతున్నది నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషను నాలుగు జిల్లాలలో అమలు జరుపుతున్నాము. ఇదికాకుండా యూనివర్సిటీసులో—ఉస్మానియా యూనివర్సిటీవారు సిటీలో 20 స్లం ఏరియాలలో అడాప్టు చేశారు. అక్కడ 700 మంది అడల్ట్సును లిటరేట్సుగా మార్చారు. అట్లాగే వెంకటేశ్వరా యూనివర్శిటీ విద్యార్థులు ఈ స్కీమ్సును టేకప్ చేశారు. తిరుపతిలోను, ఆ చుట్టుప్రక్కల ఉన్నటువంటి గ్రామాలలో లిటరసీ ప్రోగ్రామ్సు టేకప్ చేశారు. ఆంధ్ర యూనివర్శిటీ వారు కూడా నాన్‌ఫార్మర్సు ఎడ్యుకేషనకు సహాయం చేశారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి .— ఈచ్ వన్ టీచ్ వన్ అనే స్లోగన్ చాలా వోగ్‌లో ఉండేది హైదరాబాదు సిటీలో చాలా మంది అండర్ గ్రాడ్యుయేట్సు యువ కాంగ్రెస్‌లో ఉన్నారు. వారెవరూ ఈ స్కీమును టేకప్ చేయలేదా ? ఇల్లిటరసీలో మనం ఆల్ ఇండియాలో ఏ స్థాయిలో ఉన్నాము ? క్రిందినుంచి ఉన్నామా పైనుంచి ఉన్నామా ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు — యిప్పుడు అనేక ఆర్గనైజేషన్సు ఉన్నాయి. అవి కాకుండా మెషినరీవారు అడల్టరీ ఎడ్యుకేషన్ సెంటర్సు పెట్టి నడుపుతున్నారు. అలాగే యూత్ కాంగ్రెసువారు కూడా పెట్టి నడిపించి వుండవచ్చు ఇంకా ఇతరంగా ఉన్నటు వంటి సోషల్ సర్వీసు-లైన్సు క్లబ్ వారు పెట్టి నడుపుతున్నారు. అనేక రకాలుగా నాన్ అఫీషియలు ఏజన్సీస్ పని చేస్తున్నాయి మన రాష్ట్రంలో నూటికి 25 మంది చదువుతున్నవారు వున్నారు. కనీసం నేషనల్ యావరేజికి తీసుకొవి వెళ్ళాలని అడల్టు ఎడ్యుకేషన సొసైటీ ఒకటి కొత్తగా రిజిష్ట్రేషన్ చేయడం జరిగింది వీటి న్నింటినీ కోఆర్డినేట్ చేయడానికి ఆల్ ఇండియా వాడికి అఫిలియేట్ చేస్తూ రిజల్ట్సు

షను కూడా ఉంది అది యిప్పుడు కొత్తగా పెట్టాము. దీని ద్వారా దీనిని నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నాము

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) — ఈ అడల్టు ఎడ్యుకేషను విషయంలో మన స్టేట్ లెవెల్‌లో ఒక కమిటీ వేసి వున్నారు. ఎడ్యుకేషన్ బిల్లు మీద జాయింటు సెలక్టు కమిటీ సందర్భంలో కూడా చర్చకు వచ్చింది ఈ నాన్ అఫీషియల్ ఆర్గనైజేషన్సును, యూత్, మహిళా ఆర్గనైజేషన్సు, ఇతర ఆర్గనైజేషన్సును అసోసియేట్ చేసి కాంపైన్ రన్ చేస్తే సక్సెస్‌ఫుల్ అవుతుంది. అందుచేత అలాగ చేయడానికి గవర్నమెంటు ప్రయత్నం చేస్తుందా? దాదాపు 350 స్కూల్సు మహిళా సంఘం తరపున మన రాష్ట్రంలో నడిపారు కొన్ని వేలమంది స్త్రీలకు విద్య యిచ్చారు అందుచేత అటువంటి వాటిని అసోసియేట్ చేసుకొని చేస్తారా?

శ్రీ ఎమ్. వి, కృష్ణారావు :— ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం వారు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు, వీటన్నింటినీ ఓపెన్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. వీటన్నింటినీ కోఆర్డినేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము ఆల్ ఇండియా బాడీ ఒకటి ఉంది దీనికి మూలకం ఆదిశేషయ్యగారు అధ్యక్షులు మద్రాసు వైస్ చాన్సలర్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారికి సపోర్టు చేస్తున్నది. దానికి ఎఫ్లియేటెడ్‌గా ఒక అసోసియేషన్ ఇక్కడ పెట్టడం జరిగింది ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంటుగా శ్రీ రాజగోపాల్ గారు ఉన్నారు. నేను ప్రెసిడెంటుగా ఉన్నాను ఒక సెమినార్ పెట్టడం జరిగింది వీటన్నింటిని కోఆర్డినేట్ చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము. మొదట ఈ అసోసియేషన్ బిగిన్ చేయడానికి 10 వేల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం చేయడం జరిగింది

Sri D Venkatesam (Kuppam) - Sir, What are the methods that are proposed by this Organisation to eradicate illiteracy and what sort of incentives are being given to these Organisations What are the incentives that are given to the people who are going to teach those people to eradicate illiteracy?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు :— అడల్టు ఎడ్యుకేషను సందర్భంలో వాలంటరి ఆర్గనైజేషన్సు చేయడానికి గ్రాంట్సు కొద్దికొద్దిగా ఇవ్వడం తప్ప ఎక్కువగా ఏమీ ఇవ్వడం లేదు, నాన్ ఫార్మల్ ఎడ్యుకేషనుకు మాత్రం టీచర్సుకు 50 రూపాయలు ఇస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఉస్మానియా యూనివర్శిటీవారు సిటీలో 20 స్లమ్ ఏరియాలలో టేకప్ చేసారని చెప్పారు ఇంకా ఇతరులు వేరేచోట్ల చేసారని కూడా చెప్పారు. ఇటువంటి సందర్భంలో వారికి డబ్బు అవసరం కదా. వీటికి సెంటరునుంచి ఎంత డబ్బు ఇచ్చారు, స్టేట్ నుంచి ఎంత ఇచ్చారు?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు :— నాన్ ఫార్మల్ స్కీము క్రింద సెంట్రలు గవర్నమెంటు 2 జిల్లాలలోను, స్టేట్ గవర్నమెంటు 2 జిల్లాలలోను నడుపుతున్నాము. వారు రెండు జిల్లాలకు 2 లక్షల రూపాయలు ఇచ్చారు, స్టేటు గవర్నమెంటు 2 జిల్లాలకు 2 లక్షలు ఇచ్చారు.

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) :— గ్రామ ప్రాంతాలలో యువజన సంఘాలు రాత్రి పాఠశాలలు నడుపుతున్నారని ప్రభుత్వానికి తెలుసా ? వారికి ఎటువంటి ఇన్‌సెంటివ్స్ ఇవ్వడం లేదు వారికి సదుపాయాలు కల్పించమని ప్రతి సమితికి ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :— ఇవన్నీ వాలంటరీ ఆర్గనైజేషన్సు. సోషల్ సర్వీసు క్రింద చేస్తున్నాము. అక్కడ ఏమైనా వాళ్లకు కావలసిన పుస్తకాలు, పలకలు ఇవ్వడం జరుగుతున్నది అక్కడ లైటింగు మొదలైన సౌకర్యాలు కావాలంటే కలెక్టరు చూస్తున్నారు తప్ప డబ్బు ...పేజా ఏమి ఇవ్వడం లేదు

శ్రీ డి. వెంకటేశం :— నేర్చుకునేవారికి డబ్బులు ఇవ్వడం అవసరం లేదనుకోండి. టీచరుకు 50 రూ.లు ఇస్తున్నాము అన్నారు వారు ఎప్పుడు చెబుతున్నారు ? వారికి మీరు ఏమి ప్రొవైడ్ చేసారు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— పనిపాటలు అయిన తరువాత సాయంకాలం పూట క్లాసులు జరుగుతున్నాయి అక్కడున్నటువంటి ఎలిమెంటరీ టీచర్సును కాని రిటైరు టీచర్సును కాని అప్పాయింటు చేయడము జరుగుతుంది. వారికి లాంతర్లు కాని ఎలక్ట్రిసిటీ కాని సప్లయి చేయడము జరుగుతున్నది. టీచర్లకు 3, 4 రోజులు ట్రెయినింగు ఇచ్చారు ఎలాగ చేప్పాలో. ఆంధ్ర మహిళా సభవారు కొన్ని పుస్తకాలు తయారు చేసారు. ఎస్ సి.ఇ ఆర్.టి వారిని కూడా పుస్తకాలు తయారు చేయించమని కోరడం జరిగింది ఇప్పుడు ఉన్నటువంటివాటిని బట్టి వారికి బోధన చేస్తున్నారు. అట్లాగే వెంకట్రామా అండ్ కో వరు కొన్ని పుస్తకాలు తయారు చేశారు.

## Implementations of U.G,C Scales of Pay for the Teaching Staff

350—

9579 Q.— Sri Nallapareddi Srinivasul Reddy :— Will the Minister for Education and Cultural Affairs be pleased to state :

(a) whether the State Government have taken a decision to implement the University Grants Commission scale of Pay for the teaching Staff working in Colleges and Universities without any conditions, and

(b) whether retrospective effect (since 1-1-1973) will be given to this decision ?

Sri M V Krishna Rao —

(a) The State Government have issued orders on 26-11-77 for the implementation of the Revised Pay Scales, 1976 to the College and University teachers with certain conditions.

b) The above orders were given effect from 1-4-76 in the case of college teachers and from 1-1-74 (notionally) with monetary benefit from 1-5-75 in the case of University teachers.

8-50 a.m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—యు జి సి స్కేల్సు ఇంప్లిమెంటు చేస్తే యు జి సి వాళ్ళు 80 శాతం ఇస్తారు, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం మాత్రమే భరించాలి. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కొద్దిగా మాత్రమే ఖర్చు జరుగుతుంది. అందువల్ల 1-1-73 నుంచి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో కండిషన్సు లేకుండా అమలు జరుపుతారా ? అమలు జరిపినందువల్ల రాష్ట్ర ప్రభుత్వ వాటా 20 శాతం ఎంత అవుతుంది? యు జి.సి వాటా 80 శాతం ఎంత అవుతుంది ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— నూటికి 80 వంతులు వాళ్ళు యిస్తున్నారు. 20 వంతులు మనం యిచ్చినప్పటికి ఇది 5 సంవత్సరాలు మాత్రమే 5 సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరించవలసి ఉంటుంది. ఏమైనా దీనికి కమిటీ వేయడం జరిగింది. కమిటీవారి రికమండేషన్సు ప్రకారం మేము అంగీకరించడం జరిగింది కాలేజి టీచర్సుకు పే రివైజ్డు స్కేల్సు ఇదివరకే రావడం జరిగింది ఇప్పుడు యు.జి సి స్కేల్సు కూడా ఇవ్వడం జరిగింది. అది కూడా మళ్ళీ రిప్రజెంటు చేశారు ముఖ్యమంత్రిగారితో వారితో డిస్కస్ చేసినప్పుడు మళ్ళీ ఈ విషయాన్ని కూడా ఎగ్జామిన్ చేయమని కమిటీకి రిఫర్ చేయడం జరిగింది. ఈ లోపల 70 మంది టీచర్సు గవర్నమెంటు లెక్చరర్స్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు అపీల్ చేశారు అందుచేత అపీలులో ఉంది, అందువల్ల సబ్‌జుడిస్ అవుతుంది. కనుక దీనిమీద ఎక్కువ డిస్కస్ చేయడానికి అవకాశం లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—20 శాతం కాబట్టి 1/5 వంతు మనం భరించాలి, 4/5 వ వంతు యు జి సి. భరిస్తూ ఉంది. చాలా తక్కువ వాటా అవుతుంది. మన వాటా వర్కవుట్ చేశారా ? వర్కవుట్ చేస్తే ఎంత ఉంది ?

శ్రీ జె. వెంగళరావు :— ఇప్పుడు విద్యా మంత్రిగారు చెప్పారు వాళ్ళు ఇచ్చేది 5 సంవత్సరాలు మాత్రమేనని, తరువాత మొత్తం అంతా కూడా మన నెత్తిన పడుతుంది, డబ్బు ఎంత అయింది లెక్క చేశారా అని అడుగుతున్నారు. వేస్తే చెప్పండి లేకపోతే లేదు.

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :— లేదండి

Sri A Sriramulu (Eluru) —What are the stipulated conditions for grant of U.G C scales because I understand thet every lecturer has been asked to qnalify by M Phil. for grant of U.G C. scales.

Sri M.V Krishna Rao . The College teachers coming under the revised scales of pay will be eligible to cross the assessment stage at Rs. 1200/- in the scale of Rs 700-40-1100-50-1200- assesment 50-1600. Those who do not aquire M. Phil , M Litt , etc will stop at Rs 1200 - after 12 years or from 1-6-76 whichever is earlier Further increments will be allowed only after acquiring the said qualifications The College teachers getting the revised pay scales are not entitled to any remuneration for examination work including invigilation work as the pay scales are inclusive of an element of

remuneration for examination work. Future recruitment of teachers will be through a proposed College Service Commission Age of retirement will be 55 years

శ్రీ వంకా సత్యనారాయణ :—మీ ప్రపోజల్సులో టీచర్సుకు సర్వీసు కమీషన్ ఒకటి ప్రపోజలు ఉంది అన్నారు అండర్ ది పర్వ్యూ ఆఫ్ సర్వీసు కమీషన్. మొత్తం లెక్చరర్సు అందరూ కూడా వస్తారు స్టాండర్డ్సు నిర్ణయించడానికి గాని, ఎక్విప్‌మెంటుకు గాని మరి దానిని అమలు జరపడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? లేక ఊరికే ఆశయంగా పెట్టుకొని కూర్చున్నారా? ఇది మంచి మెథడే. ఇండిపెండెంటుగా ఉండడం కోసం ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఏమిటి?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఇది సర్వీసు కమీషన్ వాళ్లను కన్సల్టు చేస్తున్నాము వారు ఏమంటున్నారంటే సర్వీసు కమీషన్ మేము ఉన్నాము కదా టీచర్సుకు కాలేజి సర్వీసు కమీషన్ వేరే ఎందుకు అంటున్నారు అయితే ఇది ప్రయివేటు కాలేజిలకు, డిగ్రీ కాలేజిలకు రెండింటికి కలిపి కాలేజి సర్వీసు కమీషన్ అంటున్నాము కాబట్టి దీని వర్కు లోడ్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి సపరేటుగా ఉంటే బాగుంటుంది అన్న దానిపై ఇంకా పరిశీలన చేస్తున్నాము

శ్రీ వి శ్రీకృష్ణ :—ఇదివరకు చెప్పినదాంట్లో ఈ కండిషన్సులో ఒక కండిషన్‌గా 5 ఏళ్ల లోపల ఎమ్. ఫిల్. సంపాదించుకొని క్వాలిఫైడ్ కావాలని చెప్పినట్లు ఉంది. మీరు చదివిన దాంట్లో అది లేదు ఆ కండిషన్ కూడా ఉందా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఉందండి. ఆ క్వాలిఫికేషన్ వచ్చిన తరువాతే వాళ్ళకు జీతాలు వస్తాయని చెప్పారు

శ్రీ వి కృష్ణ :—క్వాలిఫికేషన్ వచ్చిన తరువాత వస్తుందన్నారా లేక ఇప్పటి నుంచి ఇస్తూ క్వాలిఫికేషన్ 5 ఏళ్ళ లోగా తెచ్చుకోవాలన్నారా?

Sri M V. Krishna Rao :—The college teachers working on the revised pay scales will be eligible to cross the assessment stage at Rs. 1200 in the scale of Rs. 700–40–1100–50–1200, there, assessment will be made. అక్కడ ఎసెస్‌మెంట్ జరుగుతుంది. ఎసెస్‌మెంటు జరిగేవరకు ఈ స్కేలు వస్తుంది. ఎసెస్‌మెంటు జరిగిన తరువాత ఇంక్రిమెంటు వస్తుంది

శ్రీ వి. శ్రీకృష్ణ :—నేను అడిగిన ప్రశ్న ఎమ్. ఫిల్. మినిమమ్ క్వాలిఫికేషన్ కావాలి వాళ్ళకు. ఇప్పుడు లేదు. లేని వాళ్ళకు కూడా యు. జి. సి. స్కేలు అప్లయిచేసి 5 ఏళ్ళ లోపల వాళ్లు ఆ క్వాలిఫికేషన్ తెచ్చుకోవాలి అనే కండిషన్ పెట్టారా లేదా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—దీంట్లో ఉన్నదల్లా Further increments will be allowed only after he acquires the said qualifications.

శ్రీ ఎ. శ్రీరాములు :—లెక్చరర్సుకు ఏమి క్వాలిఫికేషన్సు ఉండాలనేది కూడా మళ్లీ రికార్డులో చూడవలసిన పరిస్థితి ఉంది. అంటె కొంచెము ఆలోచన చేయండి. అసలు లెక్చరర్సుకు యు. జి. సి. స్కేల్సు ఇవ్వాలంటే ఏమి క్వాలిఫికేషన్సు .. ...

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—మెరిట్ కోసమే కదండి ఇచ్చేది అందువల్ల ఆ మెరిట్ కోసం ఆ కండిషన్ పెట్టడం జరిగింది.

శ్రీ ఎమ్. ఓంకార్ — యు. జి సి. స్కేల్సు మేండేటరీయా లేక రికమండేటరీయా ? ఎమ్. ఫిల్ 5 సంవత్సరాలలో పూర్తి చేయాలి అన్నారు. మరి ఆ సదుపాయాలు మన యూనివర్సిటీలలో లేవు కదా ? అటువంటి సదుపాయాలు కల్పిస్తూ 5 సంవత్సరాలు గడువును ఏమన్నా పెంచుతారా ?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—సదుపాయాలు చేస్తున్నాము. అన్ని యూనివర్సిటీలలో ఎమ్. ఫిల్. చదువుకొనడానికి అవకాశాలు ఎక్కువ చేస్తున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్ ; —ఇంకొక ప్రశ్న అడిగాను

శ్రీ జె వెంగళరావు —రికమెండేటరీ గాని మేండేటరీ కాదు. సదరన్ స్టేట్సులో ఒక్క ఆంధ్ర తప్ప మిగతా వాళ్ళు ఇవ్వలేదు ఇప్పటివరకు

శ్రీ ఇ అయ్యపురెడ్డి .—యు. జి సి ఏ కండిషన్ పైన ఆ స్కేల్సు ఇవ్వాలన్న విషయమై ప్రొఫెసర్సు గాని మిగతా వాళ్ళు గాని భేదాభిప్రాయాలు వ్యక్తం చేశారు. పేపర్సులో కూడా వ్రాస్తూ వచ్చారు మన రాష్ట్రప్రభుత్వం యు, జి. సి. వాళ్ల ఇవ్వని ఒక కండిషన్ వేసి they must acquire qulifications అవి అంటున్నారు పి జి కోర్సు చేసి 10, 12 సంవత్సరాలు ఉన్నటువంటి టీచర్సు మళ్లీ 2 సంవత్సరాలో, 3 సంవత్సరాలో రిసర్చికి పోయి రిసర్చి డిగ్రి సంపాదించుకొని వచ్చి యు. జి సి స్కేలుకు పోవడం అనేటువంటిది సాధ్యం కాని పని. కనుక వాళ్లకు ఊరికే ఇల్యూషనరీ అవుతుంది యు జి. సి. స్కేల్సు కనుక ఇప్పుడు సభ్యులు చేసిన సూచనలను బట్టి రికన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఈ విషయం ముఖ్యమంత్రి. టీచర్సు ఎసోషియేషన్ వాళ్ల పెద్దలందరూ మాట్లాడడం జరిగింది మాట్లాడినప్పుడు మళ్ల ఈ కమిటీకి రిఫరు చేశాము. వాళ్ల చెప్పిన ఇష్యూసు అన్నీ మళ్లీ రికన్సిడరు చేసి ఏమి చేయాల్సి ఉంటుందో సలహా ఇవ్వమని కమిటీకి రిఫరు చేశాము. ఈలోపల వాళ్ల కోర్టుకు వెళ్లడం జరిగింది అందువల్ల కోర్టు డిసైడ్ చేసేవరకు ఆగాలి, లేక వాళ్ల వదులుకొంటే దాని తర్వాత అన్నా ఆలోచించాలి.

L. A. Q. No. 351 was not put,)

## Monthly Emoluments paid to Chiarman & Non-official Members of A.P S R.T.C.

352—

*9768 Q.—Sri Nissankararao Venkata Ratnam (Guntur) — Will the Minister or Transport be pleased to state:

(a) the total monthly emoluments paid to the Chairman and non-official members of the A.P S Road Transport Corporation at present;

(b) whether the term of office of any Chairman was extended the past and

(c) the reasons for extending the term of office of the presetn Chairman of the A P S R T Corporation?

Sri Ch Hanumayya: —(a) The Chairman of the Andhra Pradesh State Road Transport Corporation, who is a full time member is paid a monthly salary of Rs 1500/- and provided with free furnished house, including free supply of water, and electricity. The other non-official members of the Corporation are not paid any monthly emoluments but they are entitled to draw T.A for journeys as members of First Class Committee and D A. of Rs. 40/- per day for halts within the State and Rs 60/-outside the State and sitting fees Rs 75/-for attending each meeting.

(b) Yes Sir. It was in the case of Sri M P. Pai, the Board was reconstituted appointing him as part time Chairman

(c) The board was reconstituted with Sri P Narsing Rao as full time Chairman in accordance with the provisions under the Road Transport Corporation Act, 1950.

శ్రీ యన్. వెంకటరత్నం - మంత్రీ ఎమాల్యుమెంట్సు అంటే జీతము 9-00 a. m.
సంగతి చెప్పారు ఇది కాకుండా అధ్యక్షులకు గాని, మెంబర్లకు గాని ఇతరత్రా ఇస్తున్న సౌకర్యాలు ఏమిటి ? ఇంటి అద్దె కాకుండా టి. ఏ. డి. ఏ, వారికి వాహన సౌకర్యాలే కాకుండా ఇతర సౌకర్యాలు ఏమేమి కల్గిస్తున్నారో చెపుతారా ?

*శ్రీ సి హెచ్, హనుమయ్య - ఛేయిర్ మన్‌గారికి ఫ్రీ హౌసు ఇస్తారు. మీటింగు రోజున మాత్రము ఏమీ యివ్వరు, ఎక్కడికయినా అవుట్ సైడుకి పని మీద వెళ్ళినప్పుడు రోజుకు 40 రూపాయలు ఇస్తారు సభ్యులకు మీటింగు రోజున మాత్రము 75 రూపాయలు ఇస్తారు. సేలరీసు లేవు వారు ఎప్పుడయినా బైటకు డ్యూటీ మీద వెళ్ళినప్పుడు స్టేటులో అయితే రోజుకు 40 రూపాయలు, అవుట్ సైడు అయితే 60 రూపాయలు ఇస్తారు

శ్రీ యన్ వెంకటరత్నం - ఛెయిర్ మెన్‌గారికి ఫ్రీ హౌసు ఇస్తారు అన్నారు. ఆయనకు ఇంటి అద్దె క్రింద నెలకు 1800 రూపాయలు ఇస్తున్నారా లేదా ? మెంబర్లకి వాహన సౌకర్యము కలుగచేశారా లేదా ? చేస్తే ఏ కండిషన్ మీద చేశారు ? వారికి వాహనముల మీద ఖర్చు ఎంత అవుతోంది ? ఛేయిర్ మెన్ గారికి 2, 3 కార్లు ఇచ్చారా లేదా ?

*శ్రీ సిహెచ్. హనుమయ్య - ఛెయిర్ మన్‌గారికి హౌసు రెంటు క్రింద ఎంత పే చేస్తున్నదీ ప్రత్యేకంగా నా దగ్గర లేదు. బహుశా ఈ ఊరిలో ఛెయిరుమన్ గారు ఉండవలసిన ఇంటికి అంత అద్దె ఉండవచ్చును. ఛెయిర్ మన్‌గారు కారు ఉపయోగించుకోవచ్చును. ఎక్కడికయినా కారులో వెళ్లవచ్చును. మెంబర్సు మాత్రము మీటింగు ముందురోజున తరువాత రోజున కారు ఉపయోగించుకోవచ్చు. అదీ కాకుండా వారు ఎప్పుడయినా డిపోలను ఇనస్పెక్టు చేయడానికి వెళ్లేటప్పుడు కారు ఉపయోగించుకోవచ్చు వారు స్వంతముగా వాడుకుంటే కిలో మీటరుకు 40 పైసలు చొప్పున సంస్థకు కట్టవలసి ఉంటుంది.

శ్రీ యన్. వెంకటరత్నం — ఇప్పుడు ఛైర్మన్ గారికి మూడు కారులు ఉన్నయా లేదా ? తరువాత మెంబర్లు మీటింగులకు రావడమే కాకుండా 24 గంటలు వారి ఇళ్ళముందు కారులు ఉంచుకుంటున్నారా లేదా ? ఇది వరకు అధ్యక్షులకు ఎవరి కయినా పదవీ కాలం పొడిగించబడిందా ?

*శ్రీ సి. హెచ్. హనుమయ్య — నేను ఇందాకే చెప్పాను ఎం. పి. పాయి గారికి ఇదివరకు ఎక్స్టెన్షన్ ఇవ్వడం జరిగింది,

శ్రీ యన్. వెంకటరత్నం ·— ఛెయిర్మెన్ గారికి మూడు కారులు ఇచ్చారు. అందులో ఒకటి లగ్జరీకారు. మెంబర్సు మీటింగు రోజులలోనే కాకుండా 24 గంటలు కూడా వారికి కార్లు సప్లయి చేస్తున్నారా లేదా ?

శ్రీ సి. హెచ్. హనుమయ్య — ఛైర్మన్గారు ఔట్సైడు టూర్లకు పెద్ద కారు ఉపయోగిస్తారు టౌనులో ఉన్నప్పుడు మాత్రము చిన్నకారు ఉపయోగిస్తారు. రెండూ ఒకే సారి వుపయోగించరు ఆయన తప్ప వారి ఫామిలీ మెంబర్సు ఎవరూ ఉపయోగించరు. మెంబర్సు మీటింగు రోజులలోనే ఉపయోగిస్తున్నారు ఇతర(త్రా యూజు చేసుకుంటే కిలోమీటరుకు 40 పైసల చొప్పున కట్టవలసిన బాధ్యత ఉంది. ఆ రకంగా కడుతున్నారు.

Sri S Jaipal Reddy (Kalvakurthy) .—Is it not true that the Chairman alone was appointed for a second term while the other members of the erstwhile Board were dispensed with Secondly from what Act do the directors derive the right to inspect the depots Directors are meant only for deliberations, there are no executive functions to discharge.

శ్రీ సి హెచ్. హనుమయ్య ,— బోర్డు రీకానిస్టిట్యూట్ చేసినప్పుడు బోర్డుకు ఎక్స్టెన్షన్ ఇవ్వలేదు ఛెయిరుమెన్గారికి వారి ప్రివియస్ పెరఫారమ్సును బట్టి ఎక్స్టెన్షన్ ఇవ్వడం జరిగింది. కొత్త వారికి ఛాన్సు ఇవ్వాలనే ఉద్దేశముతో మెంబర్లను నియమించడం జరిగింది పాత సభ్యులు చెడ్డ వారని కాదు మెంబర్లు డిపోలు ఇనస్పెక్టు చేయడానికి వారికి ఆర్ టి సి ఆక్టు రూల్సు అండ్ రెగ్యులేషన్ లో అధికారం ఉన్నది పూర్వం నుంచి అదే రకంగా జరుగుతూ ఉంది. ఇప్పుడు కూడా అదే రకంగా చేస్తున్నారు,

శ్రీ యస్ జైపాల్రెడ్డి ·— ఈ కారులు మీటింగుకు ముందు ఒకరోజు తరువాత ఒకరోజు మెంబర్సుకి ఇస్తామని చెప్పారు, ఇది ఏ విధముగా న్యాయం ? కిలోమీటరుకి 40 పైసలు చొప్పున మెంబర్ల దగ్గర నుంచి వసూలు చేస్తామన్నారు. అదే విధంగా ఎమ్ ఎల్. ఏ సు కూడా ఆర్. టి సి. నుంచి తీసుకోవచ్చా ? How can any car be maintained with 40 paise per kilometer.

Mr. Speaker —That is a concession probably given to a Member.

Sri S. Jaipal Reddy ·—What for ? The Minister should answer why the Members are being blessed with so many perquisites. ఛెయిరుమెన్ గారి ప్రీవియసు పెరఫారమ్సును బట్టి తిరిగి అప్పాయింటు చేశామని

చెప్పారు అంటే మిగతా మెంబర్ల పెరఫారమెన్సు బాగా లేదనా ? ఒక్క ఛెయిర్ మెన్ దే బాగుందా ?

Mr Speaker —He did not say so

Sri S. Jaipal Reddy —It implies that The Minister should answer that implication

*Sri Ch. Hanumaiah —As far as members are concerned, it is not due to non-performance ; some of them have been eliminated in reconstitution.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇప్పుడు పెరఫారమెన్సు అంటున్నారు. ఆ పెరఫారమెన్సు ఏ పద్ధతిలో ఎవాల్యుయేట్ చేస్తారు? అది మాకు అర్థముకాలేదు ఒక్క ఇండివిడ్యుయల్ పెరఫారమెన్సు ఏమీ ఉండదు బోర్డు ఆఫ్ మేనేజిమెంటులో ఎన్ టైర్ బోర్డు పెరఫారమెన్సు రెసెపాన్సిబుల్ గా ఉంటుంది పూర్ కావి బెటర్ పెరఫారమెన్సు కాని కేవలం ఛేయిర్ మెన్ గారు ఒక్కరే రెస్పాన్సిబుల్ అనడం సమంజసం కాదు. What is the rational basis for evaluating the performance of the Board of Management and the Chairman independently ఇది మన హవుసులో అనేకసార్లు వచ్చింది ఛెయిర్ మెన్ గారు ఒక లగ్జరీ కారు, 2 అంబాసిడర్ కారులు ఉపయోగించుకుంటున్నారు. ఆయనకు ఇంటి అద్దె క్రింద 1800 రూపాయలు ఇస్తున్నారు ఆయన ఇలా లగ్జరీ లైఫ్ లీడ్ చేస్తున్నారు ఇది ఈ సభలో మూడుసార్లు వచ్చింది ఇది నాల్గవసారి. అలాగే ప్రతి మెంబరుకు ఎ పి జడ్ పేరుతో ఒక అంబాసిడర్ కారు ఇస్తున్నారు. వారు స్వయంగా వాడుకుంటే కిలోమీటరుకు 40 పైసలు కడుతున్నారన్నారు అలా వసూలుచేసినట్లు ఎక్కడా చరిత్రలో లేదని నా అభిప్రాయము అలాంటిది ఏమయినా ఉంటే 40 పైసలు చొప్పున ఇప్పటికి ఆర్ టి సి మెంబర్ల నుంచి ఏమాత్రం వసూలు చేసింది?

*శ్రీ సి. హెచ్ హనుమయ్య :—పెరిఫారమెన్సు గురించి వారు చెప్పినది కరక్టే బోర్డు అంతా రెస్పాన్సిబుల్. ఛెయిర్ మెన్ గారు హోల్ టైము ఉంటున్నారు. మెంబర్లు హోల్ టైము ఉండరు. ఇంకొక క్రొత్తవారిని వేస్తే వారికి ఒక సంవత్సరం వరకు సరిగా తెలియదని వీరినే పెట్టడం జరిగింది పెరఫారమెన్సును బట్టి చూస్తే ఆయన 1974 లో వచ్చారు. వారు వచ్చేటప్పటికి అంటే ముందు నిజాము టైమునుంచి 1973-74 వరకు అంటే నేషనలైజు చేసిన 16 సంవత్సరములకు ఆర్.టి.సి కి 2660 బస్సులు మాత్రమే ఉన్నాయి. వారు వచ్చాక 1974 నుంచి 1977 వరకు చూస్తే ఆర్.టి.సి. కి 5002 బస్సులు ఉన్నాయి. అంటే దాదాపుగా 2 వేల చిల్లర బస్సులు ఎక్కువచేయడం జరిగింది. అదే మోత్తరుగా ఆదాయములోను, ప్రయాణీకుల సౌకర్యములలోను అభివృద్ధి కనిపించింది. ఉద్యోగులకు ఒక డి. ఏ. మెర్జి చేసి జీతాలు ఇవ్వడం, ఎక్స్ట్రాగా మరొక డి ఏ ఇవ్వడం, వారు పండుగ సెలవులకు ముందు తీసుకున్న 30 లక్షలు తీసివేయడం జరిగింది ఇటు ఉద్యోగులకు అటు ప్రజలకు అనేక సౌకర్యములు కల్పించినట్లుగా కనపడుతోంది కాబట్టి దాని ప్రకారం పెరఫారమెన్సు తీసుకోవడం జరిగిందని చెప్పుతున్నాము.

9.10 a.m. తరువాత, గౌ. సభ్యులు అడిగారు—'40 వ.పై నలు కట్టాలి అంటున్నారు, కట్టారా?' అని. యిదివరకు వున్న మెంబర్సు యిప్పటిదాకా కట్టారు. యింకా, కొద్దిగా, పది వేల రూపాయలు - పది పన్నెండు మంది కట్టవలసి వుంది. వారికి కూడా బిల్సు పంపించారు. అది కూడా పే చేస్తున్నారు, యిప్పుడు వచ్చిన వారు, కొద్ది రోజుల క్రిందటనే వచ్చారు. నెల రోజులే అయింది. బిల్సు వెడతాయి. డెఫినెట్‌గా పే చేస్తారు.

Sri S. Jaipal Reddy. — On a point of order, - is it correct to equate the performance of the entire Corporation with that of an individual. The Minister himself said that the performance of the entire Board should be taken into consideration but in the very next breath he proceeded to equate the performance of the Corporation with that of an individual,

(No answer)

శ్రీ వి. శ్రీకృష్ణ — చైర్మన్, నానఫియలు మెంబర్సు—వీరు, కార్పొరేషన్. వీరికి వెస్టెడ్ ఇంటరెస్ట్సు తయారుగాకుండా, యిన్ని టర్మ్సు కంటే ఎక్కువ వుండకూడదని, తరువాత వీరిని మార్చాలనే రూల్సు స్టిప్యులేట్ చేస్తారా? గవర్నమెంటు ఆ విధంగా డెసిషన్ తీసుకుంటుందా? కౌన్సిల్లో వన్ టర్మ్ అని, టు టర్మ్సు అని వుంటుంది అదే విధంగా యిక్కడ కూడా ఫిక్సు చేస్తారా?

* శ్రీ సిహెచ్ హనుమయ్య — యిప్పటివరకు ఆలోచించలేదు. తరువాత ఆలోచిస్తాం

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):— చైర్మనుకు మోటు కారు వుండడం అవసరమా? ఏ విధంగా మోటు కారు అయినను ... యిప్పుడు ముఖ్య మంత్రిగారికి కూడా ఒక్క కారేగదా వుంది. రెండవ కారు లేదు అనుకుంటాను, మరి అటువంటప్పుడు చైర్మనుకు మోటు కర్లు యివ్వవలసిన అవసరం ఏమిటి? యివాళ మనం ఏ పని చేయాలనుకున్నప్పటికి మన దగ్గర డబ్బులేదు. కాని మనం చైర్మనుకు మాత్రం రూ. 1800 రెంట్ క్రింద, 1500 రూ. శాలరీ క్రింద పే చేస్తున్నాం. మరొక ప్రక్కన ఏవి అడిగినా, మంచి పని ఏది చెయ్యాలన్నా డబ్బు లేదు అంటారు. ఈ విధంగా యీ చైర్మను లగ్జూరియస్ లైఫ్ లీడ్ చేయడం, యిది డెమొక్రటిక్ పద్ధతేనంటారా? యిది టూమచ్ పేద ప్రజల టాక్సు డబ్బును యీ విధంగా ఖర్చు చేస్తూ, దుర్వినియోగం చేస్తున్నారు దీనిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? యితర రాష్ట్రాలలో కూడా యీ విధంగానే వున్నదా?

* శ్రీ సిహెచ్. హనుమయ్య :—చైర్మన్‌కు హైదరాబాదులో కనీసం రూ. 1500 బిల్డింగు— చైర్మన్ లెవల్‌లో వుండాలంటే, లేవు. ఇది కావాలని లావిష్‌గా యూజ్ చేసేదేమీ కాదు. మన ఒకూడా ఆలోచించాలి, చైర్మన్‌కు తగిన స్టేటసు యివ్వవలసిన బాధ్యత వున్నది. ఆ రకంగా యిచ్చిందే తప్ప అంతకంటే మరేమీ లేదు. కార్సు సంగతి అడిగారు. వారు ఎప్పుడు యూజ్ చేసినా ఒకటి మాత్రమే.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇప్పుడు నాన్ అఫిషియల్సు కమిటీలో వేశారు ప్రయాణీకుల సౌకర్యం గురించి గాని, వర్కర్సు యిబ్బందుల గురించి గాని తెలియ జెయ్యడానికి వారి సమస్యలు సాల్వ్ చెయడానికి గాను—వాళ్లు వాటికి యీ లాభాలకు కారణభూతులైన వర్కర్సు వున్నారు, అటువంటప్పుడు శ్రీ ఎస్. ఆర్. టి.సిలో రికగ్నైజుడు యూనియన్స్ [illegible] ఒక్కొక్క ప్రతినిధిని అయినా యీ జాబితాలో ఎందుచేత [illegible] వర్కర్సు నెవరినైనా యీ విధంగా [illegible] చెయ్యడానికి ప్రయత్నిస్తారా

*శ్రీ పిహెచ్. హనుమయ్య :—సెపరేట్ కౌన్సిల్ వేస్తే దానిని గురించి ఆలోచిస్తాం

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, వారి ఆన్సరు విన్నారుగదా, తమరు యిందులో కలగజేసుకోవాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, దీనికి సెపరేట్ కౌన్సిల అవసరంలేదు. బోర్డు కన్‌స్టిట్యూట్ చేసేటప్పుడు రికగ్నైయిజ్డు యూనియన్సు మంచి వర్కర్సును అందులోకి ప్రతినిధులుగాతీసుకోవడం; ఆ విధంగా తీసుకుటాంరా అని వారు అడుగు తున్నారు దానికి సెపరేట్‌కౌన్సిలు దేనికి ?

శ్రీ జె. వెంగళరావు:—ఇంతవరకూ లేదు. ముందు ఆలోచిస్తారు.

శ్రీ ఎమ్ ఓంకార్ :—ఛైర్మన్ నియామకంలో, లేక ఆయన పదవీకాలం యొక్క పొడగింపులో కేవలం గ్రూపు రాజకీయాలు, పార్టీ రాజకీయాలు ప్రధానంగా ప్రాతిపదికగా తీసుకుని జరపబడుతున్నదనేది ప్రజలలో వున్న వదంతి, అది వాస్తవం కాదా ? పైగా, కులతత్వాన్ని ఆ దృష్ట్యా ప్రోత్సహిస్తున్నారని వదంతి కూడా వుంది అది వాస్తవం కాదా ?

*శ్రీ పిహెచ్ హనుమయ్య :—అధ్యక్షా, అది కులతత్వం ఎట్లా అవుతుంది ? ఆయనది, నాది ఒక కులంకాదు.

శ్రీ ఎం. ఓంకార్ :—మీకు ఆయనకు అని కాదు, మీకు ఛైర్మన్‌ను నియమించే అధికారం వుందా ?

* శ్రీ పిహెచ్. హనుమయ్య :—ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌కు వుంది.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఛైర్మన్‌కు రూ. 1800ల తక్కువ ఇల్లు వుండడం హోదాకు తక్కువ అంటున్నారు మనది సోషలిస్టు సొసైటీ సోషలిస్టు సొసైటీలో రూ. 1800లకు తక్కువ ఇంట్లో వుంటే నామోషి అవుతుందా ? ఈ సోషలిస్టు సొసైటీలో యినేమి పరిస్థితో మేము అర్థం చేసుకోలేకుండా వున్నాము తరువాత యీ ఛైర్మన్ యొక్క పర్‌ఫార్మెన్స్ చాలా బ్రహ్మాండంగా వుంది అంటున్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పద్మభూషన్, పద్మవిభూషన్ మొదలయిన టైటిల్స్ తీసి వేశారు కాబట్టి యీయనకు 'రవాణాకల్ప' అనే బిరుదు యిచ్చి సత్కరిస్తారా ?

*శ్రీ పిహెచ్. హనుమయ్య.—ప్రయత్నిస్తాం

శ్రీ ఎం. నాగిరెడ్డి :—చైర్మన్ 1800రూ లకు తక్కువ యింట్లో వుంటే అది హోదాకు తక్కువ అన్నారు మంత్రుల ఇళ్లకు రూ. 750—1000 లకంటే ఎక్కువ లేదు కాబట్టి, మంత్రుల హోదా కంటే, ముఖ్యమంత్రి హోదా కంటే, ప్రైమినిస్టర్ హోదా కంటే యీ చైర్మన్ హోదా ఎక్కువా ?

* శ్రీ సిహెచ్ హనుమయ్య :—దానిని గురించి యిదివరకే చెప్పాను, మళ్లీ ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు

శ్రీ ఎం నాగిరెడ్డి :—మంత్రుల హోదాకంటే కార్పొరేషన్ చైర్మన్ హోదా తక్కువా ? ఎక్కువా ? మంత్రులలో బాక్‌వర్డు క్లాసెస్ మంత్రులను వదిలేసి, ఛీఫ్ మినిష్టర్ కంటే తక్కువా ? ఎక్కువా ? చెప్పండి

(NO ANSWER)

## Introducing Of Social Sciences And Pure Sciences Faculties Into Jawaharlal Nehru Technological University

353—

*9515 Q.—Sarvasri Majji Tulasidas (Sompet) Janni Mutyalu (Salur) S. Lokanadham Naidu (Tekkali) and K A N Bhukta (Harichandraparam) —Will the Minister for Tribal Welfare & Technical Education be pleased to state

(a) whether it is a fact that the Vice-Chancellor of Jawaharlal Nehru Technological University made a policy statement that he will bring social sciences and pure sciences faculties into this University and again make this a General University, and

(b) whether it is also a fact that he introduced unnecessary courses in English in the curriculam of B Tech Courses?

The Minister for Tribal Welfare Sri Bhattam Sirramamurthy:—(a) and (b):— No, Sir.

## Lalbahadur Stadium

354—

*9673 Q.—Sri Nissankararao Venkataratnam —Will the Minister for Tourism be pleased to state.

(a) the cost at which the Lal Bahadur Stadium was constructed.

(b) the area occupied by the Fateh Maidan Club and the rent payable by the Club,

(c) the total rent due from the club till March, 1977,

(d) the steps taken to recover the rental dues, any, from the Club;

(e) whether there is any enquiry against the previous sports Council regarding misappropriation of funds;

(f) the total income and expenditure of the Lalbahadur Stadium from its inception till March, 1977, and

(g) the amount spent on promotion of sports in rural areas and urban areas and the amount spent on the administration of the Sports Council till March, 1977?

Sri Ch. Devananda Rao:

(a) Rs. 29.665 lakhs.

(b) The total area occupied by Fateh Maidan Club is 45,046,61 Sq. Ft. Rent at Rs. 5,003/-p m. from 1-5-71 was fixed by Public Works Department (Roads and Buildings) This rent has been revised at rupees 16,217/-p m. with effect from 1-5-77 (Exclusive of property tax) of Rs. 1,566/-p.m.

(c) Arrear rent of Rs 6.35 lakhs is due from the Club for the period from 1-3-63 to 30-4-1971.

(d) The Andhra Pradesh Sports Council was requested to negotiate with the Fateh Maidan Club for payment of arrear rent during June, 1972 Again during September, 1975 and April, 1976 the Andhra Pradsh Sports Council was requested to take necessary action in this regard The Andhra Pradesh Sports Council felt it difficult to collect the arrear rent of Rs 6.35 lakhs and requested the Government to write off the arrears during April, 1976. The Andhra Pradesh Sports Council is requested to reconsider the issue in its reconstituted council and submit the decision to Government for further examination.

(e) No Sir,

(f) Income Rs. 20,29,476 39

Expenditure Rs. 23.67,437=35

The excess expenditure is met from out of the grant sanctioned by the Government.

| | | |
|---|---|---|
| (g) | (i) Amount spent in Rural areas. | Rs. 14,86,646=52 |
| | (ii) Amount spent in Urban Areas. | 21,90,610=53 |
| | (iii) Amount spent on the administration of Andhra Pradesh Sports Council till March, 1977. | 18,61,567=29 |

శ్రీ ఎన్ వెంకటరత్నం :— ఈ సంఖ్యలు వింటూ వుంటే నక్షత్రాలు కనబడుతున్నాయి. 1971 ఏప్రిలు వరకు వారి దగ్గర నుంచి రావలసిన అద్దె రూ 6లక్షలు అన్నారు, యిప్పుడు 1977 వరకు లెక్క వేసేటట్లయితే దాదాపు రూ. 16 లక్షలు రావాలి. స్పోర్ట్సు కౌన్సిలువారు రైట్ ఆఫ్ చేయమని గవర్నమెంటుకు రికమెండ్ చేశారు. ఫతేమైదాన్ క్లబ్‌లో హైదరాబాద్‌లో ఉండే 7 ప్రముఖులు అంతా మెంబర్సు చాల మంది లక్షాధికారులు వారి దగ్గరనుంచి చాల డబ్బు వసూలు చేస్తున్నారు. అంత అద్దె డబ్బు మాఫీ చేయవలసిందిగా స్పోర్ట్సు కౌన్సిలువారు ఎందుకు రికమెండు చేశారు?

* శ్రీ సి హెచ్. దేవానందరావు :— మనకు రావలసిన ఎరియర్సు 1–4–63 నుంచి 1971 వరకు. 1971 నుంచి రెగ్యులరుగా కలెక్టు చేశాము. స్పోర్ట్సు కౌన్సిలు రికాన్‌స్టిట్యూట్ అయిన తరువాత ఈ సబ్జక్టు టేకప్ చేశాము. We are at it to collect the arrears.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఫతేమైదాన్ క్లబ్‌లో ఉన్న 18 మెంబర్సులో 13 మంది స్పోర్ట్సు కౌన్సిలు మెంబర్సు ఉన్నారు. ప్రెడామినెంట్ మెజారిటీ, వారి దగ్గర నుంచి వసూలు చేయడానికి డిఫికల్టీ ఏమిటి? ముఖమాటం వల్ల చేయలేదా? డబ్బు లేక చేయలేదా? ఎందువల్ల చేయలేదు? స్పోర్ట్సు కౌన్సిలుకు ఫతేమైదాన్ క్లబ్ మెంబర్సు–యిది ఒక అంతఃపుర రహస్యం వారి మధ్య వారికి పెద్ద కుట్ర జరుగుతున్నది. రూ 6.35 లక్షలు రైట్ ఆఫ్ చేయమంటే ఎందువల్ల చేయాలి. కారణాలు చెప్పమన్నాము.

శ్రీ సి హెచ్. దేవానందరావు :— మొట్టమొదట స్పోర్ట్సు కౌన్సిల్ ఈ క్లబ్ స్టార్టు చేయడం జరిగింది 1958 లో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిలు కాన్‌స్టిట్యూట్ అయింది. 1–4–63 నుంచి దాని ఫంక్షనింగ్ స్టార్టు అయింది స్పోర్ట్సు కౌన్సిలులో ఉన్న వారందరు ఫతేమైదాన్ క్లబ్‌లో ఎక్జిక్యూటివ్ మెంబర్సు. ఫతే మైదాన్ క్లబ్‌లో ఉన్నటువంటి వారు ఆరుగురు మెంబర్సు ఎన్నిక అవుతారు. వారందరు కలిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్సు స్పోర్ట్సు కౌన్సిలు ప్రెసిడెంట్ ఎవరో, ఫతేమైదాన్ క్లబ్‌కు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, ట్రెజరరు వారే వుంటున్నారు. వారు పే చేయవలసిన రెంట్ విషయం 7,8 సంవత్సరములు ఆలోచించడం జరుగలేదు, దీని విషయంలో స్పోర్ట్సు కౌన్సిలును ప్రభుత్వం క్వశ్చన్ చేసినది. Why the rent should not be collected Then it was entrusted to the P W D. వారు ఒక నిర్ణయానికి వచ్చారు ఇదే పే చేయవలసి వున్నది. At the rate of Rs. 6783/- వసూలు చేయవలసి వుంటుందని నిర్ణయానికి వచ్చారు. Now I have teken up. 8 సంవత్సరాల రెండు నెలలకు వారి దగ్గర మంచి ఎరియర్సు తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చినది. యిప్పుడు క్రొత్తగా కాన్‌స్టిట్యూట్ అయినదానిలో మినిష్టర్ స్పోర్ట్సు కౌన్సిలుకు, క్లబ్‌కు ప్రెసిడెంట్.

Sri E Ayyapu Reddy :— This is a standing illustration of how the privileged classes are looting the public funds with the connivance of the Government. The Club, as it is known, is catering to the needs of the privileged classes, i. e,, the highly placed officials. Recently we passed an amendment to the Revenue Recovery Act making it possible for the Goverment to apply its provisions to the

weaker sections for failing to pay the amounts Is it not necessary that we must collect the amounts in this particular case much more with greater coercive measures against such privileged classes. Secondly, Rs 14 lakhs was the amount spent for rural sports. Where are the rural sports In what places where they conducted who were the persons who participated in the rural sports. How could it be that Rs 14 lakhs were spent on rural sports of which we have not heard at all in Andhra Pradesh.

*Sri Ch Devananda Rao —With all my politeness I differ with the hon. Member. Even when I presented my Demands I have clearly mentioned that several of our boys and girls have participated in the rural sports they even went up to the national level and also broght credit to our State by becoming winners in Volley Ball, Kabaddi and many other sports. At the district level we are giving Rs. 25,000]-in every district for sports Rural sports are there now. We are having physical training orientation courses also in 18 districts

Sri E Ayyapu Reddy : —District is not a rural area.

*Sri Ch. Devananda Rao. —The rural sports are conducted from village level then it will go to the taluk level and then to the State and finally to the national level.

శ్రీ వి. శ్రీకృష్ణ :—స్పోర్ట్సు కౌన్సిల్‌లో ఉన్న 19 మెంబర్స్‌లో 13 మంది మెంబర్సు ఫతేమైదాన్ క్లబ్‌లో ఉన్నారని మంత్రిగారు సమాధానం చెపుతున్నారు. ఇప్పుడే కాదు. ఇదివరకు కూడ మినిస్టరుగారు చైర్మన్‌గా ఉండేవారు. ఫతేమైదాన్ క్లబ్‌కు కావలసిన ప్రిమెసెస్ రెంట్‌కు యివ్వడమే కాకుండా ఈ క్లబ్‌కు స్టేడియమ్‌లో చుట్టూ ఉండే కొట్ల నుంచి అద్దె వసూలు చేసి గవర్నమెంటుకు కట్టే బాధ్యత ఒప్ప జెప్పారు. ఒక విధంగా అండర్‌హాండింగ్ డీలింగ్. కొన్ని లక్షల రూపాయలు వారు భుక్తం చేసుకుంటూ అనేక పనులకు ఉపయోగ పెట్టుకుంటూ గవర్నమెంటుకు చెల్లించడం లేదు. చెల్లించక తప్పదని ఏ రకంగా వారికి అవకాశం యివ్వడానికి వీలు లేదని పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో థరోగా ఎగ్జామిన్ చేసి గవర్నమెంటుకు రికమెండ్ చేశాము. ఆ రికమెండేషన్ ప్రభుత్వ దృష్టిలో వున్నది. ఫతేమైదాన్ క్లబ్ పేరు పెట్టుకొని మొత్తం స్టేడియం విషయంలో స్పోర్ట్సు కౌన్సిల్ వారు ఇదంతా చేస్తున్నారు. స్టేడియం రెంట్స్ ఫిక్స్ చేసి పి డబ్ల్యు డి. తరపున వసూలు చేసే విధంగా చేయాలి. తిరిగి స్పోర్ట్సు కౌన్సిలు వారికి యివ్వకూడదు. అది ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

*శ్రీ సి హెచ్. దేవానందరావు :— ఫతేమైదాన్ క్లబ్‌కు యిచ్చిన దానిలో మొత్తం కాల్‌క్యులేట్ చేసి ఎంత రేంట్ పే చేయాలో చెప్పాము. కలెక్టు చేస్తున్నాము. మా దగ్గర షాప్స్ ఉన్నాయి. షాప్స్ రెంటు కూడ కలెక్టు చేస్తున్నాము. ఆఫీస్ రెంట్సు కూడ కలెక్టు చేస్తున్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటి వారు యిచ్చిన కామెంట్స్ కూడ నా దగ్గర ఉన్నాయి.

9-30 a. m.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఫతేమైదాన్ క్లబ్‌లో మెంబరుగా చేరడానికి అర్హతలు ఏమిటి ? దీని స్వభావం చూస్తే అప్పరు క్లాసెస్‌కి పనికి వచ్చేట్లు ఉంది.

ఇందులో మెంబరుగా చేరడానికి ఏమైనా నిబంధనలున్నాయా ? శాసన సభ్యులు మెంబర్లుగా చేరవచ్చునా ?

శ్రీ సి హెచ్. దేవానందరావు :— నేను గౌరవ సభ్యులను వెల్‌కం చేస్తున్నాను.

Mr. Speaker :— There is a particular membership fixed for every club. If there are vacancies. they will admit

శ్రీ ఎమ్. నాగిరెడ్డి — ఎవరికి అర్హతలున్నాయి అని—

శ్రీ సి హెచ్ దేవానందరావు — అప్లికేషన్ పెడితే కన్సిడరు చేస్తారు. విచారించి చేర్చుకుంటారు

Sri A. Sriramulu .—So much is being said about Fateh Maidan Club. I do not know what exactly are the activities of this club I understand that the main activities are regular liquor and cards. Is it not a luxury? Is it not a criminal act on the part of the Government to give our premises and not collect rent ? Why should we allow this club to evade taxes ?

* శ్రీ సిహెచ్. దేవానందరావు :— అక్కడ మంచి లైబ్రరీ ఉంది. బిలియర్డ్సు ఆడుతుంటారు. టెన్నిసు, టేబిల్ టెన్నిసు ఉన్నాయి. వారు చెప్పినట్లు కార్డ్సు కూడా ఆడుతుంటారు. ఒక కాంటీను ఉంది. అప్పుడప్పుడు ఫిలిం షోలు ఉంటూంటాయి. గౌరవ సభ్యులు చెప్పినవి అక్కడ లేవని నేను అనడం లేదు.

Mr. Speaker :— Without bar and cards there is no club.

శ్రీ కె. వెంగళరావు :— నాగిరెడ్డి గారికి ఆసక్తి ఉంటే చేరవచ్చు. అక్కడ ఉండేవి అవి.

Sri S Jaipal Reddy — An entertainment club like the Fateh Maidan Club is a remunerative financial proposition if not attractive commercial proposition. Under what circumstances did the Sports Council recommend in writing off arrears ?

లాండ్ ఉంది వాటర్ లేకపోతే దానివల్ల ఉపయోగంలేదు, వీళ్ళ యిచ్చే దానికి యిరిగేషన్ ఫెసిలిటీస్ కలుగజేసే దానికి కనీసం యిరిగేషన్ వెల్స్ అయినా ప్రొవైడ్ చేయాలి. అదికూడ ప్లానుగా చేయాలి షెడ్యూల్డు ట్రైబ్స్, షెడ్యూల్డు కాస్టుసుకు సంబంధించినంతవరకు సబ్ ప్లాన్స్ చేయాలని ప్లానింగ్ కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ యిండియా కూడ చెప్తున్నారు. ఈ నాటికి కూడ సబ్‌ప్లాన్స్ తయారు చేయలేదు. విలేజ్ లెవెల్‌కు ఒక ప్లాన్ తయారుచేయాలి. వారికి రిక్వైర్‌మెంట్స్ నీడ్స్ ఐడింటిఫై చేయాలి రెమిడియల్ మెజర్స్, వారి ఆర్థికాభివృద్ధి ఏవిధంగా చేయాలనేదానికి ప్లాన్ తయారుచేయాలి. సమితి లెవెల్‌లో ఒక ప్లాన్ ఉండాలి. సమితి లెవెల్ నుంచి డిస్ట్రిక్టు లెవెల్‌కు ఒక ప్లాన్ ఉండాలి. డిస్ట్రిక్టు ప్లాన్ స్టేట్ ప్లాన్ సెపరేట్‌గా ఉండాలి. ఈ ప్లాన్స్ తయారుచేసేదానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుందని మంత్రివర్యులు అడగవచ్చు. మనకు యిచ్చిన లెక్కల ప్రకారం గవర్నమెంట్ ఈ సంవత్సరం దాదాపు రూ. 400.34,00,000 లు ప్లాన్ క్రింద ఖర్చు పెడుతున్నది, 17 పర్సెంట్ ప్రకారం దాదాపు 60 కోట్ల రూపాయలు ఈప్లాన్‌లో హరిజన వెల్ ఫేర్‌కు రావాలి, ఎకనామిక్ డెవలప్‌మెంట్ కోసం. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డ్యూటీస్‌వల్ల సంవత్సరానికి 100 కోట్ల రూపాయలు గవర్నమెంట్‌కు వస్తుంది ఎక్కువభాగం హరిజనుల నుంచి, పూరర్ సెక్షన్ నుంచి గిరిజన్స్ నుంచి వస్తుంది కాబట్టి రు. 100 కోట్లతో గిరిజనులు, హరిజనులకు, వెనకబడిన తరగతుల వారి యొక్క క్షేమంకోసం ఒక ప్లాన్‌వేసి అమలుజరపాలి. హరిజనులు, గిరిజనులు, బాక్‌వర్డు క్లాసెస్ చాల పెద్దసంఖ్యలో ఉన్నారు కాబట్టి సెపరేట్‌గా ప్లాన్ తయారు చేయాలి అని మనవిచేస్తున్నాను. లాండ్ రిఫారమ్స్ బహు మందకొడిగా జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారు మేము హరిజనులకు ఉద్ధరిస్తున్నామని సెంట్రల్ గవర్నమెంట్ ముందు, పబ్లిక్ మీటింగ్స్‌లో అసెంబ్లిలో చెప్పుకుంటున్నారు. దేవాలయ భూములు 80 లక్షల ఎకరాలు ధనవంతుల చేతులలో నుంచి తీసివేసి హరిజనులకు యివ్వమని చెప్పాము. అలా యిచ్చేదానికి బిల్లు తయారుచేస్తున్నామని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. ఈరోజు వరకు ఆ బిల్లు యాక్టు కాలేదు. ఈరోజు వరకు సెక్రటేరియట్‌లో వున్నదని చెప్పుతున్నారు. ముఖ్యమంత్రిగారికి కావలసిన పనులు అయితే ఒకరోజులో ఆర్డినెన్స్ పాస్ చేసుకుంటారు. దేవాలయ భూములు, పబ్లిక్ చారిటీస్ వీటినన్నిటిని ఎలక్టెడ్ ట్రస్టుబోర్డ్సు చేతులలో నుంచి తీసివేసి ఆయనకు సంబంధించిన వ్యక్తులకు, ఆయనకు నచ్చిన వ్యక్తులకు అంటగట్టడానికి మొన్న ఆర్డినెన్సు తీసుకువచ్చారు. యాక్టుగా పాస్ చేశారు. లక్షలకొలది దేవాలయ ఆస్తులు, పబ్లిక్ చారిటీసు వ్యక్తులకు కట్టబెడుతున్నారు. 24, 25 మందికి ఆ విధంగా ఒక్కొక్క వ్యక్తికి ఆధిపత్య యిచ్చేశారు. తనకు కావలసిన పనులు జరిగిపోతున్నాయి. బైటికి మాత్రం హరిజనోద్ధరణ అని వెలగబోస్తున్నారు. హరిజనుల పేరు పెట్టుకొని ఈ పదవులలో ఉండాలి అన్నట్లుగా కనపడుతున్నది హౌసు సైట్స్, హౌసింగ్. హౌసు సైట్ ప్రభుత్వం క్రొత్తగా ఎక్వైర్ చేసేటప్పుడు గ్రామంలో

చేయాలని, లేకపోతే గ్రామానికి సమీపంలో చేయాలని చెప్పుతున్నాము. ఎడ్జసెంట్ టు ది మెయిన్ విలేజ్ ఎక్వైర్ చేయకుండా అర మైలు దూరంలో, రెండు ఫర్లాంగుల దూరంలో చేస్తున్నారు ఇప్పుడు వచ్చిన డైరెక్టరు గారు విథిన్ ది రేడియసు ఆవ్ వన్ ఫర్లాంగ్ అని పెట్టారు. అది ఎంతవరకు జరుగుతోందో తెలియదు హరిజనులకు యింకా దూరంగా పంపించే ప్రయత్నమే జరుగుతున్నది ఎడ్జసెంట్ టు ది మెయిన్ విలేజ్ చేయాలని చెప్పతున్నాను. స్థలం మూడు సెంట్సు యిస్తున్నారు. చాలా తక్కువ. మెట్ట ప్రదేశాలలో 5 సెంట్స్, మాగాణి ప్రదేశాలలో 3 సెంట్స్ అంటున్నారు. 5 సెంట్ ఉంచేగాని ఒక కుటుంబం ఉండదానికి వీలు కాదు. అందుచేత ఈ విచక్షణ తీసివేసి వెట్స్ లాండ్స్‌లో గాని, డ్రై లాండ్స్‌లో గాని 5 సెంట్స్ యివ్వాలని మనవిచేస్తున్నాను. ఎల్.ఐ.సి. యిచ్చిన 10 కోట్ల రూపాయల కుంభకోణం గురించి ఎన్నోసార్లు మాట్లాడాము. ఇప్పుడు కౌన్సిల్‌లో దానిని గురించి హౌసు కమిటీ వేశారు [illegible] చాలా సీరియసు. హరిజనుల ఫండ్ నుంచి వెల్‌ఫేర్ యాక్టివిటీసు నుంచి [illegible] కడుతున్నారు. వీరి విమ్స్ అండ్ ఫ్యాన్సిస్ శాటిస్‌ఫై చేసేదానికి [illegible] అయితే ఆ బాకీలన్నీ హరిజనుల నెత్తిన కడుతున్నారు [illegible] వారికి 500 రూపాయ [illegible] కలుగజేయా [illegible] కాల్చి చంపివేయడం, [illegible] జరుగుతున్నది. [illegible] హరిజను [illegible] ముగ్గురు ఆఫీసర్లను వేశారు [illegible] జరిగింది. వారి మీద జరిగి [illegible] the Harijans-who [illegible] only they should be [illegible] squad should register [illegible] investigate and prosecute అనే [illegible] పెట్టాలి. ఈ స్పెషల్ స్క్వాడ్ ముఖ్యమంత్రిగారి క్రింద పనిచేస్తుంది ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్రంలో ఉండే అన్ని పనులు వారికే ఉన్నవి [illegible] వేయాలన్నా ఆయనే విచారించి చేయాలి. అన్ని పనులు పెట్టుకొని He is not able to pay more attention to this problem మూడు రీజియన్స్‌లో మూడు స్పెషల్ స్క్వాడ్స్ పెట్టి హరిజన వెల్‌ఫేర్ మినిస్ట్రి క్రింద వర్కు చేసేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. షెడ్యూల్డు కాస్ట్సు షెడ్యూల్డు ట్రైబ్స్ ఏరియాస్‌లో ఉంటున్నారు. షెడ్యూల్డు ట్రైబ్స్ అని డిక్లేర్ చేసిన ఏరియాలలో ఉంటున్న షెడ్యూల్డు కాస్టు వారికి షెడ్యూల్డు ట్రైబ్స్‌కు యిచ్చే సౌకర్యాలు కలుగజేయాలి వారికి ప్రొటెక్షన్ లేదు. వారిని కూడ ట్రైబ్స్ మాదిరిగానే ట్రీట్ చేయాలి. ట్రైబల్ ఏరియాలో ఉన్నారు. వారిని షెడ్యూల్డు ట్రైబ్స్ మాదిరిగా చూసి on par with Scheduled Tribes they must be extended all educational help and all other concessions with regard to employment, allotment of house-sites, lands, etc. అది చేయాలని మనవి చేస్తున్నాను

[illegible] దబ్బు
1[illegible] టు స్తారు 11–10 a.m.
[illegible] న్నాను
[illegible] ఎక్కువగా
[illegible] తుర్పు
[illegible] చేవి చాలా
[illegible] ఇతర
[illegible] సెషన్స్‌తు
[illegible] బాల
వాడీలు [illegible] కుటుంబానికి
అవసరమే. ముఖ్యంగా పేదవారికి [illegible] పోయినప్పుడు
పిల్లలను బాలవాడీలలో పెట్టవలసిన అగత్యం [illegible] 27 వే గ్రామాలలో 50 శాతం
గ్రామాలలోనైనా బాలవాడీలను పెట్టి హరిజనులకు, గిరిజనులకు ఇతర పేద వర్గాల
పిల్లలకు సహాయం చేయాలని మనవిచేస్తున్నాను వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి
గారు బాలవాడీలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకువెళ్ళాలని ప్లాను వేసారు. అది
మంచిది. అందుకు వారిని అభినందిస్తున్నాను ప్రభుత్వం ఎక్కువ డబ్బు దీనికి
ఎలాట్ చేసి ఎక్కువ మంది పిల్లలకు అక్కడ ప్రొవిజను కలుగచేయాలని కోరు
తున్నాను ఎక్స్-సర్వీస్ మెన్ విషయం చెప్పి నేను ముగిస్తాను. ఇదికూడా
సాంఘిక సంక్షేమం క్రింద వస్తున్నది వీరిలో ఎక్కువమంది హరిజనులు, ఇతర
వెనుకబడిన తరగతులనుంచి వచ్చినవారై ఉంటారు. వారు ఆర్మీలో సోల్జర్సుగా పని
చేసి రిటైరైన తరువాత మనం వారికిచ్చేది ఏమిటి? ప్రభుత్వంవారికై ఉద్యోగాలు
రిజర్వ్ చేయాలి. అక్కడక్కడ భూములు కూడా ఇస్తున్నాం. కాని వారు వాటిని
అనుభవించకుండా అనేక అడ్డంకులు కలిగిస్తున్నాం. రాజకీయ బాధితుల పేరుతోనో
పెద్ద రైతు పేరుతోనో అనేక అడ్డంకులు వారికి కలుగుతున్నాయి. వారికి నివశించే
ప్రాంతంలో భూములు ఇవ్వకుండా ఎక్కడనో వంద, రెండు వందల మైళ్ళ దూరాన
భూములు ఇచ్చే పద్ధతి మానివేయాలి వారిని నిజంగా రిహాబిలిటేట్ చేయాలంటే
ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి మార్చాలి. ఒంగోలు జిల్లా నిజాం పట్టణం ఏరియాలో
సోల్జర్లకు ఇచ్చిన భూములను రాజకీయ బాధితులకు ఇచ్చారు సోల్జర్లను రీసెటిల్మెంటు
చేయడానికి బదులు అనేక చిక్కులు పెడుతున్నారు. సోల్జర్సు బోర్డు ఇచ్చిన లోన్సు
ఇప్పటికి రీపెయిర్ చేయలేదు. ఆ మొత్తాన్ని సోల్జర్సు బోర్డు తరుపున రికవర్
చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి [illegible] —అధ్యక్షా, మొన్న పార్లమెంటు ఎన్నికల నాటికి హరి
జనులు గిరిజనులు, వెనుకబడిన తరగతులు, స్త్రీల [illegible] చాలా ప్రముఖంగా
కనిపించింది [illegible] దురదృష్టవశాత్తు ఈ శాసనసభ సమావేశంలో వారి విషయాలు
వెనుకబడాయి, [illegible] సమాధానం పొందకోలేని పరిస్థితి వచ్చింది. వివరాల
లోనికి వెళ్ళవలసి [illegible] గిరిజన, వెనుకబడిన తరగతుల,
స్త్రీ శిశు [illegible] జిల్లా స్థాయిలో కలెక్టరు
అధికారిగా ఉంటున్నారు. [illegible] డిపార్టుమెంటులకు కూడా ఆయనే హెడ్‌గా

ఉండడంవల్ల ఆయన ఈ శాఖలకు న్యాయం చేయలేకపోతున్నారు. జిల్లా స్థాయిలో ఈ సంస్థలకు అనధికారులను బాధ్యులుగా చేస్తే కొంతవరకైనా వారిపై బాధ్యత, అధికారాలు ఉంచితే న్యాయం చేకూరుతుందని సూచిస్తున్నాను బడ్జెటు తీసుకుని చూస్తే, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు స్త్రీ శిశు సంక్షేమానికి మొత్తం కేటాయింపు బడ్జెటులో 2 శాతం మాత్రమే ఉంది ఇందులో వెనుకబడిన తరగతులకు 0.7 శాతం మాత్రమే వస్తుంది క్రితం సంవత్సరం 0.32 శాతం మాత్రమే ఉంది. దీనిని డబుల్ చేస్తే 0.7 ఐనది. బలహీన వర్గాలకు సంబంధించి రూరల్ హౌసింగ్ స్కీము చేస్తామని అన్నారు కాని అది ఇంతవరకు అమలుచేయ లేదు. బలహీన వర్గాలకు ప్రత్యేకమైన హౌసింగ్ కార్పరేషను పెట్టి ఐదుకోట్లు పెట్టుబడిపెడితే కమర్షియల్ బ్యాంకులనుంచి కొంత తీసుకుని షేజ్‌డ్ ప్రోగ్రామ్‌గా చేయడానికి వీలుంటుంది. బలహీన వర్గాలకు వేరే హౌసింగ్ కార్పొరేషను పెట్టాలని కోరుతున్నాను హాస్టల్సుకు సంబంధించి 174 లక్షలు కేటాయించారు. ఇందులో బట్టలకు 7 లక్షలు, భవనాలకు 16 లక్షల 25 వేలు, మిగతాది 150 76 మాత్రమే ఉంటుంది. ప్రస్తుతం ఉన్న 299 హాస్టల్సులో 1853 మందిని మెయింటేన్ చేయడానికి వీలుంటుంది తప్ప ఎక్స్‌ట్రా చేర్చుకోడానికి వీలు లేకుండా ఉంది, కాలేజి విద్యార్థులకు మనం కలుగచేసే అవకాశం 2.8 శాతం మాత్రమే ప్రీ-మెట్రిక్ వారికి మనం ఇచ్చేది 0.025 శాతం మాత్రమే. అందరికీ మనం ఒకేసారి చేయలేకపోయినప్పటికి, 1977–78 లో 50 లక్షలైనా ప్రొవైడ్ చేస్తే తప్ప మరి కొంత మందికైనా న్యాయం చేయలేనివారం అవుతాము. కనీసం ఇందుకు 50 లక్షలైనా ప్రొవైడ్ చేయాలని కోరుతున్నాను హాస్టలు భవనాలకు సంబంధించి 16.25 లక్షలు కేటాయించారు. ఈ డబ్బు 22 ప్రభుత్వ హాస్టలు భవనాలు కట్టడానికి సరిపోవచ్చును 40 శాతం లోన్‌గా తీసుకున్నప్పటికి 100 హాస్టల్సు ఐనా పెట్టకపోతే, క్రొత్త స్కూల్సు ఎట్లాగు పెట్టడంలేదు కనుక ఉన్న చోట చేరాలన్నా అందుకు అవకాశాలు కల్పించకపోతే కాదు అందుకు అదనంగా 100 హాస్టల్సు ఐనా పెట్టాలంటే అందుకు మరొక 50 లక్షలు కేటాయించాలి. 40 శాతం అందులో నుంచి వచ్చినా మిగతాది బ్యాంకులనుంచి తీసుకుని కట్టడానికి అవకాశం ఉంటుంది ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. ఇక స్కాలర్‌షిప్స్ సమస్య. 1976-77 లో 60 వేల మందికి ఇచ్చాము. 115,17 లక్షలు ఇవ్వడం జరిగింది. ఆదాయం పరిమితి రూ 3,600ల నుంచి రూ. 6,000 లకు పెంచడం జరిగింది. ఇందువల్ల మరికొంతమంది దీని క్రిందకు వస్తారు. 1977-78 లో 149.97 లక్షల కేటాయింపు జరిగింది. కొంతవరకు పెంచారు. ఐనప్పటికి ఈనాడు కాలేజీలలో 1007 6నుంచి 10వరకు లెక్కవేస్తే 4078 మంది వెనుకబడినవారికి సంబంధించి ఉన్నారు. అందరికి కాకపోయినా, 60 వేల మందికి స్కాలర్‌షిప్స్ మంజూరు చేయాలన్నా మరొక 100 లక్షలు కావాలి. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. ఇక ఆర్థికమైన సదుపాయాలు, ఎకనమిక్ సపోర్టు ప్రోగ్రామ్స్ క్రింద 1977-78 లో 60 లక్షలు కేటాయించారు ఇప్పటికే తయారై డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నవి 1.77 కోట్లు, ప్రాసెస్‌లో ఉన్నవి 1.45 కోట్లు అవసరమై ఉంది అంటే మొత్తం 2.62 కోట్లు ఇస్తే ఈనాడు సిద్ధంగా ఉన్నవాటికి ప్రాసెస్‌లో ఉన్నవాటికి

ఇవ్వడానికి వీలవుతుంది. ఈ విషయము కూడా చూడాలి సినిమా హాల్సుకు కారీలకు బస్సులకు ఇటువంటి వాటికి డబ్బు ఇచ్చే పద్ధతి మాని వేయాలి 10 వేల రూపాయలకు మించకుండా మార్జిన్ మనీ ఇచ్చి హెచ్చు మందికి ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇండ్ల స్థలాలకు సంబంధించి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని నినాదం ఇవ్వడం జరిగింది. మొట్టమొదట ఉండే పరిస్థితి ఈనాడు లేదు ఇందులో నిధుల కొరత రానివ్వకూడదు ప్రతినెలా ప్రోగ్రెసివ్ రిపోర్టులు తెప్పించి చూడాలి. చాలా రిపోర్టులు శాసనసభలోనే వస్తున్నాయి. ఇండ్ల స్థలాల కేటాయింపు చేయడమే కాని హాండోవర్ చేయడం లేదని సర్వే పూర్తి కావడం లేదని సబ్ డివిజన్లు కావడం లేదని స్టోన్స్ వేయడంలేదని మన ముందుకు వస్తున్నాయి. వీటిని త్వరగా చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గిరిజనులకు సంబంధించి వివరాలలోనికి పోకుండా ఒక విషయం చెబుతాను. గిరిజన సంక్షేమానికి సంబంధించినది కానప్పటికి చెబుతాను. గిరిజన గ్రామాన్ని ఎలక్ట్రిఫై చేస్తున్నామ కే అక్కడ ఉండే పంచాయతీ డబ్బు పే చేసే స్థితి ఉండదు వారు ఒకటి రెండు నెలల్లో మూసివేస్తున్నారు. వాటికి కావలసిన ఛార్జి ప్రభుత్వం భరించేట్లు ఉండాలి స్వంతంగా మీటరు పెట్టుకని గిరిజనుడు రు. 7 లు కట్టాలంటే భరించే పరిసితి ఉండదు అట్లా కాకుండా ఒక సింగిల్ బల్బును ఇచ్చి ఒకటి రెండో వసూలు చేసే పద్ధతి ఉండాలి. అది ఈ శాఖకు సంబంధించింది 11.20 a m
కాకపోయినా ఈ శాఖవారు దానిమీద శ్రద్ధ తీసుకొని ఎలక్ట్రిసిటీ బోర్డు తోటి ప్రభుత్వము తోటి కూడా సంప్రదించి ఈ విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవాలి గిరిజనులు గిరిజనులు కానివారు అనే సమస్య వచ్చినప్పుడు అనేక సమస్యలు వస్తున్నాయి. ఇప్పుడు బంజారాస్ ఉన్నారు వాళ్లు బ్యాక్‌వర్డు క్లాసు క్రిందికి వస్తున్నారు. వారు కూడా భూములు సాగు చేస్తూ ఉన్నారు కాని ఇప్పుడు ఉండేటటువంటి చట్టరీత్యా అవి గిరిజనుల భూములు కాబట్టి అందులో నుంచి వెళ్లగొట్టాలి. అయితే ప్రభుత్వము సింపతిటిక్‌గా ఎడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు ఇచ్చి వాళ్లను అక్కడినుంచి తొలగించకుండా ఉంటారు. కాని వాటిని పరిశీలన చేసి అసలు శాశ్వతంగానే ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండడానికి వారిని కూడా గిరిజనులలోనికి చేర్చమని — ఆ రకంగా వీరి నొకరినే కాదు, ఒక్క బంజారాస్ అనే కాదు, ఊరికే అది ఎగ్జాంపుల్‌గా చెప్పాను ఇంకా అనేకం ఉన్నాయి—వాటిని పరిశీలన చేసి వాటిని పూర్తిగా చేయాలి, తరువాత స్త్రీ సంక్షేమానికి పూర్వకంటే కొన్ని అవకాశాలు మన ప్రభుత్వం కలిగించడం జరుగుతోంది. కాని ఈనాడు కూడా పేపర్లలో చూచినా ప్రభుత్వ రంగంలో మనకు వచ్చినటువంటి యిన్‌ఫర్మేషన్ చూచినా కూడా ఎంతవరకు జరగాలో అంతవరకు ఇంకా జరగలేదు అనేది మాత్రం స్పష్టంగా మనకు తెలుస్తూనే ఉన్నది కాబట్టి ఈ స్త్రీ సంక్షేమానికి సంబంధించినంతవరకు కావలసినటువంటి నిధులు, ఈనాడు ఉండేవి చాలవు. డిపార్టుమెంటల్‌గా చూసినప్పుడు వీటిని అమలు చేయడానికి అనేక రకమైన యిబ్బందులు కూడా ఉన్నాయి. అవి మంత్రిగారికి తెలియవని కాదు. వారికి కూడా తెలుస్తూనే ఉంటాయి. అయినప్పటికీ అమలు చేయడానికి వచ్చేసరికి అనేకమైన ఆటంకాలు వస్తున్నాయి. వీటిని ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లాము. కేబినెట్

రూపములో మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లాము. కావలసినటువంటి చర్యలు తీసుకొని త్వరిత గతిని వాటిని అమలు చేయడానికి తగినటువంటి నిర్ణయాలు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, గిరిజన శాఖామాత్యులు, హరిజన శాఖామాత్యులు, వెనుకబడినవారి శాఖామాత్యులు, స్త్రీ సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తున్నాను. ఈ అన్ని గ్రాంట్సును పోయిన సంవత్సరంతో పోల్చి చూసుకున్నప్పుడు అన్నిటిలో కూడా ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి ఎక్కువ మందికి సహాయం చేయాలి అనే ఆదుర్దా యిందులో కనబడుతోంది అయినా ఈ నాడు సమస్యకు ఉన్నటువంటి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు యిది సరిపోదేమోనని నేను కూడా నా సందేహాన్ని వెలిబుచ్చుతున్నాను మరి ముఖ్యమంత్రిగారిని దానికి సంబంధించిన మంత్రులను ప్రభుత్వాన్ని వీలైనంత వరకు ఈ డబ్బును ఇంకా పెంచాలని కోరుతున్నాను. పెంచుతారని నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ఎందుకంటే పోయిన సంవత్సరం కూడా ఎసెంబ్లీ ముందు పాస్ చేసిన బడ్జెట్‌కి తరువాత రివైజ్‌డ్ దానిని చాల తేడా వచ్చింది చాల ఎక్కువ కార్యక్రమాలు చేపట్టి చాల చేస్తున్నారు పోతే ఈ ప్రభుత్వం హరిజనులకు గిరిజనులకు వెనుక బడిన పేద వారికి వారిని ఉద్ధరించడానికి కార్యక్రమాలు ఎట్లా చేపడుతుంది ఎంతవరకు చేస్తుంది అనేది మనం ఇక్కడ కూర్చుని ఏదైనా చెప్పవచ్చును. అభిప్రాయాలు వెలిబుచ్చవచ్చును కాని అల్టిమేటుగా తీర్పు చెప్పవలసింది ఆ అనుభవించే వారు ముఖ్యమంత్రిగారు, ఈ శాఖల మంత్రులు సెక్రటరీలతో అధికారులు ఎవరైనా పేద ప్రజల కొరకు వీకర్ సెక్షన్స్ కొరకు నిర్వహింపబడే కార్యక్రమాలను చిత్తశుద్ధితో పట్టుదలతో తీవ్రంగా అమలులో పెడుతున్నారు అని నేను చెబుతాను. పెట్టడంలేదని ఒకరు చెప్పవచ్చు. కాని చివరకు తీర్పు ఇవ్వవలసింది ప్రజలు. వారి తీర్పు నిన్నకాక మొన్న ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో ఇంత మూక ఉమ్మడిగా కాంగ్రెస్‌కి వోటులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఉద్ధరించడానికి బాగు పరచడానికి చాల తీవ్రముగా కృషిచేస్తుందని వారు తీర్పు ఇచ్చినారని మీ ద్వారా మిత్రులకు మనవి చేస్తున్నాను ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ తెలంగాణాలో ఉన్న లంబాడి, ఎరుకల, ఏనాది వాళ్ళను కూడా ట్రైబ్స్‌గా గుర్తించాలి. వాళ్ళకు ఆంధ్ర ప్రాంతంలో ఇచ్చినటువంటి సౌకర్యాలు ఇవ్వాలని గత 15, 20 సంవత్సరాల నుంచి ప్రయత్నం జరుగుతూ ఉంటే దానికి కేంద్ర ప్రభుత్వం మొన్ననే తెయితలచి నిర్ణయం చేయడం జరిగింది. అయినప్పటికి కూడా అది నోటిఫై కాలేదు వాళ్ళు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రభుత్వం దగ్గరకు పోతే వారు మాకు ఇంకా నోటిఫికేషన్ రాలేదు మిమ్ములను ఇంకా ట్రైబ్స్‌గా గుర్తించము అనే మాట వింటున్నారు. అందుకని మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించి వెంటనే ఈ నోటిఫికేషన్ అయ్యేట్లు వాళ్ళకు కూడా ఈ సౌకర్యాలు సమకూరేటట్లు చూడాలి. ఇది తాలూకాలలో సమర్థవంతంగా అమలు జరగాలి అంటే అక్కడ ఉండే సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సర్వీసుని సరిగా ఉపయోగించుకోవాలి. ఒకాయనను ఆఫీసర్ అని తెంతో ఆయనను

ఎస్సైన్‌మెంటు అని అనే బదులు నేను ఇంతకుముందు కూడా సూచన చేసినట్లు జిల్లాను రెండు భాగాలుగా చేసి ఇద్దరు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు ఒక్కొక్క భాగము ఇచ్చి అక్కడ ఉన్నటువంటి అన్ని కార్యక్రమాలూ కూడా ఆయన చూసేట్లు చేస్తే ఇంత కంటే ఇంకా ఎక్కువ సమర్థవంతంగా పనులు జరుగుతాయి, కార్యక్రమాలు అమలు పెట్టవచ్చు అందుకని వెంటనే ఇది చేపట్టి అట్లా ఏరియా వైజుగా ఆఫీసర్సును అప్పాయింటు చేయాలని మనవి చేస్తున్నాను. మనం వారిని బాగు పరచాలి బాగు పరచాలి అని ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిస్తే నే తప్ప వారు వేరే వర్గాలతో పోటిపడి సమానంగా రాలేదు జిల్లా స్థాయితో షెడ్యూల్డ్ కాస్టు ఫైనాన్సు కార్పొరేషన్ అని బ్యాక్‌వర్డు క్లాస్ కార్పొరేషన్ అని ట్రైబ్సుకి వ్యవసాయం చేసుకునేవాళ్ళకు ఇతర వృత్తులు చేసుకునేవారికి అందరికీ బ్యాంకుల ద్వారా అప్పులు ఇచ్చేటటువంటి కార్యక్రమం చేపట్టారు. ఇది చాల సంతోషకర మైన విషయం చాల అభినందించ తగ్గ విషయం అయితే ఇప్పుడు గిరిజన కార్పొరేషన్ తరఫున 15 కోట్ల 15 లక్షల రూపాయలు ఇంతవరకు మనం ఆంధ్ర ప్రదేశ్‌లో ఖర్చు పెట్టడం జరిగింది. బ్యాక్‌వర్డు క్లాసెసుకి కార్పొరేషన్ తరఫున 15 కోట్ల 68 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది 1,09,291 మంది హరిజనులు ఇందులో బెనిఫిట్ పొందినారు బ్యాక్‌వర్డు క్లాసెసు వారు 99,643 మంది లాభం పొందినారు, అయితే ఇంతకుముందే మిత్రులు చెప్పినట్లు దీంట్లో కొన్ని కొన్ని చోట్ల ఈ బడ్జెటును చూసి మనం సంతోషపడకుండా ఉండడానికి కారణాలు వినవస్తు న్నాయి. ఒకటి, రెండు, ముగ్గురు వ్యక్తులకు ఒక 30 40 వేలు కూడా మార్జిన్ మనీ శాంక్షన్ చేయడం జరుగుతూ ఉంది అది సబబు అయిందో కాదేమో బీద వాళ్ళకు ఎక్కువ సహాయం కలిగించాలి అంటే పెద్ద పెద్దవి కొంచెం తగ్గించుకోవాలి. ఈ ప్రభుత్వము, మంత్రులు కార్యదర్శులు జిల్లాలో ఉన్నటువంటి వెనుకబడిన కులాల వారి, హరిజన గిరిజనల యొక్క ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంలో హైదరాబాదులో 140 లక్షలు ఖర్చు పెట్టినారు. కృష్ణాలో 126 లక్షలు ఖర్చు పెట్టారు. నల్గొండలో 184 లక్షలు నెల్లూరులో 180 ఖర్చు పెట్టారు. నేను ఆ జిల్లాలో ఉన్నటువంటి అధికారులను అభినందిస్తున్నాను. కాని ఆదిలాబాదు జిల్లాలో 19 లక్షలు మాత్రమే ఖర్చు అయింది. చిత్తూరులో 34 లక్షల మాత్రమే అయింది అంటే కొంచము విచారించవలసి వస్తోంది. అట్లా ఎందుకు జరుగుతుంది? ఆ జిల్లాలలో బ్యాక్‌వర్డు క్లాసెసు పీపుల్ లేరా? గిరిజనులు లేరా. ఉంటే వాళ్ళు బాగా సౌకర్యంగా బ్రతుకుతున్నారా? వాళ్ళకు అవసరాలు లేవా. ఇందులో ఏదో ఒక పొరపాటు ఉంది. అది సరిదిద్ది అక్కడక్కడ ఉన్న జనాభా దృష్టితో ఇవి జరగాలి, ఇవి జరగాలి, లిస్టులు తయారు చేసి ఏ జిల్లాలో ఎంతెంత మంది ఉన్నారో పబ్లిష్ చేస్తే బాగుంటుంది ఇళ్ళ స్థలాలకు పోయిన సంవత్సరం 3.7 కోట్లు ఇస్తే ఈ సంవత్సరం 5 కోట్లు ఇచ్చారు. కాని ఈ స్పీడు జిల్లాలలో కనిపించడంలేదు. ఆ స్పీడు పెంచడానికి ప్రయత్నం చేయాలి వెనుక వంద రూపాయలు ఇచ్చేది ఇప్పుడు రెండు వందలు చేశారు చాల సంతోషం. ఇది సరిగా అమలు చేయడం లేదు. వారు ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నారు. అది సరిగా అమలు జరిగేటట్లు చూడాలి. ఓల్డేజి పెన్షన్‌కి ఇంతకు ముందు కలెక్టరుకి పవర్స

ఉంటే ఇప్పుడు ఆర్ డి. ఓకి ఇచ్చారు చాల సంతోషం. 15 రూపాయలను 20 కి పెంచారు. 20 కాదు దీనిని 35 చేయాలి అన్ని కార్యక్రమాలు త్వర త్వరగా జరిగేటు ఇళ్ళస్థలాలు ఇచ్చిన వారికి రెండు వందలు చొప్పున ఇచ్చి వారికి గుడిశలు వేసుకునేందుకు సహాయపడాలి. మనం హరిజన మహాసభ బ్రహ్మాండంగా జరుపుకున్నాము. ఇతర రాష్ట్రాలవారు మనల్ని అడుగుతున్నారు. మీరు ఎట్లా జరిపాలో చెప్పండి మేము కూడా జరుపుకుంటాము అని అంటున్నారు కాని అప్పుడు మూడు వందలు తీర్మానాలు చేశాము. కొన్నిటికి తరువాత కూడా కొన్ని ఉత్తర్వులు ఇచ్చే ఉంటారు ఈ ఉత్తర్వులను అన్నిటిని పుస్తక రూపంలో వేస్తామని అన్నారు. వాటిని యింకా పుస్తక రూపంలో వేయలేదు. వెంటనే వేస్తారని ఆశిస్తున్నాను. మహిళలకు సంబంధించినటువంటి కార్యక్రమాలకు పరిపడినంత డబ్బు, ఈ సమాజంలో సగభాగముగా ఉన్న ఈ మహిళల సంక్షేమానికి కేటాయించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి శంకరయ్య —అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించిన
11-30a.m. నిధులు వారి సంఖ్యకు తగినట్లుగా లేవనేది నా అభిప్రాయము. ఈ నిధులను ఎక్కువగా కేటాయించాలని ముందుగా మనవిచేస్తున్నాము యావత్తు భారతదేశములోను అలాగే మన రాష్ట్రములోను హరిజనులపైన అత్యాచారాలు జరుగుతున్న సంగతి సభవారందరికి తెలుసు భూస్వామి దగ్గర ఉన్న భూమికి హరిజనుడు పట్టా కోరినందువల్లనో వారికి ఓటు ఇవ్వలేదనో వారిపైన అత్యాచారాలు జరుపుతున్నారు. స్వరాజ్యము వచ్చి 30. సం లు అయినా హరిజనులపైన సోషల్ బాయ్‌కాట్ లాంటివి జరుగుతున్నాయి అంటే ఆశ్చర్యంగా ఉంది. నా నియోజకవర్గములో చింతలపాలెం గ్రామములో ఇప్పటికీ సాంఘిక బహిష్కరణ జరుగుతున్నది. అక్కడి బంజరు భూముల విషయము కాని, భూస్వాములు ఆక్రమించుకుని అనేక సంవత్సరముల నుంచి అనుభవిస్తున్న భూమిని కావాలని హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వారు పెట్టినందుల్ల నేమి సాంఘిక బహిష్కరణ జరుగుతున్నది. ఇప్పటికి అవి పరిష్కారము కాలేదు, వాటిని పరిష్కారము చేయవలసిన అవసరం వుంది. హౌస్ సైట్స్ విషయంలో అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి. హరిజనులు కావాలని కోరిన ప్రాంతములో హౌస్ సైట్స్ యివ్వరు. పట్టా యిస్తారు కాని భూమి స్వాధీనము చెయ్యరు సర్వే చేయించి ప్లాట్స్ పెడతారు. యిచ్చే ఏర్పాటు చేయ్యరు కొన్ని ప్రాంతాలలో పల్లపు ప్రదేశాలు యిస్తారు. మెట్ట ఏరియా యివ్వరు. ఇలాంటివి జరగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. అవార్డు పాస్ అయిన తరువాత స్టే యిస్తున్నారు. చాలా అన్యాయము. మంత్రిగారు కూడా చాల వాటిల్లో స్టేలు యిచ్చారు. ఆ స్టేలను రద్దు చేయాలి, ఇప్పటికి 10 శాతము సైట్స్ యిచ్చి వుంచారు. స్టాఫ్ చాలడము లేదని జిల్లా అధికారులు చెబుతారు. స్టాఫ్‌ని ఎక్కువ చేసి అందరికి హౌస్ సైట్స్ యిచ్చే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. బంజరు భూముల విషయం చాల అధ్వాన్న పరిస్థితిగా వుంది. మాతాలూకాలో చింతలపాలెం, తంగిల అనేక గ్రామాలు వున్నాయి, 40 సం. ల నుండి సాగు చేస్తున్నా కూడ వారికి పట్టా యివ్వకుండా వేరే వారికి యిచ్చారు, ఇప్పగుండ గ్రామములో 40 సం.ల నుంచి సాగు చేస్తున్నా వారికి యివ్వకుండా వేరే వారికి యిచ్చిన పరిస్థితి వుంది. కోటపాడులో దొంగ పట్టాలు యిస్తే కలెక్టరు గారికి రిపోర్టు యిస్తే ఆ గ్రామ కరణము

పైన ఎలాంటి చర్య తీసుకోనలేదు. హరిజన విద్యార్థులు ఏ మోతాదులో పెరుగుతున్నారో ఆ మేరకు హాస్టల్స్‌లో వారికి సీట్స్ యివ్వరము దు విద్యార్థులు హరిజన వెల్ఫేర్ ఆఫీసుచుట్టు తిరగడం కొంతమందికి హాస్టల్స్‌లో సీట్స్ రావడము, కొంతమందికి రాకపోవడం జరుగుతోంది. చదువుకొనే విద్యార్థులందరికి హాస్టల్స్‌లో సీట్స్ యిప్పించే ఏర్పాటు చేయాలి. గిరిజన ప్రాంతాలు ఎక్కడ తిరగాలన్నా చాలా అధ్వాన్న పరిస్థితిగా వుంది. రోడ్స్ వేయవలసిన అవసరం వుంది ఫెడరేషన్స్ వున్నాయి. అవి సరిగా పని చేయడం లేదు. హరిజనులు, వెనుకబడిన వర్గాలవారు పిటిషన్స్ పెట్టుకొంటారు, పిటిషను పెట్టుకొన్నపుడు వెంటనే చెక్ అప్ చేసి పరిష్కారము చేయాలని ఆదేశాలివ్వాలని మనవి చేస్తున్నాను

శ్రీమతి టి. ఇ. యస్. ఆనందాబాయి (గన్నవరం) – అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు కొంతవరకు పని చేసినదని చెప్పకతప్పదు. చేయవలసిన కార్యక్రమాలు చాల వున్నాయి. ఈ డిపార్టుమెంటుకు కావలసిన డబ్బును మనము యివ్వలేకపోతున్నాము. ప్లానింగ్ కమిషన్ యిచ్చిన డైరక్షన్ ప్రకారము ప్రతి డిపార్టుమెంటు నుంచి కొంత ఫండ్ ఇయర్‌మార్క్ చేసి ఆ డబ్బు అంతా సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకి పూల్ చేయాలని వుంది. అది కరెక్టుగా పూల్ చేస్తున్నట్లు లేదు ఇక్కడ. ప్రతి డిపార్టుమెంటు నుంచి సోషల్ వెల్‌ఫేర్‌కి డబ్బు అందడములేదనేది అర్థమవుతున్నది. అన్ని డిపార్టుమెంట్సు నుంచి పూల్ అయినపుడే దీనికి రావలసిన ఫండ్స్ వస్తాయి. అనవసరముగా ఖర్చు పెడుతున్న డబ్బుకూడ ఈ సోషల్ వెల్‌ఫేర్‌కి పూల్ చేస్తే మనము అనుకొన్న కార్యక్రమాలు అమలుచేసుకొనడానికి అవకాశము వుంటుంది. షెడ్యూల్ కులాలవారికి యింత చేస్తున్నాము, వెనుకబడిన తరగతులవారికి యింత చేస్తున్నామని కాగితాల పైనే చెప్పుకొనడం జరుగుతోంది? సర్వీసెస్‌లో మనము షెడ్యూల్ కులాలవారికి 15 శాతము రిజర్వేషన్ యిస్తున్నాము. పంజాబులో 25 శాతము ఇస్తున్నారు ప్రమోషన్స్‌లో కూడ దీనిని అమలు చేసిననాడు వారికి సహాయము చేసినట్లు అవుతుంది. బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌వారికి నామమాత్రంగా రిజర్వేషన్ అంటున్నాము కాని అమలు చేస్తున్నట్లుగా కన్పించడము లేదు. స్టాఫ్ తక్కువగా వున్నారు. జిల్లాలలో డెప్యూటీ కమీషనర్ లెవెల్‌లో వుండాలి ప్రతి డిపార్టుమెంటులో రిజర్వేషన్ అమలు చేస్తున్నారా లేదా అని చూడవలసిన బాధ్యత వారిపైన వుంటుంది. కార్పొరేషన్స్‌లో రిజర్వేషన్స్ అబ్జర్వ్ చేస్తున్నట్లు కన్పించదు. మేము అక్కడకు వెడితే షెడ్యూలు కులాలవారు ఎక్కువగా కన్పించరు. అందువల్ల కార్పొరేషన్స్‌లో కూడ షెడ్యూలు కులాలవారికి, బ్యాక్‌వర్డ్ క్లాసెసువారికి రిజర్వేషన్ ఖచ్చితముగా అమలు జరిగేటట్లు చూడాలి. రిక్రూట్‌మెంటు లెవెలులో చేస్తున్నారు. కాని హయ్యర్ లెవెలులోకి వెళ్ళడానికి అవకాశము లేకపోయినందువల్ల వారికి అన్యాయము జరుగుతోంది. పైన వున్న ఇతర వర్గాల అధికారులు వీరికి ఏ విధమైన చేయూత యివ్వకుండా అణగ ద్రొక్కడానికి ప్రయత్నము చేస్తున్నారు. వీరికి జరిగే అన్యాయాలను సరిచేయవలసిన అవసరము వుందని మనవిచేస్తున్నాను. హరిజన చేరీస్ వున్నాయి. పంచాయతీలు గాని, పంచాయతీ సమితులు గాని ఆ చేరీలలో రోడ్స్ వేయాలంటారు, కాని వారు వేయరు. లావేటరీ సౌకర్యాలు కలుగచేయరు. ఆడవారు చాల యిబ్బందులు

పడుతున్నారు. అందువల్ల లావేటరీ సౌకర్యాలను కలుగచేయాలని మనవిచేస్తున్నాను. ఎక్స్ సర్వీస్‌మన్ వున్నారు, వారికి కొంత డబ్బు కేటాయించాము. వారికి ఒక కార్పొరేషన్ లేదు. సరియైన విధానము లేదు. ఒక కార్పొరేషన్‌ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి యిచ్చిన డబ్బు తక్కువగా వుంది. 40 శాతము జనాభా వుంటే ఒక లక్ష రూపాయలో, ఒక కోటి రూపాయలో కేటాయిస్తే ఏమి సరిపోతుంది, వారి కళ్ల నీరు తుడవడానికి చేస్తున్నామా ? లేక వారి సంక్షేమాన్ని కాంక్షించి చేస్తున్నామా అనేది చూడవలసిన అవసరము వుంది. గ్రూపు సి లో హరిజన్ కన్వర్టెడ్ క్రిస్టియన్స్ వున్నారు. వారు కేవలము ఉద్యోగం మీద ఆధారపడాలి. వారికి 1 శాతం రిజర్వేషను అంటే మిగతావారు ఏమి కావాలి ? వీరందరిని ఎప్పుడు బాగు చేస్తాము ? కర్నాటకలో బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి కలుగ చేసిన ఫెసిలిటీస్‌ని ఇక్కడ కూడా బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి యిస్తే వారందరూ సంతోషిస్తారు.

10-4 a.m. ఐ.ఏ.ఎస్. పరీక్షలకు, సెంట్రల్ సర్వీసెసుకు షెడ్యూల్డు కాస్టువారికి, బ్యాక్‌వర్డు క్లాసెసు వారికి కోచింగ్ ఇవ్వడానికి కొన్ని ఏర్పాట్లుచేశారు. వాటికి కావలసిన డబ్బు ప్రొవైడ్ చేయలేకపోతే పిల్లలకు ఎలా ఉపయోగపడుతుంది ? అధ్యక్షా, నాకు ఇచ్చిన సమయం తక్కువగా కనుక క్లుప్తంగా అన్ని డిమాండులమీద మాట్లాడుతాను. వుమెన్ డిపార్టుమెంటు వ్యవహారంచూస్తే ఎక్కడున్నావు గొంగళి అంటే వేసిన చోటనే ఉన్నాను అన్నట్లుగా వుంది ఏమీ అభివృద్ధి జరగడం లేదు కేటాయించి డబ్బు పట్టు చీరలు కట్టుకున్న ఆడవారికే ఉపయోగపడుతున్నది కాని గడ్డి కోసుకు బ్రతికే వారికి. మారుమూల గ్రామాలలో వుండేవారికి ఉపయోగ పడటంలేదు. ఎస్. సి. బి. సి వారికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగటం లేదు. చైల్డు హోమ్స్, సర్వీసెసు హోమ్సు, వొకేషనల్ ట్రైనింగు స్కూల్సు టీచింగ్ ట్రైనింగ్ స్కూల్సు వారికి ఏర్పాటు చేయాలి. 52 పర్సెంటు స్త్రీ జనాభా గల ఈ రాష్ట్రంలో, ఆడవారు కూడా సంపాదిస్తే కాని సంసారాలు గడవని ఈ రోజుల్లో ఆడవారు కూడా సంపాదించటానికి వీలుగా వారికి ప్రత్యేకంగా టెక్నికలు ఎడ్యుకేషన్ నేర్చుకునే అవకాశాలు కలుగచేయాలి.

ఇక, హ్యాండీకాప్డు పిల్లల గురించి చెప్పవలసింది, పదివేల మంది హ్యాండీకాప్డు పిల్లలు వున్నారు. వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుండి డెఫ్ అండ్ డమ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు తరలిస్తే తప్ప లేకపోతే అభివృద్ధి జరగదు. స్టేట్ కౌన్సిలు ఆఫ్ చైల్డు వెల్ఫేరుకు కేంద్రం ఇచ్చే డబ్బును రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం లేదు. ఇతర రాష్ట్రాల వారు ఆ డబ్బును తీసుకుంటున్నారు. షెడ్యూల్డు కాస్టు వారికి ఇస్తామన్న లీగల్ ఎయిడ్ వారికి ఉపయోగపడటం లేదు. వారికి కావలసిన లీగల్ ఎయిడ్ సక్రమంగా వారికి లభించేటట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు) :—అధ్యక్షా, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు ఈ సంక్షేమ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన పద్దులను బలపరుస్తూ నేను ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. కాంగ్రెసు తన పరిపాలనలో గిరిజన ప్రాంతాలలో అనేక కార్యక్రమాలు చేసినది. అయినా ఇంకా చేయవలసిన

కార్యక్రమాలు చాలా వున్నాయి ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో కమ్యూనికేషన్స్ చాలా అభివృద్ధి కావలసివుంది. రోడ్డు సైడ్ ప్రాంతాలలో డెవలప్‌మెంట్ జరిగినా మారుమూల ప్రాంతాలలో కమ్యూనికేషన్స్ సౌకర్యాలు లేవు దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం 7 వర్కుంటు ప్రాజెక్టులు పెట్టటం జరిగింది కాని రోడ్డు లేని ప్రాంతాలలో ఆ కార్యక్రమాలు అమలు జరగడం కష్టంగా వుంది. కనుక ముందుగా గిరిజన ప్రాంతాలలో రోడ్ల సౌకర్యర కలిగించాలని మనవి చేస్తున్నాను

ఇక విద్యా విషయం చూస్తే ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ ఏర్పాటు చేస్తున్నది. అయినా వాటిలోనూ లోపాలు వున్నాయి. చాలా చోట్ల వసతి గృహాలు లేవు. హాస్టల్ సౌకర్యాలు కూడా చాలాచోట్ల లేవు. ఈ బడ్జెటులో 90 ఆశ్రమ పాఠశాలలు, 140 హాస్టల్ భవనాలు నిర్మించబడ్డాయని చెప్పారు. 200 ఆశ్రమ స్కూల్స్, 180 హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయవలసి వుంది, కాని ఈ సంవత్సరం బడ్జెటులో 36 ఆశ్రమ స్కూల్స్, 21 హాస్టల్స్‌కు మాత్రమే ప్రొవిజన్ చూపారు. గిరిజన ప్రాంతాలలో ఎడ్యుకేషన్ వుంటే తప్ప పిల్లలు చేరరు దీనికి ప్రభుత్వం ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక, ట్రైబల్ ఏరియాలో వైద్య సౌకర్యాలు ఎక్కువ చేయవలసిన వుంది. నా నియోజకవర్గంలో ఆరు సమితులు వున్నాయి 14 డాక్టరు పోస్టులు వున్నాయి నాలుగు పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆ పోస్టులు నింపి గిరిజనులకు వైద్య సదుపాయాలు ఎక్కువగా చేయాలని కోరుతున్నాను.

గిరిజనుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేయబడిన గిరిజన కార్పొరేషన్‌లో దారుణమైన విషయాలు జరుగుతున్నాయి. గిరిజనులకు అవసరమైన వస్తువులు, చౌకధరలకు, సరైన తూకంతో, వారికి సప్లయిచేయాలనే ఉద్దేశంతో ఆ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడినా దానికి వ్యతిరేకంగా అది పని చేస్తున్నది విశాఖపట్టణం జిల్లాలో పాడేరు వుంది నేను గిరిజన ప్రాంతం నుండి వచ్చిన వాడను కనుక నాకు ఎక్కువ అనుభవం వుంది. గిరిజన ప్రాంతాలలో కొండ చీపురు, చింతపండు, అడ్డఆకులు గిరిజనులు ఫారెస్టులో నుండి తెచ్చి అమ్ముతూ వుంటారు. ఇవి ఆయా సీజన్స్‌లో మాత్రమే లభిస్తాయి కాని ఎప్పుడూ లభించవు. కాని వారికి న్యాయమైన రేట్లు ఇచ్చి కొనడం లేదు: ఈ సంవత్సరం అడ్డ ఆకు కె. జి పది పైసలకు కొంటున్నారు. ఒక మనిషి రోజుకు కావిడి వేసుకొని 25,30 కె జి.ల అడ్డ ఆకు మాత్రమే తేగలడు, కె. జి. కి పది పైసలు మాత్రమే ఇచ్చి వారి నుండి కొనడం అన్యాయం. 20 పైసలు అయినా ఇచ్చి కొనేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను గిరిజనులు అమ్మే వస్తువులకు సరైన రేటు ఇచ్చే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

గిరిజన ప్రజలకు ఉద్యోగాలు వుండవు వారికి దొరకడం లేదు ఈ సంవత్సరము గిరిజన కార్పొరేషనులో ఎంతమందికి ఎంప్లాయిమెంటు యిచ్చారు ? అందులో గిరిజనులు ఎంతమంది వున్నారు ? సొసైటీ మొత్తములో గిరిజన

ఎంప్లాయిస్ ఎంతమంది వున్నారు అనేది మంత్రిగారు తెలపాలి. కమర్షియల్ మేనేజరు
11-50 a. m. అని 15, 16 వందల జీతముతో పెట్టారు, కారు, పెట్రోలు, టి. ఎ., డి. ఎ. యివి అన్నీ కలుపుకుంటే నెలకు మూడు వేల వరకు ఆయన మీద ఖర్చు అవుతుంది. ఆయన చేసే డ్యూటీ ఏమిటి ? క్రయవిక్రయ విషయములో గిరిజనులకు న్యాయం చేయవలసిన బాధ్యత ఆయనపైన వుందా లేదా ? అటువంటి కమర్షియల్ మేనేజరు పోస్టు వున్నప్పుడు గత సంవత్సరము రు. 16 లక్షల లాస్ ఎలా వచ్చింది? గిరిజనుల నుండి అంత తక్కువ ధరలకు కొన్నప్పటికి లాస్ రావడం చాలా అన్యాయంగా వుంది, మోసం వుంది. గిరిజన కార్పొరేషనులో చాలా దారుణాలు జరుగుతున్నవి, ఒకటిరెండు సంవత్సరాలుగా అక్కడ వున్నటువంటి వెహికల్సు, జీప్సు, లారీలు, ట్రక్కులు ఏ విధంగా కొన్నారో అర్థం కావడం లేదు, అన్నీ వున్నప్పటికి గిరిజన ప్రాంతములో వున్నటువంటి మైనరు ప్రొడ్యూస్‌ను స్టాక్ చేసి ట్రాన్స్‌పోర్టు చేయకుండా వుంచడం వల్ల చాలా నష్టంపాలు అవుతున్నది, గత సంవత్సరము, సెక్రటరీ, ట్రయిబల్ వెల్ఫేరు ఆ విషయాలు చూచి చాలా విచారించారు, కొన్ని లక్షల విలువ గల అడ్డాకుల్సు బాడిదలో పోసిన వచ్చిరువలే అయిపోయినవి, యీ అన్యాయం ఏమిటి ? అటు ట్రయిబల్సు బాగుపడలేదు యిటు సొసైటీ బాగు పడలేదు మధ్యలో వున్న ఎంప్లాయిస్ బాగుపడుతున్నారు, దురదృష్టకరమైన విషయం, మాడుగుల సొసైటీ విచిత్రం చెబుతాను. సంవత్సరము కాలేదు. పార్వతీశం అనే ఆయనను మేనేజరుగా వేశారు. వేలు, లక్షలు సంపాదించి వుంటాడు, తనకు సంబంధించిన వారినే డి ఆర్. డిపోస్‌లో సేల్సుమెన్‌గా అలాగే తనకు సంబంధించినవారినే పర్చేజింగ్ ఏజంట్సుగా వేసుకోవడం జరిగింది, తన యిష్టము వచ్చినట్లు దొంగ లెక్కలు వ్రాయడం కొన్ని వేల రూపాయలు తినడం జరిగింది, అటు ట్రైబల్సును యిటు ప్రభుత్వాన్ని మోసం చేసి మధ్యలో ఎంప్లాయిసు బాగుపడుతున్నారు. డి.జి ఎం. గారిని వారం పది రోజుల క్రితం కలసి ఏమిటీ యీ అన్యాయం అని అడిగాను, గిరిజనాభివృద్ధి కొరకు అనేక లక్షలు ఖర్చు పెడుతున్నారు, కాని వారు బాగుపడడం లేదు మధ్యలో ఎంప్లాయీను తినివేస్తున్నారు, ఈ విషయాలు పరిశీలించి దయచేసి మంత్రిగారు రిప్లయి యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి భూపతి (నేరెళ్ళ) :—అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గాంధీజీ ఆ స్వాతంత్ర్యం అనే జ్యోతిని హరిజనవాడలకు తీసుకువెళ్ళాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గాంధీజీ యొక్క ఆదేశాన్ని ఎంతో మంది నాయకులు హరిజన ప్రాంతాలలో పర్యటించి చెప్పారు. వారికి వుండేటటువంటి యిబ్బందులను వుద్రేకంగా చెప్పడం ప్రభుత్వాన్ని విమర్శించడంలాంటి పనులు చేసి అలాంటి మాటలు ఆ నాయకులు మాట్లాడి ఎంతోమంది నాయకులు అయినారు, ఆర్థికంగా బాగుపడ్డారు, అన్ని రంగాలలో ముందుకు వచ్చారు, కాని హరిజనులు మాత్రం ఏమి బాగుపడలేదు, యీ సంవత్సరము చాలా కోట్లు హరిజనుల సాంఘిక సంక్షేమానికి మంత్రిగారు కేటాయించి నందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ సంవత్సరమే గాదు, గత ముప్పది సంవత్సరాల నుండి ఎన్నో కోట్లు ప్రతి సంవత్సరము కేటాయిస్తున్నారు. యీ కేటాయించిన కోట్ల రూపాయలను రాష్ట్రములోని హరిజనుల సంఖ్యచేత భాగించి [illegible] పెట్టవలసి వుంది. ఏ హరిజనుడు కూడా పేదవాడు, తిండి లేనివాడు,

భూమి లేనివాడు, యిల్లులేనివాడుగా వుండడానికి అసలు వీలులేదు. ఇంత డబ్బు ఏమైంది? 30 సంవత్సరాలుగా ఆ డబ్బు హరిజనులకు చేరిందా అనే అనుమానం రాకతప్పదు. ప్రతి సంవత్సరము కేటాయించే డబ్బులో 40 శాతం కంటే ఎక్కువ హరిజనులకు చెందడం లేదు, మిగతా 60 శాతం ఖచ్చితంగా దుర్వినియోగం అవుతుందని చెప్పడములో అతిశయోక్తి లేదు, హరిజనులకు కేటాయించిన డబ్బును–ఎవరైతే హరిజన సోదరులు ఆర్థికంగా ముందుకు వచ్చారో, డబ్బు ఖర్చుపెట్టి ఆఫీసుల చుట్టు తిరిగి అప్లికేషన్సు వ్రాయించే శక్తి వుందో, తాలూకా డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సు తిరుగగలరో–వారే పొందడం జరిగింది మారుమూల గ్రామాలలో వున్న వారికి డబ్బుతో సంబంధంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 90 శాతం ప్రభుత్వం కేటాయించిన డబ్బు హరిజనులకు చెందలేదని చెప్పడములో అతిశయోక్తి లేదు, అటువంటి పథకాలు వేయడం కంటే–అప్లికేషను పెట్టుకోండి, బి డి. ఓ కు, లేకపోతే వారి సంతకం పెడితే డబ్బు వస్తుంది వీరు సంతకం పెడితే డబ్బు వస్తుందని చెప్పి హరిజనులను అటు యిటు త్రిప్పే పథకాలను రద్దు చేసి మారుమూల గ్రామాలకు వెళ్ళి వారి తలపులు తట్టి, మీకు ప్రభుత్వం యీ డబ్బు యిచ్చింది. యీ డబ్బుతో మీరు భూమి కొనుక్కుంటారా, లేక వేరే అవసరాలకు సద్వినియోగం చేసుకుంటారా అని అడిగి డబ్బు యిచ్చే పథకాలను చేపడితే తప్ప లాభంలేదు. ఉదాహరణకు చెప్పాలంటే హరిజనులకు హౌస్ సైట్స్ ప్రోగ్రాం ఏమాత్రం సక్సెస్ కాలేదని చెబుతున్నాను. మంత్రిగారు, మా జిల్లాలో వారి యిష్టంవచ్చిన పది గ్రామాలను సెలక్టు చేయమనండి, తెలుస్తుంది. సర్టిఫికేట్సు యిచ్చారు, పొసెషన్ లేదు, 6 సంవత్సరాల క్రింద సర్టిఫికేట్సు యిస్తే యీనాడు భూస్వాములు దున్నివేస్తున్నారు. అన్యాయాలు జరుగుతున్నాయి పట్టించుకునే అధికారులు లేరు, అధికారులకు సహకరించే ఆలోచన లేదు, పోతే పార్లమెంటు ఎలక్షన్స్‌లో జనతా పార్టీకి మంచి మెజారిటీ వచ్చింది. ఫర్వాలేదు ప్రజల యొక్క తీర్మానాన్ని తప్పకుండా ఆమోదించవలసిందే, కాని యీ పార్టీ వచ్చిన తరువాత నాయకులు ఎవరు కూడ హరిజనుల గురించి యింత వరకు ఒక మాట మాట్లాడిందిలేదు హరిజన సంక్షేమం గురించి చెప్పింది లెదు, ఏ జనతా నాయకుడు కూడ హరిజనులకు యిలాంటి సౌకర్యాలు చేస్తామని చెప్పింది లేదు వారు ప్రభుత్వం చేపట్టిన తరువాత ఎన్నో ఎట్రాసిటీస్ హరిజనులపైన జరిగినవి. అంతేగాదు, మన గవర్నరు శారదా ముఖర్జీగారు ఒక సమావేశములో ఉపన్యాసం చేస్తూ, భూస్వాములకు యిబ్బంది కలిగేటటువంటి చట్టాలు చేయకూడదు. భూసంస్కరణల పద్ధతి మంచిదిగాదు. తరతరాలుగా వున్నవారి భూములను లాక్కోవడం మంచిది కాదని చెప్పడంవల్ల యీ పార్టీయొక్క ఆశయం, అభిప్రాయాలను చూస్తూ వుంటే హరిజనులను వంద సంవత్సరాలు వెనక్కు తీసుకువెడుతారనే అభిప్రాయం రాక తప్పదు. హరిజనుల సంక్షేమానికి తప్పకుండా తోడ్పడండి అనే అభిప్రాయముతో వారిని కోరక తప్పదంలేదు ఇక అస్పృశ్యత గురించి ఎన్నో చట్టాలు 12-00Noon వస్తున్నాయి కాని ఏమాత్రం లాభదాయకంగా లేవు ఈ అస్పృశ్యతను దేవాలయాలలోకి ప్రవేశింప జేయడంద్వారా కాని బంతిభోజనాలతో కాని నిర్మూలించలేము. హరిజనులను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకొనిరావాలి. వారికి వున్నటువంటి కష్టాలను, ఆర్థిక ఇబ్బందులను అన్నింటికి దూరం చేస్తే దానంతట అదే ఈ అస్పృశ్యత దూరం అవుతుందని మనవిచేస్తున్నాను. ఈ హరిజనులపట్ల

గ్రామాలలో ఏన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. ఈనాడు గ్రామాలలో గవర్నమెంటు భూములు ఉన్నాయి అక్కడున్నటువంటి గ్రామ యజమాని ఒక హరిజనుని దగ్గర ఒక వెయ్యి రూపాయలు తీసుకొని దానిని దున్నుకోమని చెబుతాడు. అప్పుడు ఆ హరిజనుడు తన శాయశక్తులా కృషి చేసి ఒక రెండు సంవత్సరాలలో దానిని చక్కగా డెవలప్ చేసుకుంటాడు అప్పుడు ఆ గ్రామ అధికారి ఇంకొకతని దగ్గర వెయ్యి రూపాయలు తీసుకొని ఆ భూమినే దున్నుకోమని చెబుతాడు ఈవిధంగా హరిజనుల మీద ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. హరిజనులు అభివృద్ధిలోకి రాకుండా ఎన్నో అడ్డంకులను సృష్టిస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని వారి అభ్యున్నతికి గట్టిగా కృషి చేయాలని మనవిచేస్తూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

కుమారి ఎమ్ కమలమ్మ (నక్రేకల్).—అధ్యక్షా, సోషల్ వెల్ఫేరు డిమాండును, ట్రయిబల్ వెల్ఫేరు డిమాండును, ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు డిమాండును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలను చేయదలచుకున్నాను మన ఆంధ్ర రాష్ట్రంలో 5 కోట్ల జనాభా ఉంది ఈ బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు, ఉమెన్ వెల్ఫేరు, సోషల్ వెల్ఫేరు వీటికి ప్లాను క్రింద కాని నాన్ ప్లాను క్రింద కాని మొత్తం 45 కోట్లు కేటాయించారు. అయితే మన జనాభాలో 65% బ్యాక్‌వర్డు క్లాసెస్‌వారు, ఇతర కాస్టువారు ఉన్నారు. అటువంటివారికి 45 కోట్లు ఇచ్చారు ఈ డబ్బును గిరిజనులకు, హరిజనులకు, వెనుకబడిన కులాలవారికి పంచినప్పుడు ఎంత వస్తుంది? ఈ రకంగా డబ్బు ఇస్తేవారు ఎప్పుడు ఆర్థికంగా బాగుపడతారు. ఎప్పటికి సాంఘిక న్యాయం జరుగుతుందని ప్రభుత్వం అన్ని రకాలుగాను సహాయం చేస్తున్నది కాని అది వారికి సక్రమంగా అందడం లేదని మనవిచేస్తున్నాను మనకు బ్యాక్‌వర్డు క్లాసెసు కార్పొరేషను, ఉమెన్ వెల్ఫేరు కార్పొరేషనులను ఏర్పాటు చేసారు. అయితే వారికి 20% మార్జిన్ మనీ ఇస్తున్నాము ఆ తరువాత బ్యాంకులకు వెళ్లమని చెబుతున్నాము. వారు బ్యాంకులకు వెళ్లితే ఒక రెండు వేలు ఇస్తారు. ఆ వ్యక్తి సుమారు 300, 400 రూ. లు ఖర్చు పెట్టుకోవలసి వస్తున్నది. బ్యాంకుల వారు 5 మైళ్ళ లోపల ఉండేవారికి అప్పులు ఇస్తాము అంటున్నారు అందుచేత కొంచెము దూరంగా ఉన్నటువంటి వారికి ఇబ్బందిగా ఉంటున్నది. వీరికి అప్పుగా ఇచ్చే ఒక వేయి, రెండు వేల రూపాయలలో 300, 400 రు లు ఖర్చు పెట్టుకోవలసి వస్తున్నది. అతనికి పూర్తిగా చేతికి అందడం లేదు. కాని అతను మరల చెల్లించేటప్పుడు పూర్తిగా చెల్లించ వలసి వస్తున్నది. కాబట్టి ప్రభుత్వం ఒక పని చేస్తే బాగుంటుంది. బ్యాంకు నుంచి ఇచ్చే డబ్బు ప్రభుత్వమే అస్యూరెన్సు తీసుకొని వారికి అప్పు ఇచ్చేటట్లు చూస్తే బాగుంటుంది. మనం ఒక బిల్లు పాస్ చేసాము. ఇచ్చినటువంటి అప్పులు వసూలు చేయడానికి రువిన్యూ వారికి అధికారం ఇస్తూ ఒక బిల్లు పాస్ చేసాము చాలా సంతోషం. వారే అప్పులు వసూలు చేస్తారు. పోయిన నవంబరులో గవర్నరుగారు మా ప్రాంతానికి వచ్చారు అప్పుడు కొన్ని వేల రూపాయలు శాంక్షను చేసారు. ఆ కాగితములు వారిచేత అధికార్లు పంచిపెట్టించారు కాని వారికి ఇంతవరకు ఆ డబ్బు అందలేదు. వారు బర్రెలు, గొర్రెలు తెచ్చుకోనుటకు ఇంత వరకూ అందలేదు. మంత్రులు, ముఖ్యమంత్రి వచ్చినప్పుడు అధికారులు చాలా పెద్దగా సర్టిఫికేట్లు ఇస్తున్నారు. కాని అవి వారికి చేరడం లేదు, ఇచ్చట అధికారులు చేయవలసిన

దానిపై గురించి ప్లాను వేస్తున్నారు. హరిజనుల హౌస్ సైట్సుకు 10 కోట్ల రూ.లు ఇచ్చాము. ఇళ్లు కట్టించాము. ఒక్కొక్క ఇంటి మీద 1800 రూ.లు ఖర్చు పెట్టాము. ఆ కట్టిన ఇళ్లలో ముగ్గురు, నలుగురుకన్నా ఎక్కువ మంది ఉండడానికి వీలుకాదు. ఈనాడు గ్రామాలలో చాలా మంది తెలివితేటలు గలవారు ఉన్నారు అందుచేత ఏ ప్లాను వేసేప్పుడైనా పబ్లిక్ రిప్రజంటేషన్సు తీసుకొని చేస్తే బాగుంటుంది. ఆఫీసర్సు దానిని గురించి ఆలోచించాలి అలాగ చేయకుండా ఉండడంవల్ల ఆ ప్లాను చివరకు పనికి రాకుండా పోతున్నది. అలాగ పబ్లిక్ రిప్రజంటేషన్సు తీసుకుంటే గ్రామాలలో ఉన్నటువంటి కష్టసుఖాలు చెప్పడానికి వీలు ఉంటుంది. నేను ఇప్పుడు కొన్ని గ్రామాల పేర్లు చెబుతాను. వాటి గురించి వెరిఫై చేయించాలని కోరుతున్నాను. పోయిన నవంబరులో గవర్నరుగారు వచ్చి నప్పుడు కలిమెర అను గ్రామంలో హౌసు సైట్సు సర్టిఫికేట్సు ఇచ్చి అప్పుడే తీసివేసుకున్నారు కాని ఇంతవరకు ఆ లాండు ఇవ్వలేదు ఇంకొక చోట 2 ఎకరాలు ఉన్న హరిజనుని భూమి 1/2 ఎకరం ఉన్న హరిజనుని భూమి—చందంపల్లి అనే గ్రామంలో బలవంతంగా కొన్నారు నాకు ఇంక ఏమీ భూమి లేదు, ఇది ఇళ్లకు ఇస్తే నేను ఏమి చేయాలి, మీరు ఇచ్చే డబ్బు 900రూ. లే అని వారు మొర పెట్టుకున్నా వరే వినకుండా తలమీద రుద్ది వారి దగ్గర కొన్నారు. ఈ విషయం సోషల్ వెల్ఫేర్ సెక్రటరీగారి దృష్టికి, చీఫ్ మినిస్టరుగారి దృష్టికి తీసుకొని వెళ్లాను. అయినా దానిని ఇంతవరకు ఇన్వెస్టిగేషను చేయించ లేదు కాబట్టి ఆ విషయం గురించి ప్రభుత్వం చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. చెరుకుపల్లిలో ఒక వ్యవహారం జరిగింది రెండు సంవత్సరాలు తరువాత కోర్టులో డెసిషను అయింది. హరిజనులు గెలిచారు. దానిని సెక్రటరీగారు ఇన్వెస్టిగేషను చేసి అతను ఫ్రీగా ఇచ్చారు కాబట్టి తీసుకున్నాము అన్నారు, ఆ ప్రక్కనే ఉన్న భూమిని కూడా లాండు లార్డు ప్రభుత్వం నుంచి ఫ్రీగా తీసుకున్నారు. ఇంకొక చోట 6 ఎకరాలు ఫ్రీగా ఇస్తాను అంటే శంకరన్‌గారు బాగుంది అనుకున్నారు. ఆఫీసర్సు చెప్పినదే వేద వాక్యం అనుకుంటే సరిపోదు ఆఫీసర్సులో కొంతమంది మంచివాళ్లు ఉన్నారు. కష్టపడి పనిచేసేవారు ఉన్నారు. పబ్లిక్ రిప్రజంటేషన్సు వినడానికి ప్రభుత్వం, మంత్రులు, ఆఫీసర్సు సిద్ధంగా ఉండాలి. మిర్యాలగూడలో కొండ్రకొనను అనే గ్రామంలో 6 సంవత్సరాల క్రింతం హరిజనుల భూమి కొన్నారు, డబ్బు కట్టారు. ఇప్పుడు దాని మీద లాండులార్డ్సు ఉన్నారు. ప్రభుత్వం చాలా బాగా పని చేస్తున్నది. కాని ఇంప్లిమెంటేషనులోకి వచ్చేప్పటికి కష్టసాధ్యం అవుతున్నది. బ్యాక్‌వర్డు క్లాసెసుకు అప్పుడు 5 కోట్లు మాత్రమే ఇచ్చారు. మొన్న ముఖ్యమంత్రిగారిని అడిగితే 1½ కోట్లు మళ్ళీ ఇచ్చారు. 65 జనాభా ఉన్నటువంటి బ్యాక్‌వర్డు క్లాసెసు ఇతర కులాలవారికి విద్యను ఇవ్వాలి, ఎకనామికల్‌గా వారిని డెవలప్ చేయాలి. అప్పుడే అస్పృశ్యత లన్నీ తొలగిపోతాయి వారు ఆర్థికంగా డెవలప్ అయితేనే ఈ అస్పృశ్యత తొలగుతుంది. కాబట్టి ఆ కార్యక్రమాలు కొంచెము చురుకుగా చేయాలి. డిశంబరులోగా ఈ ఇళ్ల స్థలాలు ఇచ్చేట్లు చూడాలి. స్త్రీ సంక్షే మానికి ఇది మరీ తక్కువ. 55% అంటే స్త్రీ సంక్షేమానికి మేము ఇంత మంది ఉండగా 1 కోటి 96 లక్షలు రూ.లు ఎట్లా సరిపోతుంది. ఇది కాకుండా

12-10 p m ప్రతి బ్లాకులో బాలవిహార్‌లు ఒకటి చేస్తూఉండాలి. 15 ఏళ్ల క్రితం పంచాయితీరాజ్ ఏర్పడినప్పుడు మనం గ్రామ సేవికలను, ముఖ్య సేవికలను ఏర్పాటు చేశాము. వాళ్లు గ్రామాలలో అభివృద్ధికి కుట్టుపని, స్మోక్‌లెస్ చుల్లాలు చేస్తున్నారు. మనం ఇంతవరకు టార్గెట్‌లో చూస్తే ఏవరి ఇళ్ళలో స్మోక్‌లెసు చుల్లాలు లేవు. చదువుకొన్న వాళ్ళ ఇళ్ళలోనే ఈ స్మోక్‌లెసు చుల్లాలు ఉన్నాయి. ఈ పద్ధతిలో కొంత మార్చి బాక్‌వర్డు వారికేగాని, వెనుకబడ్డ లేడీసుకే గాని ఎలక్ట్రానిక్ కంపోనెంట్సుతో ఒక ఇండస్ట్రీ పెట్టి ఆ వస్తువులు బజారులో అమ్ముడుపోయే వసతి కల్పించినట్లయితే స్త్రీలు కూడా ఏకనమిక్‌గా డెవలప్ అయి, తన పిల్లలను తాను రక్షించుకోడానికి అవకాశం ఉంటుంది. అట్లాగే గిరిజనుల విషయం వచ్చినప్పుడు తెలంగాణాలో వారందరిని గిరిజనులుగా ట్రీట్ చేయలేదు. జి.ఓ. పాసు అయింది కాని అది ఏప్పుడు వస్తుందో తెలియడం లేదు. బాక్‌వర్డు క్లాసెసుకు 25% ఉద్యోగాలు అన్నారు. ఇప్పుడు జనాభా పెరిగింది కాబట్టి 30% చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎమ్ ఓంకార్ .—అధ్యక్షా, అంగట్లో అన్నీ ఉన్నాయి అల్లుడు నోట్లో శని అన్నట్లుగా రేడియోలో, పేపర్లలో చాలా ఘనంగా ఉంటుంది. కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి ఈ హరిజనుల, గిరిజనుల, వెనుకబడిన తరగతుల వారి స్థితి ఏక్కడున్నావే గొంగళి అంటె వేసినచోటనే ఉంది అన్నట్లుగా ఉంది. ఒకటి మాత్రము స్పష్టం సమాజంలో అట్టడుగున ఉన్న ఈ వర్గాలకు ఆర్థిక అసమానతలు తొలగకుండా, ఆర్థిక సమానత రాకుండా సాంఘిక అసమానతలు తొలగవు, సమానతలు ఏర్పడవు. అది ఏమైనా ఇప్పుడు ఉన్నటువంటి గుత్త పెట్టుబడిదారుల నాయకత్వం నడిచేటటువంటి భూర్జువా, భూస్వాముల ప్రభుత్వం పోయి దీని స్థానంలో కార్మికవర్గ నాయకత్వంలో సోషలిస్టు సమాజం ఏర్పడ్డనాడు మాత్రమే సాధ్యం అవుతుంది. అంతవరదాకా కాదు అనేది స్పష్టం అయితే ఆ పరిధిలోనే ఉన్నవాటిలో ఏదోకాడికి మెరుగుగా ఏమి చేయాలి అనే విషయం చూడాల్సి ఉంటుంది. ఇప్పుడు వివిధ పద్దులకు కేటాయించిన నిధులు సరిపోవు. వాస్తవానికి ఇంకా ఏక్కువ కేటాయించాలని నేను కోరుతున్నాను కేటాయించిన డబ్బు సక్రమంగా వినియోగం అయి, వాళ్ళకు అందకుండా కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి ఒక రకంగా చెప్పాలంటె పేరు పెరుమాళ్లది, భోజనం పూజారిది అన్నట్లుగా ఉంటున్నది అది సక్రమంగా అందేట్లుగా చూడాలి. ప్రభుత్వ భూముల విషయంలో కానివ్వండి, కౌలుదార్ల భూముల విషయంలో కానివ్వండి ప్రతిరోజూ అసంబ్లీలో చెబుతూనే ఉన్నాము. పట్టా పారాలు వీళ్ళ పేరు మీద, భూములేమో భూస్వాముల కబ్జాలో ఉన్నాయి ఏక్కడన్నా వీళ్ళు ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తే పోలీసులు రావడం, తన్నడం, నానా హింసలు పెట్టడం జరుగుతున్నది. అది తక్షణం పరిష్కరించాలి. ఇళ్ల స్థలాల విషయంలో ఇప్పటి మాదిరిగా లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్సును ఈ పద్ధతిలో నడిచినట్లయితే ఇది ఇంకా కొన్ని వందల సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా పరిష్కారం కాదు. అట్లా కాకుండా ప్రదేశం మీదకే వెళ్ళి పరిశీలన జరిపి అక్కడికక్కడే నిర్ణయం చేసి వాళ్ళకు స్వాధీనపరిచే విధంగా ఉండాలి. ఈ భూస్వాముల సీలింగు భూములు వాళ్ళ సీలింగు వ్యవహారం తేలేవరకు ముట్టుకోకూడదు అనే నిబంధన వదిలివేసి, ఆ భూములు మాత్రం ముందు స్వాధీనం చేసుకోండి.

ఆ సీలింగులో వచ్చే భూములకు నష్టపరిహారం ఇవ్వవలసివస్తే ఆ కేసు అయ్యాక ఇవ్వవచ్చు. ఆవిధంగా రూల్సు సవరించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అదే సమయంలో తాలూకా లెవెల్ కమిటీస్ వేసి, అందులో అధికారులు, అనధికారులు వివిధ రాజకీయ అభిప్రాయాలు ఉన్న వాళ్లందరిని వేసి బి సి ల ఎస్.సి.ల ఎస్.టి ల ప్రతినిధులను కూడా కలిపివేస్తే ఆ ఇళ్ల స్థలాలు సేకరించడంలోను, నష్టపరిహారం నిర్ణయించడంలోనూ ప్రభుత్వానికి తోడ్పడుతారు. ఆవిధంగా ప్రదేశం మీదనే నిర్ణయాలు చేయడం, అక్కడికక్కడే వాటిని పూర్తిచేసేట్లు ఉండాలి తప్ప ఏళ్ళ తరబడి తిరిగేటువంటి పరిస్థితి బాగుండదు ఇళ్లకట్టే కార్యక్రమాన్ని పూర్తిగా మానుకున్నారు ఇళ్లల్లో ఎలుకలు ఉన్నాయనే పేరుతో అసలు ఇళ్ళకే నిప్పుపెట్టుకుంటామా? ఇదివరకు 18 వ దల రూ. లతో కట్టిన కాలనీలు సరిగా లేవనే ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమాన్నే మానుకోడం అంత మంచిదికాదు ఇంటికి రు 3,500 చొప్పున ఒక పరిమితమైన ఇళ్లు కట్టే ఒక స్కీము చేపట్టాలి. నగదు డబ్బు అన్నా ఇవ్వండి, వాళ్లకు అప్పుగా లేక ప్రభుత్వమన్నా అటువంటి ఇళ్లు కట్టే కార్యక్రమం తీసుకోవాలి

సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు పరిస్థితి ఎలావుందంటే ద్రౌపతికి పట్టిన దుస్థితి దీనికి పట్టింది. దానికి నలుగురు మంత్రులు, ముగ్గురు డైరక్టర్లు ఉన్నారు. చతుర్ముఖ బ్రహ్మలు ఇప్పుడు దానిని పరిపాలిస్తున్నారు దానికి బదులు ఒక డైరక్టరును పెట్టి కావాలంటే వారికి అసిస్టెంట్సును కొంతమందిని పెట్టుకోవచ్చు. ఎవరికైనా ఏదన్నా కావాలంటే ఎంతమంది మంత్రుల చుట్టూ తిరగాలి, ఎంత మంది డైరెక్టర్ల చుట్టూ తిరగాలి? అందువల్ల ఒకేమంత్రి క్రింద ఉండేట్లుగా, ఒకే డైరక్టరు ఉండేట్లుగా చూడవలసిన అవసరం ఉంది.

బ్యాంకులు ఎస్ సి. కార్పొరేషన్‌కు గాని, బి సి. కార్పొరేషన్‌కు గాని, హరిజనులకోసం ఉద్దేశించిన ఇతర కార్యక్రమాలకోసం గాని డబ్బు ఇవ్వడంలేదు. ఇది ఒక పెద్ద ఆటంకంగా ఉంది? పంచాయితీరాజ్ వ్యవస్థలో నూటికి 15 వంతులు హరిజన సంక్షేమానికి, గిరిజన సంక్షేమానికి కేటాయిస్తున్నట్లుగా ఈ బ్యాంకులకు కూడా నూటికి 10 వంతులో, 15 వంతులో ఒక నిష్పత్తి ఏర్పాటుచేసి ఈ ఎస్.సి. లకు, ఎస్.టి. లకు, బి సి. లకు, మహిళలకు కేటాయించాలనే ఒక నిబంధన పెడితే తప్ప అది అమలుకు రాదు. అది వెంటనే చేయాలిసిన అవసరం ఉంది. హరిజనులపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు విచారించడం కోసం జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి సెల్సు ఏమీ పనిచేయడం లేదు ముఖ్యంగా పోలీసులే ప్రధానంగా హరిజనులను హింసిస్తుంటే, పోలీసుల మద్దతుతో హరిజనుల మీద, ట్రయిబల్సు మీద భూస్వాములు హింసాకాండ సాగిస్తుంటే ఇక ఎస్‌పి గారితో కలెక్టరుగారితో కూడిన జిల్లా స్థాయిలోని ఈ సెల్సు ఏమి పని చేస్తాయి? అట్లా కాకుండా దీనికి ఒక ప్రత్యేకమైన కమిటి ఏర్పాటు జరగవలసి వుంటుంది, అటువంటి ఏర్పాట్లు లేకపోతే ఈ దౌర్జన్యాలు అంతంలేకుండానే సాగుతూ ఉంటాయి.

రిజర్వేషన్ సూత్రం సక్రమంగా అమలు జరగడం లేదు, ఆ విషయం దాళింగయ్యగారి అధ్యక్షతన ఏర్పడిన కమిటి చాలా వివరంగా చెప్పింది. ఎక్కడన్నా

కిరసిన్ డీలర్ షిప్ హరిజనులకు ఇవ్వాలని మనం రోజూ చెబుతూనే ఉన్నాము, ఒక హరిజన ఎమ్ ఎల్ ఎ కొడుకు కిష్టయ్యఅనే అతనువాళ్ల కొదకండ్ల లో కిరసనాయిలు షాపు పెట్టుకుంటానంటే ఈ హిందూస్తాన్ పెట్రోలు కార్పొరేషను వాళ్లు మొదట అంగీకరించి ఆ తరువాత ఇంకొకరి దగ్గర డబ్బు తీసుకొని ఒక షావుకారుకు అప్ప గించారు. ఆ లెటర్సు వివరాలన్నీ నాదగ్గర ఉన్నాయి ఆ ఎమ్ ఎల్ ఎ వెళ్ళి ఎంత మొత్తుకున్నా కనీసం లోపలికి రానివ్వడం గాని, మర్యాదగా మాట్లాడడం గాని ఏమీ జరగలేదు,

హాస్టల్సు విషయానికి వచ్చినప్పుడు ఆ హాస్టల్సు కమిటీవారు కేవలం ఎడ్మిషను సంబంధించి రికమండేషన్సు చేసే అవకాశాలు ఉన్నాయి. అట్లా కాకుండా ఆ హాస్టల్సుకు కావలసిన బియ్యము కూరగాయలు, మటను మొదలైన వాటికి కంట్రాక్టరును ఏర్పాటు చేసే విషయంలో గాని టెండర్సు పిలిపించేందుకు గాని వాళ్ళకు అధికారం వుండేటట్లు ఏర్పాటు చేయాలి. వార్డెన్సు, మేట్రన్సు హాస్టల్సులో ఉండేట్లు చూడాలి. పిల్లలను వాళ్ళ గతికి వాళ్ళనువదలివాళ్లు ఇళ్లకు పోయిఉండే విధంగా కాకుండా వాళ్లు హాస్టలులోనేఉండేట్లు, వాళ్లమీద సరైన సూపర్విజను ఉండానికి ఒక సూపర్వయిజరును కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది అట్లాగే హాస్టల్సు ఉండే పిల్లలకు ప్రత్యేకమైన విద్యగరిపే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయకపోతే వాళ్లు వట్టి గాలికి తిరిగే పిల్లలుగా తయారవుతున్నారు. అన్ని తరతులకు చేయకపోయినా కనీసం 7వ తరగతికి, 10వ తరగతికి అయినా విధిగా ప్రత్యేకమైన ఏర్పాటు చేయ వలసిన అవసరం ఉంటుంది.

హాస్టలు బిల్డింగ్సు విషయంలో ఇప్పుడు ఒక్క ఎస్. టి. హాస్టల్సుకే కిరాయి క్రింద 17 లక్షల రూపాయలు ఇస్తున్నాము, ఇంక ఎస్. సి., బి సి. హాస్టల్సుకు వేరే ఉంది. దానికి బదులుగా ఎక్కువ నిధులు కేటాయించి భవనాలు స్వంతంగా కట్టించే ఏర్పాటుచేయాలి. వార్డెన్సుకు, మేట్రిన్సుకు ప్రమోషను అవకాశాలు ఉండాలి లేకపోతే జీవితాలు అట్లాగే గిడసబారి పోతాయి ఇక్కడ మాకు ఇచ్చిన లెక్కల ప్రకారం 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు చదువుకునే పిల్లల సంఖ్య 5 లక్షల 41 వేలు. ఒక ఎస్. సి పిల్లలను తీసుకుంటే 1వ తరగతిలో 2 లక్షల 80 వేల మంది పిల్లలుంటే వాళ్లు 10వ తరగతికి వచ్చేప్పటికల్లా వాళ్ల సంఖ్య 15 వేలకు మాత్రమే పడిపోయింది. అంటే ఏమన్న మాట. వాళ్ళ ఆర్థిక దుస్థితివల్ల చదువుకోలేక పోతున్నారు. అందువల్ల 1వ తరగతి నుంచి4వ తరగతి వరకు స్కాలర్ షిప్సు ఇచ్చే ఏర్పాట్లు ఉండాలి. హాస్టల్సులో బెడ్సు, బుక్సు సకాలంలో సక్రమంగా సప్లయి కావడం లేదు. దానిని వెంటనే పరిష్కారం చేయవలసిన అవసరం ఉంటుంది. మెట్రికు చదివే ఎస్. సి. పిల్లలకు గాని ఎస్. టి. పిల్లలకు ట్యూషన్ ఫీజు రద్దు చేయలేదు. వాళ్ళకు ఇచ్చే స్కాలర్ షిప్ నుంచి దానిని మినహాయించుకుంటున్నారు. అట్లా కాకుండా వాటిని పూర్తిగా రద్దు చేయాలి. పై తరగతులకు పోయే పిల్లలకు కావలసిన పుస్తకాలు ఉచితంగా సప్లయి చేయాలని కోరుతున్నాము. పంచాయతీరాజ్ కేటాయించిన ఈ 15 శాతం డబ్బు ఏ డిపార్టుమెంటులో వాళ్ళు రోడ్లకు బావులకు ఖర్చుచేయడం కాకుండా వాళ్ళ ఆర్థిక స్థితి

బాగుపరచడానికి అనువైన కార్యక్రమాలకు ఖర్చుపెట్టాలి రోడ్లు గాని, బావులు గాని జనరల్ నిధుల నుంచి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఇచ్చి ఖర్చు పెట్టాలి ప్రతి గ్రామంలో హరిజన, వెనుకబడిన తరగతులవారి వాడలలో రాత్రి పాఠశాలలు విధిగా ఉండాలి అవి లేకుంటే వాళ్ల, విద్య విజ్ఞానం పెంపడం కుదరదు దానిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి అట్లాగే ఎస్ సి. కార్పొరేషన్ వాళ్ళు ఇచ్చే డబ్బు ఒక్కొక్కళ్ళకు లక్షలకొద్ది ఇవ్వకూడదు నాకు ఒక మిత్రుడు చెప్పాడు ఎవరికో సినిమా హాలుకు 30 లక్షల రూపాయల వరకు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదట ఈ 30 లక్షల రూపాయలు పెట్టి సినిమాహాలు కట్టించే పద్ధతికన్నా దానితో ఎంద మంది జీవన వృత్తులు పెట్టుకునేందుకు వీలవుతుంది కనుక అటువంటి పనులు చేయకూడదని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్చెల్) .—ద్రౌపదీ అన్నారు. దయచేసి అటువంటి మాటలు ఇక్కడ మాట్లాడకండి ద్రౌపదీ అగ్నిలో ఉద్భవించినది. మహా 12-20 p.m.
పతివ్రత ఆమె మంత్రుల లాంటిది కాదు. అలా అనడం చాలా తప్పు హరిజనులూ, హరిజనులూ అని పేర్లు మొత్తుకుంటూ ఉన్నాయి మేము కూడా చెపుతూ ఉంటాము మేము ఎలక్షన్సుకి వెళ్ళి గ్రామాలలో చెప్పేది ఏమంటే మీకు భూములు ఇస్తున్నామని, ఎడ్లు ఇస్తున్నామని. బర్రెలు ఇస్తున్నామని. ఇప్పుడు యమ్. ఎల్. ఏ లతో ఒక కమిటీ వేశారు అందులో హరిజన యమ్ ఎల్. ఏలు ఉన్నారు నేను తిరుమలయ్య గారు మొదలైన ఎమ్ ఎల్.ఏలమందరమూ నిన్న కలెక్టరు ఆఫీసుకి కాన్ఫరెన్సుకి వెళ్లాము. కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఒక ఇల్లు సర్దుకోవాలంటే ఎంతో ఇబ్బందిగా ఉంటుంది ప్రభుత్వాన్ని సర్దాలంటే దానికి కూడా కష్టాలు, ఇబ్బందులూ ఉంటాయి మంత్రులు తెలివితేటలతో సరిగా నడపుకోవాలి. మరి హరిజనులను కొట్టారు అంటే మరల చూదాములే అనే రకాలు కూడా ఉన్నాయి. హరిజనులకు హత్కడీలు వేసి తీసుకుపోయారు హత్కడీలు వేస్తే ఏమవుతాదమ్మా అంటారు. అంటే మేము పనికిరాని వారము కాబట్టి మాకు హత్కడీలు వేశారు. వేసుకొన్నాము. ఆనందాబాయిగారు మాట్లాడుతూ ఉమన్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు అది కావాలి, ఇది కావాలి అని చెప్పారు అయితే మన ఎమ్ ఎల్. ఏలు ఎప్పుడైనా ఉమన్ వెల్ఫేర్ డైరక్టరు గారి దగ్గరకు గాని మంత్రి గారి దగ్గరకు గాని, ముఖ్యమంత్రి గారి దగ్గరకు గాని వెళ్ళి ఈ బడ్జెటు చాలదు, స్త్రీల మెజారిటీ ఎక్కువగా ఉన్నది. మేము లేకుండా అసలు మీరు ప్రభుత్వం నడపలేరు అని చెప్పి ఒక్కసారైనా అడిగామా. మనము అట్లాంటి ప్రయత్నము చేయలేదు. ఉమన్ వెల్ఫేర్కు ఇచ్చిన డబ్బుతో వారు సెంటర్సు పెట్టినారు, హోమ్లు పెట్టినారు వీటిలో స్త్రీలకు, పిల్లలకు హోమ్సు ఉన్నాయి. చూడకుండా పెట్టలేదని మాత్రము నేను అనజాలను. హరిజనులకు ఊళ్ళల్లో గుట్టపక్కల ఇళ్లు ఇస్తారు. ఇది అందరకూ తెలుసు, మంత్రిగారికి తెలుసు. ముఖ్యమంత్రిగారికి తెలుసు. ఇది అందరూ ఒప్పుకోవలసినదే, అక్కడ హరిజనులకు నీరు దొరకదు, నిత్యావసర వస్తువులు దొరకవు. ప్రతి దానికి వారు ఊరులోకి రావలసి ఉంటుంది. మరి సీలింగు భూములు ఇచ్చారు. అవి ఇవ్వమని ఎవరేనా హరిజనులు అడిగారా ?

హరిజనులు కష్టపడి రెక్కలు ముక్కలుచేసుకొని, రక్తాన్ని చెమటగా చిందించి బ్రతికే వారు, భూములు తీసుకొచ్చి హరిజనుల నెత్తిమీద పెట్టారు. అవి దున్నడానికి వారి ప్రాణాలు పోతున్నాయి. మరి హరిజనులను కష్టేసి, కొట్టేసి బాధపెడుతున్నారు. కావాలంటే ఇటువంటి దృష్టాంతాలు నేనువెన్నో చెప్పగలను. నేను గలత్ సలత్‌గా అనడం లేదు. నేను ఇప్పుడు మా సోదరీమణులకు చేప్పేదేమంటే మనము ఉమన్ వెలఫేర్ డిపార్టుమెంటుకు ఎక్కువ డబ్బు కేటాయించగలము అసలు మా స్త్రీలు అనుకోరు. అనుకొంటే అయ్యేవరకూ ఊరికే ఉండరు బావిలో పడతాను అంటే తెల్లారేటప్పటి కల్లా శవము బావిలో తేలవలసినదే ఆడవారు అనుకుంటే సాధించలేనిది ఏమీలేదు నేను 20 సంవత్సరాల నుంచి చెపుతూనే ఉన్నాను. అని అని ముసలిదాన్నయి పోయాను, ఈ ముసలితనములోనే ఏదో చెయ్యాలి అనుకుంటున్నాను ఇప్పుడు నేను మంత్రులకు, మా సోదరిసోదరీమణులకు చెప్పేదేమంటే 'ఓ మనిషి తిరిగి చూడు' అనే సినిమా వచ్చింది. దానిని అందరూ చూడాలని కోరుతున్నాను. దానిలో వచ్చినట్లు ఈ సమాజములో తిరుగుబాటు రావాలి. మనమంతా హరిజనుల, వెనుకబడిన వర్గాలవారి అర్థికాభ్యున్నతికి కృషి చేయాలని, దానిని సాధించవలెనని చెపుతూ నాపేరు లేకుండినప్పటికీ పిలిచిన డిప్యూటీ స్పీకరుగారికి ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. లోకనాథం నాయుడు :—అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టినటువంటి ఈ హరిజన సంక్షేమ, బాక్‌వర్డు క్లాసుల, ట్రయిబల్ వెల్‌ఫేర్ల బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. రాష్ట్రములో 40 శాతము వెనుకబడ్డ తరగతులకు చెందినవారు ఉన్నారు. వీరికోసమని 1977-78 సంవత్సరములో కేటాయించిన బడ్జెటు మొత్తము 517.33 లక్షలు ఏమాత్రము చాలదని చెప్పవలసియున్నది. ప్రస్తుతం రాష్ట్రములో 209 హాస్టల్సు ఉన్నాయి. ఈ 299 హాస్టల్సులో పిల్లలకు భోజనము ఖర్చు క్రింద 174 లక్షలు అవుతుంది. ఇక వారి బట్టలు వగైరా వాటికి 7 లక్షలు అవుతుంది. ఈ హాస్టలు భవనాల నిర్మాణానికి మనము బేక్‌వార్డు క్లాసెస్ క్రింద కేటాయించినది ఏమాత్రము సరిపోదని చెపుతున్నాను. 16.25 లక్షలు మాత్రమే కేటాయించారు కనీసం 25 హాస్టలు భవనాలు తయారు అవడానికి కూడా అవకాశం లేకుండా ఉంది. ఇప్పుడు ఉన్న ఈ 299 హాస్టల్సులో ఇప్పుడు కనీసం 100 హాస్టల్సు కయినా భవనాలు నిర్మించాలి. అలా భవనాలు నిర్మిస్తే అందులో పిల్లలు, ఇతర ఉద్యోగస్తులు కలిసి ఉండడానికి వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేస్తే అవి పక్కా భవనాలుగా ఉండే అవసరం ఎంతయినా ఉంది ఇప్పుడు మనము కొన్ని హాస్టల్సు తెరిచాము. వాటికి సరిఅయిన బిల్డింగులు లేక ఎక్కడికక్కడే కారిపోవడం లేకపోతే సరయిన సీట్ సెస్ లేకపోడం కూడా జరుగుతోంది మరి కనీసం 100 హాస్టళ్లకయినా భవనాలు ఈ సంవత్సరములో నిర్మాణము కావించుకోవాలంటే దానికి ఇంకా అదనముగా ఒక కోటిన్నర రూపాయలు కేటాయించవలసి యున్నది. ఈ బడ్జెట్‌లో తక్కువ కేటాయించడం జరిగింది. దీని కొరకు ఎక్కువగా కేటాయించాలని నేను మనవిచేస్తున్నాను. ఇకపోతే ఈ సంవత్సరము

మనము విద్యార్థుల తాలూకు ఆర్థిక స్తోమతును 3,500 నుంచి 6,000 వరకు పెంచాము. మరి దానివల్ల ఇప్పుడు అదనముగా మరొక 60 వేల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి సంఖ్య పెరుగుతుంది. ఆ మేరకు మనము ఈ బడ్జెట్‌లో కేటాయింపు అనేటటువంటిది చేయలేదు. అది ఒక 20 లక్షల రూపాయల వరకే ఇవ్వడం అయింది అదికూడా 50 లక్షల వరకూ ఈ బడ్జెట్‌లో కేటాయించి ఉంటే బాగుండేదని నేను ఆశిస్తున్నాను. ఇంకొ ముఖ్యంగా ఏమిటంటే మన ముఖ్యమంత్రిగారు బేక్‌వర్డు క్లాసెస్‌కి, హరిజన కులస్థులకు, గిరిజనుల సంక్షేమంకొరకు కార్పొరేషనులు పెట్టారు మన ప్రభుత్వం కొంత షేర్ కాపిటల్ ఇచ్చి బ్యాంకుల ద్వారా డబ్బును అప్పుల రూపంలో ఇచ్చి వెనుకబడిన కులాల వారందరినీ ఆదుకోడానికి ఒక అమూల్యమైన పథకాన్ని నిర్మాణం చేయడం జరిగింది. మరి ఈనాడు కేటాయించిన డబ్బుకు ఉద్యోగస్తులు పోను మిగతావాంకి ఏ మాత్రము కూడా షెర్ కాపిటల్ కట్టడానికి స్తోమత లేదని చెప్పవలసియున్నది. ఈనాడు ఒక్కొక్క జిల్లా కలెక్టరు దగ్గరనుంచి అక్కడ ఉన్న కార్పొరేషన్ను ద్వారా సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు కొరకు అనండి. వెనుకబడిన కులాలవారికి ఇవ్వడానికి అనండి ఒకకోటి రూపాయల వరకు కోరడం జరిగింది. ఆ పరిస్థితి ఉన్నప్పుడు, కనీసం మనం రెండుకోట్ల 68 లక్షల రూ అయినా కేటాయించి ఉంటే ఆ కార్పొరేషన్ బాగా ముందుకు వచ్చి మన ప్రభుత్వ షేరును కట్టి, బ్యాంక్సు ఉత్సాహంగా ముందుకువచ్చి డబ్బు యివ్వడానికి అవకాశం కలిగి ఉండేదని నేను మనవిచేస్తున్నాను. 12-30 p.m.

ఇంక, గిరిజన సంక్షేమం గురించి కొంచెంచెప్పవలసిఉంది తక్కువమంది గిరిజనులు ఉన్న దగ్గర యీ గిరిజన కార్పొరేషనుద్వారా డబ్బు ఖర్చు కావడంలేదు. రెండు పర్సెంట్, మూడు పర్సెంట్ ఉన్న దగ్గర కూడా. వారు కూడా గిరిజన కమ్యూనిటీకి చెందినవారు కాబట్టి, ఆ ప్రాతిపదికపై అక్కడ కూడా ఈ డబ్బు ఖర్చు కావలసి ఉంది. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను

ఇంక, హరిజన సంక్షేమం గురించి చెప్పాలి. ఈ నాడు ఇది చాలా తీవ్రమైన పరిణామానికి దారి తీస్తున్నది. మొన్న ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులు, ఇతర వెనుకబడిన కులాలవారు అంతా కూడా తమకు కాంగ్రెసు ప్రభుత్వం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని, తమను ఆదుకున్న విషయం మరచిపోకుండా అమితోత్సాహంతో వోట్లు వేసినందుకు ఒక పెద్ద దాడి వారిపై ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నది. మొన్న మా ఏరియాలో ఒక సంఘటన జరిగింది ఒక బి కాం చదువుతున్న విద్యార్థి కాంగ్రెసు ఏజెంటుగా ఒక బూత్‌లో ఉన్నాడని ఆ కుర్రాడిని కాళ్ళ చేతులూ వెనక్కి విరగదీసి కట్టి, బుర్రగీసి, కత్తితో చంపారు. ఆ పరిస్థితిలో గ్రామస్థులంతా ఏకమై ఆ హరిజనులను ఆ రాత్రిపూట ఆ ఊరినుంచి తరిమివేయడం జరిగింది. ఈ పరిస్థితిలో కేసు అని వచ్చేటప్పటికి, ఏదో నామకః ఒక కేసు అంటూ రిజిష్టరు చేసి, పోలీసువారు వారిని వాన్‌లో తీసుకొచ్చి, కోర్టుకు తీసుకువచ్చి, అయిదు నిమిషాలు కాకుండానే బెయిలు ఇప్పించడం జరిగింది. ఒక కుర్రవాడిని, చదువుతున్న కుర్రవాడిని, కాళ్లచేతులూ వెనక్కి విరిచికట్టి, రాటకు విరిచికట్టి, కత్తితో నరికిన తరువాత, ఈ చర్య గురించి గవర్నమెంటును అడిగినప్పుడు, యాక్షను తీసుకుంటాము, అరెస్టు చేశాము, కోర్టు బెయిల్ ఇచ్చింది అని చెప్పడంతో సరిపోతుందనుకుంటే హరిజనులకు రక్షణ లేదని

చెప్పవలసి వస్తుంది. ఈ విషయాలను ప్రభుత్వం తీవ్రంగా దృష్టిలోకి తీసుకుంటుందని ప్రత్యేకంగా ఈ కేసు విషయంలో మినిష్టరుగారు డిటెయిల్స్ అన్నీ సేకరించి, అవసరమైతే ఒక ఉన్నతాఫీసరును పంపించి, కూలంకషంగా దీనిని వెరిఫై చేయిస్తారని ఆశిస్తున్నాను.

అదేవిధంగా, ఈ వెనుకబడిన కులాలు చాలా ఈ లిస్టునుంచి తప్పిపోయినవి కాలింగ అనేది ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే ఉంది దానిని రెండుగా, కలింగ ఫార్వర్డు అని, కలింగ బాక్‌వర్డు అని చెప్పడం జరిగింది. దానిపైన అందరం కూడా విజ్ఞప్తులు చేశాము. మినిష్టరుగారి వద్ద కూడా అది ఉంది. తప్పకుండా ఈ రెండు కలింగలను కూడా బాక్‌వర్డు క్లాసు క్రింద తీసుకోవాలని మనవిజేస్తూ. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) —అధ్యక్షా, ఈ వెనుకబడిన జాతులు పాపులేషనులో మోర్‌దాన్ 40 పర్సెంటు వుంటుందనే మాట ఒప్పుకున్నప్పుడు ఈ రోజున ఈ బడ్జెటులో చూపించిన మొత్తం మాత్రం చాలా డిస్‌ప్రపోర్షనేటుగా కనబడుతున్నదని చెప్పక తప్పదు ఇందులో, ముఖ్యంగా, ఈ పిల్లలు చదువుకోడానికి హాస్టల్స్ నిమిత్తం మనం ఎలాట్ చేసిన మొత్తం కేవలం 174 లక్షలు మాత్రమే కనబడుతున్నది. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బిల్డింగ్సు నిమిత్తం, సుమారు 16 లక్షలుపోయి క్లాతింగ్‌కు 7 లక్షలు పోతే, ఈ 299 హాస్టెల్సు మెయిన్‌టెయిన్ చేయడానికి 151 లక్షలు మాత్రమే మిగులుతుంది. ఇది సుమారుగా వున్న 18 వేల ,53 బోర్డర్సుకు ఏ విధంగా సరిపోతుందో గమనించాలి. ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతున్నపుడు, పిల్లల సంఖ్య పెరుగుతున్నప్పుడు, చదువుకునే పిల్లల సంఖ్య పెరుగుతున్నప్పుడు. ఈ సంవత్సరం కూడా కనీసం 6 వేలమంది పిల్లలకు అడిషనల్‌గా అకామడేషను చూపించవలసిన అవసరం వున్నప్పుడు అదే విధంగా 60 వేల మంది పిల్లలకు చదువుకోడానికి స్కాలర్‌షిప్స్ యివ్వవలసిన అవసరం వున్నప్పుడు యిది ఏ విధంగా సరిపోతుందో తమరు ఆలోచించాలి ఈ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి, ప్రత్యేకంగా ఈ ఎమౌంట్ పెంచవలసి వుంటుంది గత సంవత్సరం మనం కేవలం 120 లక్షలు మాత్రమే స్పెండ్ చేశాము ఈ సంవత్సరం యాన్యువల్ ఇన్‌కం రూ. 3.600 నుంచి ఆరు వేలకు ఎన్‌హాన్సు చేసినప్పుడు యింకొక 60 వేలమంది పిల్లలు చదువుకోడానికి అవకాశం వుంటుంది. ఆ అవకాశం వారికి కల్పించవలసి వుంటు ది కనుక, కనీసం వంద లక్షలకయినా ఈ మొత్తాన్ని పెంచవలసిన అవసరం ఉన్నదని నేను మనవిచేస్తున్నాను ఆదేవిధంగా,ప్రిఎగ్జామినేషనుట్రెయినింగు ఫర్ ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. కొరకు గతంలో కొంత కోచింగుయివ్వడం జరిగింది. ఇదివరకు ఏ 40 మందికో, 50 మందికో ఇచ్చేవారు. దానిని యింకా ఎక్‌స్టెండ్ చేసి, యాజ్ మెనీ యాజ్ పాసిబుల్ ఆ కోచింగుకు అవకాశం యివ్వాలని నేను కోరుతున్నాను. తర్వాత, షార్టుటర్మ్ ట్రెయినింగు ఫర్ డ్రైవర్సు అండ్ అదర్ వొకేషన్సు—టైప్ రైటింగు, ఆలాగే విలేజ్ మున్సిఫ్‌కు ట్రెయినింగు మొదలయినవి ఉన్నాయి. ఆ విధంగా యిస్తే దానివలన వారు లైఫ్‌లో సెటిల్ కావడానికి అవకాశం ఉంటుంది, కాబట్టి, ఈ స్కీమును ఇంటెన్సిఫై

చేయాలని కోరుతున్నాను. తరువాత, ఇప్పుడు రెసిడెన్సియల్ స్కూల్సు పెడుతున్నారు. అట్లాగే హరిజనులకు, గిరిజనులకు సంబంధించి కూడా రెసిడెన్సియల్ స్కూల్సు పెడతామంటున్నారు. అదేవిధంగా, బాక్‌వర్డుక్లాసెస్ బాయ్సుకుకూడా మంచి ఎడ్యుకేషను యివ్వడం కొరకు సెలెక్టెడ్ ప్యూపుల్సుకు ఒక రెసిడెన్సియలు స్కూలు కూడా పెట్టాలని కోరుతున్నాను.

అట్లాగే, ఎకనమిక్ సపోర్టు ప్రోగ్రాం క్రింద 60 లక్షలు కేటాయించారు. అందులో ఎకనమీకల్లీ బాక్‌వర్డు క్లాసెస్‌కు 25 లక్షలు తీసివేస్తే కేవలం, లిస్టు ఆఫ్ బాక్‌వర్డు క్లాసెస్‌కు ఖర్చు పెట్టేది 35 లక్షలు మాత్రమే మిగులుతుంది అందువలన దీనిని గురించి కూడా ఆలోచించవలసి ఉంది

అట్లాగే డిస్ట్రిక్టుల్లో యితర స్కీములకు ఒక కోటి 17 లక్షలు చూపించారు. ఈ నాడు, సెలెక్టెడ్ స్కీమ్సు స్క్రూటినైజ్ అయి అమలు జరపడానికి సిద్ధంగా ఉన్న స్కీమ్సుకు ఈ మొత్తం ఏ మాత్రం చాలదు 2 కోట్ల 60 లక్షలయినా యివ్వకపోతే ఈ నాడు స్క్రూటినైజ్ అయి, సిద్ధంగాఉన్న స్కీమ్సుకు యిది ఏ మాత్రం చాలదు. వాటిని అమలు జరిపి, ఈ స్కీమ్సు టేకప్ చేసి పూర్తి చేయకపోతే మాత్రం ఆ బెనిఫిషియరీస్‌ను సంతృప్తిపరచ లేమని నేను మనవిజేస్తున్నాను

అదేవిధంగా, ఈ ఫైనాన్సియల్ కార్పొరేషన్సు యిచ్చే ఎయిడ్ హెచ్చుగా మొత్తాలు 40 వేలు ఆ విధంగా లారీలకు, సినిమా హాల్సుకు, పిండిమరలకు యిస్తున్నారు ఈ విధంగా హెచ్చు మొత్తాలు కొద్దిమందికి యివ్వడం కంటే, దీనిని పది వేలకు లిమిట్ చేసి, హెచ్చుమంది బెనిఫిషియరీస్‌కు యిచ్చే అవకాశం కలగజేస్తే బాగుంటుంది. ఎక్కువ మందికి బెనిఫిట్ జరుగుతుంది.

అదేవిధంగా, హౌస్‌సైట్సు విషయంలో, బాక్‌వర్డు క్లాసెస్‌కు ఈ విషయంలో ఎంకరేజ్‌మెంటు కనబడడం లేదు దీనికిగాను హెచ్చు మొత్తాన్ని కేటాయిస్తే తప్ప, హెచ్చు మందికి యివ్వలేము. అదేవిధంగా, లో లయింగ్ ఏరియాసులో యిల్లు కట్టుకునే వారికి కనీసం 200 రూ.ల వరకైనా ఫైనాన్సియల్ ఎయిడ్ యిస్తే బాగుంటుంది. జాబ్ రిజర్వేషన్సు విషయంలో ఎన్ని చర్యలు స్టేట్ గవర్నమెంటు తీసుకున్నప్పటికి, దీనిని స్ట్రిక్టుగా యింప్లిమెంటు చేయకపోవడం వలన కొన్ని చోట్ల పొరబాట్లు జరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా, యూనివర్శిటీస్‌లో, పబ్లిక్ అండర్ టేకింగ్సులో వారు అటానమస్ బాడీసు అని తప్పుకోవడం జరుగుతున్నది. మన స్టేట్ గవర్నమెంటు యొక్క ధన సహాయంతో, సహకారంతో యివన్నీ నడుస్తున్నాయి అందువలన, గవర్నమెంటు వీటిపై ప్రివెయిల్ అయి, ఈ రిజర్వేషన్సు తప్పనిసరిగా అమలు జరిగేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

చివరిగా ఒక మాట చెప్పాలి రాష్ట్రంలో ఏ విధంగానయితే షెడ్యూల్డుకాస్ట్సు కాన్ఫరెన్సు అని పెట్టామో, అదేవిధంగా రాష్ట్రంలో ఉండే వెనుకబడిన జాతుల వారందరికీ సంబంధించి, ఒక కాన్ఫరెన్సు త్వరలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం యాలని, తద్వారా ఏన్‌లైటుమెంటుకు ప్రయత్నించాలని నేను మనవిజేస్తున్నాను.

12-40 p. m షెడ్యూల్డుకాస్టులకు హౌస్ సైట్స్ ఇచ్చే విషయంలో కొన్ని చోట్ల మెరక ప్రాంతాలులేని చోట్ల పల్లపు ప్రాంతాలలో ఇవ్వడం జరిగింది. వాటిని మెరక చేసుకోడానికి వారికి డబ్బు ఉండదు కనీసం 200 రూపాయలు అయినా మెరక చేసుకోనేదానికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను గోదావరి జిల్లాలో లంక లాండ్సు ఏటిగట్టుకు, గోదావరి గట్టుకు మధ్య ఉన్న ల్యాండ్సు హౌస్ సైట్సుకు ఎక్వయిర్ చేయకూడదని ఇక్ష్వాకుల నాటి జి.ఓ. ఉన్నది. లంక ప్రాంతాలలో ఉన్న స్థలాలను ఎక్వయిర్ చేయడానికి ఆ జి ఒ అడ్డం వస్తున్నది అక్కడ దశాబ్దంగా గోదావరికి వచ్చే వరదలవల్ల ఆ ప్రాంతంలో ఏమి ప్రమాదం జరగలేదు కాబట్టి ఆ భూమిని ఎక్వయిర్ చేసి వారికి హౌస్ సైట్సు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. గోదావరి ఏరియాలో లక్షలలో ఉండేటటువంటి 19 వేల మందిలో హరిజనులకు, వెనుకబడిన వారికి, ఇతర కులస్థులకు 16 వేల దాకా పట్టాలు ఇవ్వడం జరిగింది. ఎకరం, ఒకటిన్నర ఎకరం, అర ఎకరం భూమి దున్నుకోడానికి ఇచ్చారు కాని దానికి ఇన్‌పుట్స్‌కు కావలసిన పెట్టుబడి ఇచ్చినట్లు కనపడలేదు. లంకలలో పట్టాలు ఇచ్చినటువంటి 16 వేలలో హరిజనులు, బాక్‌వర్డు క్లాసు వారు ఉన్నారు, వారికి ఇన్‌పుట్స్ వేసుకొనే దానికి ఫైనాన్షియల్ అసిస్టెన్సు యివ్వాలని మనవి చేస్తున్నాను. మిల్చింగ్ కాటిల్‌గా బర్రెలు మొదలైనవి ఇచ్చారు. గోదావరి ఏరియాలో గ్రేజింగ్ ల్యాండ్సు దొరకడం కష్టం. వ్యవసాయ భూములు అవడంవల్ల దూడలను రానివ్వరు. పాలకోసం మిల్చింగ్ కాటిల్ ఇవ్వడం జరిగింది గ్రేజింగ్‌కు అవకాశం లేదు. పంచాయితీ ఆధీనంలో ఉన్న గ్రేజింగ్ లాండ్సు అన్ని వేలం పాట వేసుకొని డబ్బు తీసుకుంటున్నారు. పంచాయితీ ఆధీనంలో ఉన్న 1/4 వంతు భూమిని మిల్చింగ్ కాటిల్ ఇచ్చినచోట కొంత సెపెరేటు చేసి వారికి ఇచ్చే అవకాశం కలుగజేయాలి. పంచాయితీకి వచ్చే ఇన్‌కం పోతుందని చెపుతున్నారు. గవర్నమెంటు ఇంకో విధంగా దానిని రియింబర్సు చేయాలి. గాని ఈ స్కీముకు అభ్యంతరం చెప్పకూడదు అని మనవిచేస్తున్నాను ఎక్కడెక్కడైతే దూడలు కొనిపెట్టామో అక్కడ రికవరి 93 పర్సెంటు అయింది. కనుక అటువంటి చోట్ల ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఇమీడియేటుగా రెండవ దూడను కొనుక్కొనే దానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను. ఇంటర్‌కాస్టు మారేజెస్ జరిగినాయని చెపుతున్నారు. కొన్నిచోట్ల ఎక్స్‌ప్లాయిటు చేసి బోగస్ మారేజెస్ జరిగినాయి. రోడ్డున పోయే ఆడపిల్లలను, మగపిల్లలను తీసుకువచ్చి మారేజ్ చేసి 1000 రూపాయలలో వారికి రెండు వందల రూపాయలు యిచ్చి మిగతాది వీరు కొట్టేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇంతవరకు ఎన్ని ఇంటర్‌కాస్టు మారేజెస్ జరిగినాయి? ఎన్ని కాపురం చేస్తున్నాయి అనేది ఎవాల్యుయేషన్ చేయాలని మనవిచేస్తున్నాను. వుమెన్ వెల్ఫేరు విషయంలో ఫైనాన్షియల్ కార్పొరేషన్‌గాని యితర యాస్పెక్ట్సులో గాని ఏ విధమైన సౌకర్యాలు స్త్రీలకు కలుగజేస్తున్నామనేది యాంపుల్ పబ్లిసిటి లేదు. కాబట్టి రీజినల్ లాంగ్వేజ్‌లో ముఖ్య సేవికలకు, సేవికలకు లిటరేచరు యిచ్చి దానిని యుటిలైజ్ చేసుకొనే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను అమలాపురంలో మహిళామండలి ఉన్నది. దానికి బిల్డింగు కావాలంటే మునిసిపాలిటి వారు స్థలం ప్రొవైడ్ చేయలేకపోయారు. మునిసిపాలిటీ వారి స్థలంలో ఉన్న బసు స్టాండ్ ఆర్.టి.సి. వారి స్థలంలోకి వెళ్ళిపోతున్నది కాబట్టి ఆ స్థలం మహిళా మండలికి ఎలాట్ చేయాలని కోరుతున్నాను. మాచ్ బాక్సు

ఇండస్ట్రీలో ఆడవారు, పిల్లలకు, మిడిల్‌క్లాసు వారికి ఉపయోగించే లఘు పరిశ్రమ 200, 300 యూనిట్స్ ప్రభుత్వం వేసే టాక్స్‌వల్ల, సెంట్రల్ గవర్నమెంటు వేసే టాక్స్ వల్ల 75 పాళ్ళు మూసి వేయబడినాయి వాటిని రివైవ్ చేసి కొన్నివందల మంది ఆడవారు, పేదవారికి ఉపాధి కల్పించాలి. గవర్నమెంటు రివైవ్ చేసే ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ట్రైబల్సు విషయంలో ప్రభుత్వం చాలవరకు చేస్తున్నది గాని యూనివర్సల్ పెనాసియా ఎడ్యుకేషన్ పైకి తీసుకు వచ్చినప్పుడే వారిని బాగుచేసిన వాళ్ళం అవుతాము ట్రైబ్స్ కొరకు ప్రత్యేకంగా టూర్స్ ఏర్పాటుచేసి వివిధ ప్రదేశాలలో మంచి చెడ్డలు చూపించినట్లయితే బైట ప్రపంచం వారికి తెలియడానికి అవకాశం ఉన్నది. రెసిడెన్షియలు స్కూలు ఒకటి ఎక్స్‌క్లూజివ్‌లీ ఫర్ ట్రైబ్స్‌పెట్టివారికి ట్రెయిన్‌చేయడం మంచిదని మనవిచేస్తున్నాను. మనం ఎన్నో సంవత్సరాల నుంచి ఖర్చు పెట్టే డబ్బు, ట్రైబ్స్ విషయంలో లాండ్ డెవలప్‌మెంటు విషయంలో గాని, ఫైనాన్షియలు అసిస్టెన్స్‌లో గాని ఆర్ ఎని ఆదర్ ప్రొగ్రామ్స్, ఎంతవరకు యుటిలైజేషన్ జరిగిందనేది ఎవాల్యుయేషన్ రిపోర్టు లేదు. ఎంత మంచి చేసినదని తెలియడానికి ఎవాల్యుయేషన్ టీమ్ ఒకటి ఏర్పాటుచేస్తే బాగా ఉంటుంది. ఆ విధంగా చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి బి. సరోజనమ్మ (నరసన్నపేట) :—అధ్యక్షా, గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మాత్యుల, గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు ఒక సంవత్సరము నుంచి ఒక కమిటి వేశారు. వెనుకబడిన తరగతుల వారికి ఉద్యోగాల రిజర్వేషన్స్ విషయంలో 1970లో జి.ఒ. వస్తే 1976 సంవత్సరం వరకు యింప్లిమెంట్ చేయలేదు. తరువాత కూడ వెనుకబడిన తరగతుల కమిటీ అన్ని జిల్లాలకు వెళ్లినప్పుడు చూస్తే యిప్పటివరకు కూడ సరైన ప్రాతిపదిక యివ్వలేదు. అది ఎక్కడా వచ్చినట్లు మాకు తెలియదు అంటున్నారు. ఎందుకు వెనుకబడిన తరగతుల వారిని చిన్నచూపు చూశారో నాకు అర్థం కాలేదు దీనివి విచారణ చేయించి తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వెనకబడిన తరగతుల వాళ్లం 50 పర్సెంట్ ఉన్నాము వారిని యిప్పటికైనా ప్రభుత్వం గుర్తించి నందుకు సంతోషిస్తున్నాను. వెనుకబడిన తరగతుల వారికి 50 వేల రూపాయలు కేటాయించారు వెనుకబడిన తరగతుల వారికి కొన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో కూడ హాస్టల్స్ లేవు హౌస్ సైట్స్ యిప్పటివరకు హరిజనులకు యిచ్చాము. వారిలో 25 పర్సెంట్ మాకు యిస్తామన్నారు మాకోసం వేరే చేస్తామని రెవెన్యూ అధికారులు అంటున్నారు. మేము చాలా సార్లు అడగడం జరిగింది. వెనుకబడిన తరగతుల వారి కోసం యిళ్ల స్థలాలు కేటాయించమని అడిగాము. అది కూడా సక్రమంగా వారికి అందేటట్లు చేయాలని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఫార్‌వర్డు జిల్లాలలో హాస్టల్స్ బాగా పనిచేయలేదు వెనుకబడిన జిల్లాలలో హాస్టల్స్ బాగా పని చేస్తున్నాయి. రాష్ట్రం మొత్తానికి ఒక ఏలూరు నుంచి బట్టలు సప్లయి చేస్తున్నారు. ఎక్కడికక్కడ తక్కువ డబ్బుతో వేగంగా బట్టలు అందజేయాలి అని చెప్పాము.

12-50 p.m. వెనుకబడిన తరగతుల వారికి 1976 నుంచే ప్రారంభించారు కనుక ఎక్కువ మంది విద్యార్థులను హాస్టల్సులో చేర్చుకోవాలి, స్కాలర్ షిప్ ఇచేటప్పుడు వారు అక్కడకు అక్కడకు తిరిగి సంతకాలు చేయించుకు రావాలకచే వారివల్ల కాక టైం పోవడం, తరువాత చేసేది లేకపోవడం జరుగుతున్నది. అందువల్ల సాంఘికసంక్షేమ శాఖ ఉద్యోగులు కాని హైస్కూలు హెడ్మాస్టర్లు కాని గ్రామోద్యోగులు కాని శిస్తులు వసూలు చేసినట్లుగానే ఎంతమంది పిల్లలు గ్రామంలో ఉన్నారో వారికి అప్లికేషన్సు తీసుకుని, ఒక్కొక్క చోట తాలూకా హెడ్ క్వార్టర్సు 30 మైళ్ల దూరంలో కూడా ఉంటుంది కనుక అక్కడకు తీసుకువెళ్ళి సంతకాలు చేయించి తెచ్చి సకాలంలో అందచేసే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ఈ శాఖలకు డబ్బు చాలా తక్కువగా కేటాయించినారు, ఎక్కువగా డబ్బు కేటాయించలేదని మనవిచేస్తున్నాను హరిజన సంక్షేమం జరుగుతోంది కాని చాలా గ్రామాలలో ఇప్పటికి ఏ సౌకర్యాలు లేకుండా ఉంటున్నారు అక్కడి ప్రజలకు మేము జవాబు చెప్ప లేకుండా ఉన్నాము. ఇండ్ల స్థలాలు కేటాయించినప్పటికి సకాలంలో పట్టాలు ఇవ్వడం లేదు. స్థలాలు ఇచ్చేటప్పుడు 200 గజాలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. వివిరంగా ఏ ఏ తాలూకాలలో ఏ ఏ గ్రామాలలో ఇవ్వబోతున్నారు, ఎన్ని స్థలాలలో ఇవ్వబోతున్నారు. అనేది చెప్పకపోతే రెవిన్యూడిపార్టుమెంటు వారికి ఇస్తే వారేమి చేస్తారో ఎవరికి అర్థం కాదు గిరిజన సంక్షేమం క్రింద మా జిల్లాలో గిరిజనులకు సదుపాయాలు గలుగచేసారు. కాని అవి వారికి సక్రమంగా అందలేదని మనవి చేస్తున్నాను మేము ఉద్యోగుల వద్దకు వెళ్ళి ఏ విషయం అడిగినప్పటికి మాకు సరైన సమాధానం రావడం లేదు. మాకు తెలియదు అంటారు ఎవరినిఅడగాలో మాకు అర్థంకాని పరిస్థితి ఎదురవుతున్నది, ఫలనా వాడుఫలనా పనిచేయాలని స్పష్టంగా ఉండాలి. అలా ఉందదో, చెప్పినా వారు చేయరో మాకు తెలియదు కాని మాకు జవాబు మాత్రం ఎవరూ చెప్పరు, సక్రమంగా హాస్టల్సు నడుస్తున్నాయా ? మాకుజవాబురాదు. రెండు సంవత్సరాల క్రితం నేను ఆశ్రమ పాఠశాల అడిగితే శాంక్షను చేశారు. కాని దానిని ఇంతవరకు ప్రారంభించలేదు. గౌరవనీయులైన మంత్రిగారు ఇప్పటికైనా ప్రారంభించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను, ఇంతవరకు ఈ సంక్షేమాల మీదనే ఆధారపడి కాంగ్రెసు పార్టిగెలుస్తూ వచ్చింది, ఎంతవరకు ఇంప్లిమెంటు అవుతున్నాయనే దానిపై ప్రతి నెల రిపోర్టులు తెపించాలి రివ్యూ కమిటీలకు ఇద్దరు ముగ్గురు మంత్రులు వస్తారు,మాకు మాత్రం ఏమీ తెలియకుండా ఉంది,మంత్రులు హెడ్క్వార్టర్సులోఉండి అన్నీ తెలుసుకుని గట్టిగా అడిగితే తప్ప పనిజరగదు హాస్టల్సునుఎక్కువగ చేయాలి. ఇప్పుడున్న హాస్టల్సులో ఎక్కువ మందిపిల్లలను చేర్చుకోవాలి. ఇక స్త్రీ,శిశు సంక్షేమం పేరు బాగానే ఉంది. దీనికి కేటాయించినడబ్బు సంతృప్తికరంగాలేదు. ఉభయ శాసన సభలలోను110 శాతం మహిళలం ఉన్నాము. ఈ కేటాయింపుకు ఏ ప్రాతిపదిక కనిపించడం లేదు. ఇంత తక్కువ డబ్బుతో 21 జిల్లాలలో ఏమి చేయగలుగుతారు ? కార్పొరేషను ద్వారా వచ్చేడబ్బు ఎంత ? కొందరు మహిళలు రూ. 50 లు ఇప్పిస్తే చాలును అనే వారున్నారు. వారికి మార్జినల్ మనీ, బ్యాంకుల నుంచి సహాయం అని కాండా డైరక్టుగా ప్రభుత్వమే

యిస్తే బాగుంటుంది. జిల్లా పరిషత్తులలోను పంచాయతీ సమితులలోను హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల, స్త్రీల శిశువుల సంక్షేమానికై నిధులు ఉంటాయి. వాటిని సరిగా ఉపయోగిస్తున్నట్లు మాకు కనిపించడం లేదు దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని చర్య తీసుకోవాలి. స్త్రీలను బాగు చేద్దాం అనే ఉద్దేశంతో గ్రామసేవికలను ముఖ్య సేవికలను ఏర్పాటు చేసారు కాని వారు గ్రామాలకు రావడం అంటూ ఉండదు. వారు గ్రామాలకు వెళ్ళి తెలియని వారికి తెలియచెప్పితే అందరూ బాగుపడతారు. ఆర్థికంగా మహిళలను బాగుచేసినవాడు సాంఘికంగాకూడా వారు బాగుపడతారు. ప్రస్తుతం స్త్రీలకు ఉద్యోగాలలో కాని విద్యాసంస్థలలో కాని రిజర్వేషను లేకుండా ఉంది. ఏదైనా కొంత శాతం వారికి రిజర్వ్ చేయించాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. చెంచురామయ్య (ఉదయగిరి):—అధ్యక్షా, సభ వారి ముందున్న డిమాండ్లను నేను బలపరుస్తున్నాను కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకున్నాను హరిజన సంక్షేమం గురించి ఎంతో వింటున్నాం ఇండ్ల స్థలాలు, పొలాలు హరిజనులకు యిస్తున్నాం అంటున్నారు కాని వారికి ఎక్కడ ఇబ్బంది ఎవరికీ అర్థం కాని పరిస్థితిగా ఉంది. ఈ నాడు తహసిల్దారులు, ఆర్ డి వో లు అధినేతలుగా ఉంటూ పట్టాలు యివ్వడం జరుగుతోంది. ఎవరికి ఎలాంటి పొలాలు ఇవ్వాలి, ఇవ్వవచ్చునా లేదా అనేదికూడా చూడకుండా జరుగుతోంది. ఎసైన్‌మెంటు కమిటీలలో శాసన సభ్యులను గ్రామ సర్పంచులను సభ్యులుగా వేసారు వీరి అనుమతితో సంబంధం లేకుండానే వారు ఎసైన్ చేయడం జరుగుతోంది. దీనివల్ల చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. సాగు చేసుకోడానికి అవకాశం లేని పొలాలను హరిజనులకు గిరిజనులకు యివ్వడం జరుగుతోంది. సాగుకు లాయికీ అయిన భూమి ఉన్నప్పటికి వారికి అటువంటి భూములు యివ్వడం లేదు. ఉదయగిరి తాలూకాలో సాగుకు లాయకీ అయిన ప్రభుత్వ భూములు ఎసైన్‌చేయడానికి వీలులేని మనుష్యుల చేతులలో ఉన్నాయి. ప్రస్తుతం సెక్రటరీగా ఉన్న శంకరన్‌గారు నెల్లూరు జిల్లాలో జాయంటు కలెక్టరుగా ఉన్నప్పుడు 1963 లో ఉదయగిరి తాలూకా జద్వేలు గ్రామంలో హరిజనులకు కుటుంబానికి ఒక ఎకరం చొప్పున భూమి పట్టా యిచ్చారు 1967 లో ఆ గ్రామ రైతులుహరిజనులకు పట్టాలు యివ్వడానికి వీలులేదని అక్కడ పశువులు మేపుకోడానికి ఉద్దేశించినదని అప్పటి రివెన్యూ మంత్రిగానైన తిమ్మారెడ్డి గారినుంచి స్టే ఆర్డరు పొందారు. ఈ నాటివరకు ఆ స్టే ఉత్తరువు అట్లాగే వెకేట్ కాకుండా ఉంది. హైకోర్టులో కూడా అనేక స్టేలువెకేట్ అవుతున్నా ఎవరూ పట్టించుకోడం లేదు. స్టేలు వెకేట్ చేయించాలనే ప్రయత్నం చేయడంలేదు. ఈ విషయమై ఏన్నోసార్లు పైవారికి చెప్పుకున్నాం. పట్టాలు ఇచ్చి కూడా ఈ రకంగా హరిజనులకు లేనిపోని ఇబ్బందులు కలుగచేస్తున్నాం, యిటువంటి స్టే ఉత్తరువులు ఎన్ని సందర్భాలలో ఉన్నాయో పరిశీలన చేయించి వాటినివెకేట్ చేయించడానికి చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వెనుకబడిన జాతుల సంక్షేమం గురించి చెప్పాలంటే మన అవసరాలు ఏంతో పెరిగిపోతున్నప్పటికి ఐదుకోట్లు మాత్రమే ఈ శాఖలకు యిచ్చారు. 1-30 p. m.
ముఖ్యంగా మనం మన పరిసర రాష్ట్రం అయిన తమిళనాడు చూసుకుంటే వెనుకబడిన

జాతుల సంక్షేమానికి సుమారు 7 కోట్ల రూపాయల పైన ఇచ్చినట్లు బుజువు అవుతున్నది. అదేవిధంగా మనరాష్ట్రంలో ఇంచుమించు మన జనాభాలో 40 నుంచి 50 శాతము ఉన్నటువంటి వెనుకబడిన జాతులకు ఇచ్చినటువంటి ఈ నిధులు చాలవు అని సభ్యులందరు కూడా విన్నవించడం కూడా జరిగింది ముఖ్యంగా నేను కోరేది ఏమిటంటే వెనుకబడిన జాతులు సంక్షేమం కోసం ఇంకా అదనపు నిధులు కేటాయింపుచేసి వారియొక్క అభ్యున్నతికి తోడ్పడాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను అదేవిధంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఎకనమిక్ ప్రోగ్రామ్సు ఉన్నాయి. వెనుకబడిన జాతులలో ఉన్నటువంటి ఇంచుమించు 90 జాతులకు 90 వృత్తులు ఉన్నాయి ఆ వృత్తులకు ప్రోత్సాహం ఇవ్వాలి అంటే ప్రధానంగా ఆర్థిక సహాయం కావాలి ఆర్థిక సహాయం ఇచ్చినట్లయితే ఎవరి వృత్తులలో వారికి ఉపాధి కల్పించి వారి జీవన పరిస్థితులు మెరుగు పరచడానికి అవకాశం ఉంటుంది. వారికి ఈనాడుఇచ్చిన నిధులు చాలవుకాబట్టి వారికి ఎక్కువ నిధులు కేటాయించాలి ఇళ్ల స్థలాలు గాని పట్టాలుగాని ఈనాడు ఏ తాలూకాలో చూసినా కూడా ఒక్క 5 శాతము కూడా ఇవ్వలేదు. సోషల్ వెల్ఫేర్‌కి హరిజన వెల్ఫేరుకి ఏ విధంగా చేస్తున్నారో అదేవిధంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కికూడా ఒక సీనియర్ తహసీల్దారుని నియమించి అన్ని జాతుల యొక్క సంక్షేమానికి సరిఅయిన న్యాయం చేకూర్చే దానికి అవకాశం ఉంటుంది. కాని ఒక్క ఆర్.డి ఓ ను పెట్టి అందరికీ సమానమైన న్యాయం సమకూర్చమంటే అట్లా సమకూర్చే అవకాశం ఉండదు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి ఎన్నో బంజరు పట్టాలు ఇచ్చినట్లు చెబుతున్నారుగాని లెక్కలు చూసినట్లయితే ఈనాటికి కూడా 5 శాతము కూడా పట్టాలు ఇవ్వలేదు. కాబట్టి దీనికి సెపరేట్‌గా ఒక ఉద్యోగిని తాలూకా లెవెల్‌లో వేస్తే న్యాయం చేకూరుతుంది మా ప్రాంతంలో యానాదులను ఎరుకలను ట్రైబల్స్ అంటారు. ఆ జాతులలో ముఖ్యంగా చల్ల యానాదులు అని చెప్పి ఒక జాతి ఉంది వారు నెల్లూరు జిల్లాలో కోస్తా ప్రాంతంలో నూటికి 5, 10 ఉంటారు.వారి పిల్లలను ఎవరు ఎక్కడ ఉంటే అక్కడ స్కూల్సులో చేర్పించడం జరగలేదు ఈ జాతిని గురించి ఆఫీసర్లకు ఇప్పటివరకు తెలియదు. వారి విషయాలు పట్టించుకున్నవారు లేరు. మొన్న మంత్రిగారు నెల్లూరు వచ్చిన సందర్భంలోస్వయంగా ట్రైబల్స్ వచ్చి వారికి మనవిచేసుకున్నారు అయ్యా, మేము ఈరోడ్లమీదనే ఈ దొంకలలోనే పడి ఉన్నాము గాని ఈనాటికి మాకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కూడా సెంటు భూమి అయినా ఇప్పించలేదు అని మొరపెట్టుకున్నారు. కాబట్టి వీరి సంక్షేమానికి ప్రభుత్వ అధికారులు ముందుకుపోయి విచారణచేసి వారికి సరిఅయిన న్యాయం చేకూర్చాలి. అదేవిధంగా బలహీనవర్గాలు అన్నీకూడా బాగుపడాలి అని అనుకుంటే యుద్ధ ప్రాతిపదికమీద కార్యక్రమాలు అమలుపరిస్తే తప్ప వారు బాగుపడేదానికి అవకాశంలేదు. అదేవిధంగా ఒక ఇండిపెండెంటు ఆఫీసర్లుగా తాలూకాలలో కొంతమంది బ్యాక్‌వర్డు క్లాసెస్‌కి చెందిన వారిని, షెడ్యూల్డు కులాలకు చెందినవారిని సమాన ప్రాతిపదికలమీద ఇస్తేనేగాని ఈ బలహీన వర్గాలు బాగుపడే అవకాశం ఉండదు.

శ్రీ ఎడం చెన్నయ్య (రేపల్లి):—అధ్యక్షా, హరిజన శాఖ పద్దులమీద గిరిజన శాఖ పద్దులమీద మన భాట్టం శ్రీరామమూర్తిగారు చాల సమర్థతతో పరిపాలన చేశారు. వారు చాల సేవచేశారని అభినందిస్తున్నాను ముఖ్యంగా మా గుంటూరు జిల్లాలో

గిరిజనులు ఒక సొసైటీగా ఏర్పడిన తరువాత వారు కార్పొరేషను వారిని అడిగారు. అడిగితే వారు 7 పంపులు ఇచ్చారు. దానివలన వారికి చాల అభివృద్ధి జరుగుతున్నది వారు రెండు లక్షల రూపాయలకు లోను పెట్టుకున్నారు. నేను కూడా రికమెండు చేశాను. వారు వాణిజ్య పంటలు పండిస్తారు చాల కష్టజీవులు. వారు ఏనాది సంఘమువారు వారు పైకిరావలసి ఉంది. వారి సంఘము చాల వెనుకబడి ఉన్నది. అక్కడ కొంతమంది స్వార్థపరులు వారు వృత్తిలో బయటికి వెళ్ళినపుడు వారిమీద పిటిషన్స్ పెట్టడం వారు ఊరిలోలేరు కాబట్టి ఇంకొకరికి ఇవ్వమని కోరుతూ వాళ్ళ అక్కడివారిని చాల వేధిస్తున్నారు నేను గుంటూరు జిల్లా వెళ్ళినప్పుడు చాల సార్లు వారికి చెప్పాను. క్రింద ఆఫీసర్స్ లంచాలు మొదలుపెట్టి మేము ప్రిజెంటు చేసినాగాని మళ్ళి మేము పోయిన తరువాత వారిని చాల బాధిస్తున్నారు. ఏ బీదవాళ్ళని బాగుచేద్దామని మహాత్మాగాంధీ కలలు కన్నారో వారిని ఎంత బాగుచేద్దామన్నాకూడా వీలుకావడం లేదు మంత్రుల దగ్గర రికార్డులు వస్తున్నాయిగాని, క్రిందివారు ప్రాక్టికల్‌గా ఏమీ చేయడం లేదు ఇది బాగా ఆలోచిస్తేనేగాని మన పేదతనం పోదు. అక్కడ దగ్గరలోనే ఒక చెరుకు ఫ్యాక్టరీ ఉంది. వారివి మంచి భూములు. సారవంతమైన భూములు, ఎక్కువగా కష్టపడి పండిస్తున్నారు కాబట్టి వారికి వెంటనే కార్పొరేషన్‌వారు రెండు లక్షల రూపాయలు కేటాయిస్తారని నేను ఆశిస్తున్నాను నేను 10. 15 సంవత్సరాలనుంచి ఎం.ఎల్.ఏ గా ఉంటున్నాను. ఇళ్ళ స్థలాలు ఇస్తున్నామని చెప్పడమేగాని అక్కడ మటుకు ఎం.ఎల్.ఏ పోయి కాళ్ళు ఇవ్వండే డబ్బులు ఇవ్వండే పనులు జరగడంలేదు. హరిజనవాడలో ఇంటిమీద ఇల్లు, మనిషిమీద మనిషి, వారికి ఇళ్ల స్థలాలు దొరకలేదు. అక్కడ భూస్వామి కొబ్బరితోట వేశాడు. కొబ్బరితోట కాయలు కాసిందిగాని ఇళ్ళ స్థలాలు మాత్రం ఇవ్వడం జరుగలేదు. నా నియోజకవర్గంలో నేను, భగవంత రావుగార్లు ఇళ్లస్థలాలు వస్తాయని చెప్పడమేగాని అవిమాత్రం వారికి రావడం లేదు. మీరు ఎంక్వయిరీచేసి తప్పనిసరిగా అవి జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను

శ్రీ సి.వి.కె రావు :—మిస్టర్ డిప్యూటీ స్పీకర్ సర్, ఈ డిపార్టుమెంటులు సుమారు అయిదు ఉన్నాయి ఇవి అన్నీ కూడా సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటు కింద్ర వస్తాయి. లక్ష్మీదేవిగారేమో, రిహేబిలిటేషన్ డిపార్టుమెంటు, మహేంద్రనాద్ గారు హరిజన వెల్ఫేరు డిపార్టుమెంటు, భాట్టం శ్రీరామమూర్తిగారు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నరసప్పగారు బ్యాక్‌వర్డు క్లాసెస్ డిపార్టుమెంటు, కృష్ణవేణి సంజీవయ్య గారు, లేరు, ఆమె ఆరోగ్యం బాగులేదు. నేను ఇక్కడ ఉన్నటువంటి మంత్రిలను గుండెమీద చెయ్యి వేసుకొని ఒకటి చెప్పమని అడుగుతున్నాను. వీరు అనాధ ప్రజలక్రింద లెక్కకువస్తారు. స్త్రీలు కూడా అనాధలు అయిపోయినాసుకి ఈ దిక్కులేనటువంటి వారికి ఎంతమందికి ఏ జిల్లాకు వాళ్లయొక్క సంక్షేమానికి. ఖర్చుచేశారు, ఏదైనా చెప్పమనండి. నిజమే, ముఖ్యమంత్రిగారు దీనిని ఒక బ్రంకేటెడ్ డిపార్టుమెంటు క్రింద చేశాడు. ఆయన కక్ష అంతా కూడా దీనిమీద తీర్చుకున్నాడేమో అని నేను అనుకుంటాను. దీనిని ముక్కలు చెక్కలు క్రింద చేసేశాడు మంత్రుల హోదాలో కూడా సెకండు రేటు మంత్రుల క్రింద చేశాడు. నిజానికి చూసినట్లయితే సంక్షేమం అనేటటువంటిది ఏదో చిల్లరమల్లర వ్యవహారం క్రింద

ఉన్నది గాని వాస్తవంగా చూసినట్లయితే మనిషి పుట్టినది మొదలు చచ్చేవరకు తగుల బెట్టేవరకు ఆ మనిషి సంక్షేమం గురించి వాడికి జీవనోపాధి కలుగజేయడం సంక్షేమం ఈ డిపార్టుమెంటు క్రింద లెక్కకు వస్తుంది.

1-10 p. m.

వారి డిపార్టుమెంట్సులో వున్న మనుష్యులు తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారా అనేది వారు గుండెలపైద చేయి వేసుకుని చెప్పాలని అడుగుతున్నాను వారి ఆశయాలు, వారి ఉద్దేశ్యాలు, వారి ఆలోచనలు సక్రమముగా అమలు పెడుతున్నారా అనేది చెప్పాలని అడుగుతున్నాను. దానికి సమాధానము చెప్పలేరని నేను చెబుతున్నాను నిజాన్ని చెప్పాలి నిజము చెబితే చాల బాధాకరమైన విషయంగా వుంటుంది సాంఘికాభ్యున్నతికి ఎన్నో పనులు చేయాలి డబ్బు విషయము అట్లా వుచండి. డబ్బు ప్రధానమయితే మనము పరిపాలనలోకి రాకూడదు. ఇప్పుడిచ్చే డబ్బు దేనికి స-పోదు. అసలు వారి తత్త్వము ఏమిటనేది ప్రధానము ముసలివారికి, దిక్కులేని వారికి సంక్షేమాన్ని కలుగచేయడములో, ఇళ్ళ వసతి కలుగచేయడములో, కులముతో నిమిత్తము లేకుండా వివాహము చేసుకున్న వారిని ప్రోత్సహించడము విషయములో, వృద్ధులకు పెన్షన్ యిచ్చే విషయములో, దెబ్బలు తగిలిన వారికి సహాయము చేయడము విషయములో ఏమి చేస్తున్నారనేది చూడండి అవి ఎట్లా ఫంక్షన్ చేస్తున్నాయో నాకు తెలుసు ఫంక్షన్ చేయకుండా వుండడములో మంచి పేరు పొందాయి నా నియోజక వర్గములో ఎక్కడ ఈ సదుపాయాలను కలుగచేశారో చెప్పాలని కోరుతున్నాను అది సాధ్యము కానేకాదు బాగుచేయలేమనే దృక్పథముతో వున్నారు అసాధ్యమైన వ్యవహారం క్రింద ఈ డిపార్టుమెంటు నడుస్తున్నది. బాగు చేయాలనే దృక్పధం వుంటే మంత్రితో సహా ప్రతి డిపార్టుమెంటు దీని ఆశయాలను, విధానాలను ఎంతవరకు అమలుచేశారని అడుగు తున్నాను. స్త్రీలు, బిడ్డల సంక్షేమం విషయములో వారి ఆశయాలు స్పష్టముగా వున్నాయి.

"To promote the welfare of families in all respects, their educational and constructive services with a view to raise the standard of living gradually"

How much have you achieved? You have failed Why have you failed? That is the answer which the House should get The Minister in charge is endowed with authority. He has to answer. Can he do it? As far as aims and objects are concerned, they completely ignored; they are totally ignored. They are not implemented.

"To work for the welfare of the community, of the families, to assist each individual member to contribute to the general well being of the families"

Can you answer how much you have done? You have no idea of these objects and aims This is only for printing. This is only for discussion. This is only for public consumption and not for implementation.

About child welfare "to run community service centres for providing facilities of mutual contacts and exchange of ideas for leadership . "

How much have you done No doubt you have certain community centres It is shameful to look how they are mismanaged and how corruption exists

దిక్కులేని ఈ డిపార్టుమెంటు గురించి ఎక్కువగా చెప్పడం అనవసరమని భావిస్తున్నాను కొన్ని చిన్న విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురావలసి వచ్చింది సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు కాకినాడలో చేసే పని అంతా లంచానికి సరుకులు కొనడము. దానిని మహిళా సూపర్ భజారుకు శాసన మండలి సభ్యురాలు ఉపయోగిస్తున్నదని ఇక్కడ కంప్లైయింటు ఉంది దానిపైన విచారణ లేదు, సాంఘిక సంక్షేమము వారి సొంత సంక్షేమము అయినది సైనిక బోర్డు వ్యవహారాలు లక్ష్మీదేవి గారికి తెలుసు. ఆమెను ఈ శాఖకు మంత్రి చేశారు ముఖ్యమంత్రి భర్తపోయిన దిక్కులేని స్త్రీకి రక్షణ కల్పించాలంటే సైనిక బోర్డు చైర్మను కలెక్టరు వినడము కష్టము సెక్రటరీను పరిశీలించడం కష్టము. లంచము ఉంటే పని జరుగుతుంది. వారిని డిఫెండ్ చేయడానికి మంత్రిగారు ఉన్నారేమో తెలియదు కాని వారిని నేను ఫేసుచేస్తే డిఫెండ్ చేయరు. దిక్కులేని వారి సమస్యలను పరిష్కారము చేయరు. ఇది చాల దురదృష్టకరమైన డిపార్టుమెంటు క్రింద ఉంది. దీనిని ఆర్డరులో పెట్టాలని మాత్రమే కోరుతున్నాను. చిన్న విషయాలువున్నాయి అంటే అవి బూజుపట్టిన మ్యూజియమ్స్ క్రింద ఉన్నాయి. దానిని కనీసము దులపాలని మనవి చేస్తున్నాను.

It is a Burjuva psychology of the lazy people. Therefore, I would appeal to the hon Ministers to set the house in order

శ్రీ పి. కిషన్‌రావు (చేవెళ్ళ) :—అధ్యక్షా, ఈ రోజున విమెన్ వెల్ఫేరు అండ్ చైల్డ్ వెల్ఫేరు మీద మాట్లాడదలిచాను ఏ పి. విమెన్ వెల్ఫేరు అండ్ చైల్డు వెల్ఫేరు డిపార్టుమెంటు, ఏ పి. విమెన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను, టెక్నికలు ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటు ఫర్ విమెన్, వొకేషనల్ ట్రెయినింగ్ సెంటర్ యిట్లా చాల తీసుకొని వాటిని నడుపుతున్నారు వారికి నా ధన్యవాదాలు. దానికి కేటాయించిన డబ్బు చాలదు. ఎక్కువ కేటాయించవలసిన అవసరము ఉంది మహిళల సమస్యలను గూర్చి మాట్లాడదలచినాను. దానికి మహిళా లోకము నన్ను క్షమించాలని కోరుతున్నాను, నేను చేసే సూచనలు వారు పరిశీలించి తీర్పు యివ్వవలసిన వారు వారే అని చెబుతున్నాను. With due apology and due respect for the Woman-hood, I suggest the following on the subject. ఈ రోజున వరకట్నమనేది పెద్ద సమస్య అయినది సంతలో పశువులను కొన్నట్లు వరులను కొంటున్నాము. ఆర్థిక స్థోమతు ఉన్నవారు తనకు అవసరము అనుకొన్న డబ్బును వెచ్చించి వరుకును కొంటారు. కొనేవారిది తప్పు కాదు, అమ్మేవారిది తప్పు కాదు దౌరీ ఆక్టువల్ల మనము సాధించినది ఏమీలేదు. యిచ్చేవారు సంతోషముగా యిస్తున్నారు పుచ్చుకొనేవారు సంతోషముగా పుచ్చుకొంటున్నారు. మనము అనేక

వివాహాలకు వెడతాము అక్కడ దొరికి యిచ్చేది, పుచ్చుకొనేది అందరికి తెలుసు కేవలము వరకట్న నిషేధ చట్టము కాగితముపైనే వుంది కాని దానివల్ల ఎక్కువ ఫలితాలను సాధించలేదు. దీన్ని గురించి ఎక్కువ ప్రచారము చేయాలి.

1-20 p.m. ఒకటి ఏమంటే ప్రతి స్త్రీకి ఎకనామిక్ డిపెండెన్సీ పోవాలి. There should be eliance in the economic field ఆ పరిస్థితులలోకి స్త్రీని తేవాలి. అందుకొరకు self-women must become self-reliant. I was inspired by reading an article in Bharatilya Vidya Bhavan Journal to speak on the subject దానికి ధన్యవాదాలు చెబుతున్నాను. భారతీయ విద్యాభవన్ జర్నల్‌లో it is clearly stated under that that unmarried women can have a children అన్ మేరీడ్ వుమెన్ కనినతన్ని ఎడాప్ట్ చేసుకోడానికి వీలుండాలి ఆ విధంగా యాక్టును అమెండు చేయవలసిందే, ఒక అన్ మేరీడ్ వుమెన్‌కు కలిగినటువంటి సంతానానికి 'కానీన' అని యాజ్ఞవల్క్య సూత్రములో చెప్పబడింది, లెజిట్‌మెట్ సన్ క్రింద వస్తాడా యిల్లెజిటిమేట్ సన్ క్రింద వస్తాడా అంటే లెజిట్‌మెట్ సన్ అని ఒప్పుకున్నారు, హిందూ ఎడాప్షన్ అండ్ మేంటెనెన్స్ యాక్టులో యిటువంటి సంతానాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు, అది వ్రాసినవారు హెచ్ ఆర్ పుల్సీకర్. ఇక ఏ సమస్య వచ్చినప్పటికి మన సొసైటీలో తండ్రి పేరు వుంటుంది, తల్లి పేరు వుండదు, తండ్రి పేరు వున్నప్పుడు తల్లి పేరు ఎందుకు వుండకూడదు ? ఫాదర్ ఆర్ మదర్స్ నేమ్ అని కాలమ్‌లో వుండాలి పిగ్రిగనెన్సీ అయితే her son should be recognised He should not be treated as illegimate son That right should be given to the women I know a number of women who are 30 years and above and unmarried Mental sufferings are there it is a paradoxical instinct We cannot avoid it. చాలా మైన్యూట్ విషయం, సున్నితమైనటువంటి విషయం, ఆ విషయాన్ని నేను చర్చిస్తున్నాను, క్షమించాలని మహిళా లోకాన్ని కోరుతున్నాను స్త్రీలకు సీలింగ్ యాక్టులో చాలా అన్యాయం చేయడం జరిగింది. అన్‌మేరీడ్ మేజర్ సన్‌కు షేర్ యిచ్చాము. Whereas for un-married daughter we have not provided. That injustice we have done to the women world: I request that Government should consider giving unmarried daughter one standard holding equalto that of a son When we have adopted the Land Ceiling Act' we have actually forgotten this. మన రాజ్యాంగములో వ్రాసుకున్నాం, యీక్వాలిటి ఫరు వుమెన్ అన్నప్పుడు they should get all the rights as men. రెండవది, యీ రోజు పురుషులు సంతానాన్ని యివ్వడానికి స్వీకరిస్తారు, పేరు యివ్వడానికి ఒప్పుకోరు మనకు వున్న చట్టము ప్రకారము ఒక మేరీడ్ పర్సన్ యింకొక వుమెన్‌కు భర్త అయితే He will lose the Job. He is already married, Therefore, he does not want to give his name because he will lose his Job. దానిని సవరణ చేయవలసిన అవసరము వుంది.

I respect women as mothers and I respect women-hood. There fore, I request that my suggestions may be considered and they may pardon me for saying so.

శ్రీ కొమరం రామయ్య (తిరువూరు) — అధ్యక్షా, ఇక్కడ ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని విషయాలు మీ దృష్టికి తెస్తాను బూర్గంపాడు తాలూకాలో గిరిజనులకు చాలా అన్యాయాలు జరుగుతున్నవి అనేక నీటి వనరులున్నప్పటికీ అక్కడి ప్రజలకు ట్రైబల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు నీటి సౌకర్యాలు కల్పించడం లేదు వెనుకబడిన వారికి సహాయం చేస్తున్నామని పభుత్వం అంటున్నది గాని అక్కడ ఏమీ జరగడం లేదు, చదువుకున్న వారికి కూడ వుద్యోగాలులేవు నూటికి యిద్దరు వుంటారు, ట్రైబల్స్‌కు వుద్యోగాలు యివ్వడం లేదు యిచ్చినా వాడు నాలుగు రోజులు వుద్యోగం చేసిన తరువాత ఏదో విధంగా నేరం మోపి తీసివేయడం జరుగుతుంది వ్యవసాయదారులకు ఫర్టిలైజర్సు కావాలన్నా దొరకడం లేదు ఏజన్సీ ప్రాంతాలలో రవాణ సౌకర్యాలు లేవు 1940వ సంవత్సరము నుండి యిప్పటివరకు గిరిజనులు వుద్యోగాలు చేస్తున్నారు కాని వారికి పర్మెనెంటు వుద్యోగాలు లేవు. రోజు కూలి మాదిరిగా వారి వుద్యోగాలు వున్నాయి వారిని వద్దు అంటే పోయే పరిస్థితి వుంది. పర్మనెంటు చేయడం లేదు. ఇన్నగాక మొన్న గిరిజనులకు తహసిల్దారు కలెక్టరు విచారణ చేసి యిచ్చినటువంటి భూముల నుండి యీనాడు పెద్ద పెద్ద రైతులు వచ్చి, మీ కాంగ్రెస్ పార్టి మెజారిటీ పోయింది, సెంటరులో జనతా పార్టీ వచ్చింది అని చెప్పి వారిని వెళ్ళగొట్టి పొలం దున్ని పైర్లు పెడుతున్నారు ప్రభుత్వం యిచ్చిన స్థలాల్లో తిరిగి పెద్ద రైతులు దున్నుకుంటే చిన్నవాడు ఏమైపోవాలి ? యీ యిబ్బందులకు గురి అవుతున్నారు ప్రజలకు త్రాగడానికి నీరు లేదు, ఇంతవరకైనా ఏమి న్యాయం జరగకపోతే యిక ముందు ఎప్పుడు చేస్తారు? ట్రైబల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ద్వారా డబ్బు ఖర్చు పెడుతున్నారు, ఏమవుతుందో కనబడట లేదు. ఇప్పటికైనా ముందుకు రావాలంటే వెనక్కుపోతున్నారు ముందుకు వచ్చే మార్గం కనబడటం లేదు ఇప్పుడు వున్న డబ్బు కంటే ఎక్కువ డబ్బును పెంచి వారిని ముందుకు తీసుకురావాలని అందుకు ముఖ్యమంత్రిగారు తగు సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

Mr. Deputy Speaker --I am to announce to the House that Amendments to the Andhra Pradesh Agricultural Pests and Diseases (Amendment) Bill, 1976 will be received upto 5 p. m today, the 21st July 1977

The House now stands adjourned till 8-30 a. m. on 22nd July 1977.

(The House then adjourned till half past eight of the Clock on Friday, the 22nd July 1977).